/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
10-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 190
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, గురువారం, తిథి : దశమి ఉ.04.11 వరకు, నక్షత్రం: రోహిణి, తె :02.29 వరకు, వర్జ్యం: ఉ.10.05-11.49 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.14-11.05 వరకు, రాహుకాలం: మ.01.56-03.31 వరకు


## కేరళ ఇకపై కేరళం..



అసెంబ్లీలో తీర్మానం

**తిరువనంతపురం, ఆగస్టు 9 :** కేరళ రాష్ట్ర పేరును 'కేరళం'గా అధికారికంగా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ బుధవారం కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో కేరళ పేరు మార్పు ప్రతిపాదనను ప్రవేశపెట్టారు. ఈ ప్రతిపాదనను అసెంబ్లీలోని ఏ పార్టీ వ్యతిరేకించలేదు. దానికి తోడు సవరణను కూడా ఎవరూ సూచించలేదు. దీంతో కేరళ రాష్ట్ర పేరు మార్పు ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదించబడింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష యూడీఎఫ్ కూడా ఇందుకు మద్దతు తెలపడంతో ఈ బిల్లును కేంద్రానికి పంపనున్నారు.

## ఐటి హబ్ అంటే కేవలం బిల్డింగ్ కాదు..

# భవిష్యత్‌కు మెట్టు



రాజకీయాలు ఎప్పడూ ఉంటాయి. మన భవిష్యత్ భద్రంగా, తల్లిదండ్రులు గర్వపడేలా ఉండాలంటే.. ఇలాంటి సదుపాయాలను అందిపుచ్చుకోవాలి -కేటీఆర్

నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకుంటే విరివిగా అవకాశాలు

ప్రభుత్వ ప్రోత్సాహాన్ని యువత అందిపుచ్చుకోవాలి

ప్రజలు కోరుకునేది అభివృద్ధి సంక్షేమం

ఐటి హబ్, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించిన కేటీఆర్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 9 (మనం న్యూస్):**

నైపుణాభివృద్ధిని పెంపొందించుకుంటే అన్ని రంగాల్లో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఐటి, పురపాలక శాఖా మంత్రి కె.తారకరామారావు అన్నారు. ఈ దిశగా యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కొనసాగిస్తోన్న అనేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం ఆయన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో నూతనంగా నిర్మించిన ఐటి హబ్‌ను ఆయన అట్టహాసపు ఏర్పాట్ల నడుమ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జాతీయ ఉపాధి శిక్షణ సంస్థ కార్యాలయ భవనాన్ని, దుబ్బ, వర్ని రోడ్డు, అర్సపల్లి ప్రాంతాల్లో నిర్మించిన వైకుంఠధామాలను, నగరపాలక సంస్థ నూతన భవనంతో పాటు ఖిల్లా రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్‌లకు ప్రారంభోత్సవాలు

..మిగతా 2లో



## అసెంబ్లీలో కొత్త రూల్స్..

పేపర్లు చింపరాదు, ఫోన్లు తీసుకురాకూడదు

ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీలో కొత్త రూల్స్ అమలు

సభ్యులు లాబీలో పొగతాగరాదు

బిగ్గరగా మాట్లాడటం లేదా నవ్వడం చేయకూడదు

అసెంబ్లీ సమావేశాలను 14 రోజుల నుంచి ఏడు రోజులకు తగ్గింపు



## మణిపూర్ మంటలకు ఆజ్యం పోయొద్దు

అవిశ్వాసం పెట్టడానికి సరైన అంశమే లేదు

భ్రమను సృష్టించేందుకే అవిశ్వాస తీర్మానం

ప్రధానిగా మోడీ దేశాన్ని అత్యున్నత శిఖరాలకు చేర్చారు

ఆనువంశక పాలన, లంచాల సంస్కృతికి చరమగీతం

అధికారం కోసం యూపీఏ పాకులాడితే.. సిద్ధాంతం కోసం పోరాడం

అవిశ్వాసంపై పార్లమెంట్‌లో అమిత్‌షా ప్రసంగం

**న్యూఢిల్లీ, ఆగస్టు 9 :** మణిపూర్ అంశాన్ని రాజకీయం చేయడం తగదని కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే చక్కబడుతున్నాయన్నారు. ఈ సమయంలో ఆజ్యం పోయడం సరికాదన్నారు. అక్కడ పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. లోక్‌సభలో విపక్షాలు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఆయన సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఒక్క సరైన అంశం కూడా లేదని ఇంతవరకూ జరిగిన చర్చతో రుజువైందన్నారు. ప్రధానిపై, కానీ ప్రభుత్వంపై కానీ అసలు అవిశ్వాసమన్నదే లేదని, లేనిదాన్ని ఉన్నట్టు చూపించే ఒక భ్రమను సృష్టించేందుకే అవిశ్వాస తీర్మానం తెచ్చారని విపక్షాలను విమర్శించారు. దేశ ప్రజలు, పార్లమెంటుకు నరేంద్ర మోదీపై పరిపూర్ణ

..మిగతా 2లో



## అవిశ్వాసంపై రెండోరోజూ వాడీవేడి చర్చ

మణిపూర్‌ను దేశంలో భాగంగా చూడడం లేదు

భారతమాతను హత్యచేశారు : రాహుల్

రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపిల ఆగ్రహం

రాహుల్ తీరును తూర్పారా బట్టిన మంత్రి స్మృతి

ఆశాన్య రాష్ట్రాలను అవమానిస్తున్నారన్న కిరణ్ రిజు

ప్రసంగం ముగించి సభను వీడిన రాహుల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై రెండోరోజు బుధవారం చర్చలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. మణిపూర్‌లో మహిళలను హత్య చేయడమంటే భారతమాతను హత్య చేయడమేనని, మణిపూర్‌ను రెండు వర్గాలుగా విభజించారని ఆయన చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్‌ను దేశంలో భాగంగా గుర్తించడం లేదని, మోడీ అక్కడ పర్యటించలేదని, ఆయనో రావణాసురుడు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే రాహుల్ చేయాల్సిన విమర్శలు చేసి, సభనుంచి నిష్క్రమించారు. ఈ క్రమంలో రాహుల్ తీరుపైనా, ఇండియా కూటమిపైనా స్మృతి ఇరానీ ఘాటు వ్ఆయఖ్యలు చేశారు. అంతకుముందు అవిశ్వాస తీర్మానంపై రాహుల్ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ, స్పీకర్ సార్, లోక్‌సభలో నన్ను పునర్నియమించి నందుకు ధన్యవాదాలు. గతంలో నేను మాట్లాడినపుడు, నేను అదానీ మీద, మీ

..మిగతా 2లో

## రిజర్వాయర్ల ఖిల్లాగా సిద్దిపేట

చదువుతో పాటు నీటి రంగాల్లో పెద్దపీట

ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు



**సిద్దిపేట, ఆగస్టు 9 (మనం న్యూస్):** ఒకప్పుడు చుక్క నీరు లేని సిద్దిపేట ప్రాంతాన్ని రిజర్వాయర్ల ఖిల్లాగా మార్చుకున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. నాలుగేళ్లుగా బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాల కోసం ప్రయత్నిస్తున్నామని, మెడికల్, వెటర్నరీ, అగ్రికల్చర్ ఇనిస్టిట్యూట్స్ సిద్దిపేటకు తెచ్చుకున్నామన్నారు. సెప్టెంబర్ 13న బి ఫార్మసీ కళాశాల ప్రారంభించుకుంటాం. అన్ని రకాల చదువులు, ఆలయాలు, రిజర్వాయర్లకు ఖిల్లా అయిన సిద్దిపేటను చదువులకు సైతం నిలయంగా మార్చుకున్నామని అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాలలో రూ.48 కోట్లతో చేపట్టిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. తెలంగాణ వచ్చాక నేడు 80 రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో తెలంగాణ రాక ముందు 682 మాత్రమే ఉన్న రెసిడెన్షియల్ స్కూల్స్ నేడు 1012 స్కూల్స్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలు ఒక్కటంటే ఒక్క డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించాలి. సద్దితిన్న రేవు తలవాలి. చదువుకుంటున్న విద్యార్థులు మీ పేరెంట్స్‌కు తెలపాలని సూచించారు. 2014కు ముందు రెసిడెన్షియల్ విద్యపై పెట్టిన ఖర్చు రూ.970 కోట్లు, నేడు రూ.4000 కోట్లు ఖర్చు పెడుతున్నామని స్పష్టం చేశారు. రెండు, మూడు రోజుల్లో బీసీ రెసిడెన్షియల్ స్కూల్ కూడా ఏర్పాటు చేసుకోబో తున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం పని ఎక్కువ చేస్తున్నది, చెప్పుకునేది తక్కువ ఉన్నదని పేర్కొన్నారు. ఒకప్పుడు పంజాబ్ వరి ధాన్యంలో మొదటి స్థానంలో ఉంటే నేడు తెలంగాణ నెంబర్ వన్‌గా మారిందని గుర్తు చేశారు. చంద్రబాబుకు ఎప్పుడూ మనమీద

..మిగతా 2లో

## గృహలక్ష్మీ పథకం నిరంతర ప్రక్రియ

దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందవద్దు

జిల్లాకు మొదటి విడత 10,500 మంజూరు



**కరీంనగర్‌బ్యూరో, ఆగస్టు 9 (మనంన్యూస్):** గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాన్ని అమలు చేస్తామని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కలెక్టర్ సమావేశమందిరంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ స్లాబ్ ఇల్లు ఉన్నవారు, జిఓ 59కింద లబ్ధిపొందిన వారు ఈ పథకానికి అనర్హులన్నారు. గృహలక్ష్మి కోసం ప్రత్యేక దరఖాస్తు ఫారమ్ అంటూ ఏది లేదని, సోషల్ మీడియాలో వైరలవుతున్న ఫారమ్‌తో ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. తెల్లకాగితంపై రాతపూర్వకంగా దరఖాస్తు రాసి ఆహార భద్రత కార్డు, అధార్ కార్డు, ఓటర్ ఐడికార్డుతో కలిపి తహసీల్దార్ కు అందిస్తే వారు కలెక్టర్‌కు అందిస్తారని చెప్పారు. గ్రామ కంఠంలో ఉన్న పాత ఇల్లు కాని, స్థలాలకు కానీ దస్తావేజు పేపర్లు ఉండవు కాబట్టి ఇంటి నంబర్ అయినా సరే లేకుంటే ఖాళీ స్థలం ఉన్నా సరే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పట్టణ ప్రాంతాలకు చెందిన దరఖాస్తు దారులు మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గృహలక్ష్మి పథకం అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక నోడల్ ఆఫీసర్ ప్రతి మండలానికి ఒక స్పెషల్ వెరిఫికేషన్ అధికారిని నియమించామని చెప్పారు. 3లక్షల రూపాయలను మూడు విడతలుగా అందిస్తామని అందులో బెస్ మెంట్ పూర్తికాగానే మొదటి విడతగా లక్ష రూపాయలు, రూఫ్ పూర్తి కాగానే 2వ విడతగా మరో లక్ష రూపాయలు, నిర్మాణం పూర్తి అయిన తర్వాత 3వ విడతలో చివరి లక్ష రూపాయలు అందిస్తామన్నారు. గృహలక్ష్మి లబ్ధిదారులు ఇలాగే ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. గృహలక్ష్మి పథకం కింద ఈ నెల 10వ తేదీవరకు దరఖాస్తులు స్వీకరించి 20వ తేదీలోగా లబ్దిదారుల వెరిఫికేషన్ పూర్తిచేస్తామన్నారు. 25వ తేదీన మొదటి విడత లబ్దిదారులకు అందిస్తామని చెప్పారు. లబ్దిదారుల్లో ఎస్సీలు 20 శాతం,

..మిగతా 2లో

మహిళను వివస్త్రను చేసిన ఘటనపై

## గవర్నర్ సీరియస్..



సీఎస్, డీజీపీని నివేదికను కోరిన తమిళిసై

**హైదరాబాద్, ఆగస్టు 9 (మనం న్యూస్):** జవహర్‌నగర్ పీఎస్ పరిధిలోని బాలాజీనగర్‌లో ఓ యువతిని వివస్త్రను చేసిన ఘటన సర్వత్రా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. అయితే.. ఈ ఘటనపై ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్‌గా స్పందించగా.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే స్థాయిలో స్పందించింది. నిందితున్ని వెంటనే అరెస్ట్ చేసి.. చర్యలకు ఉపక్రమించింది. మరోవైపు ఈ ఘటనపై తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై తనకు నివేదిక సమర్పించాల్సిందిగా సీఎస్, డీజీపీలను గవర్నర్ ఆదేశించారు. మద్యం మత్తులో ఓ కామాంధుడు యువతిపై దారుణానికి తెగబడ్డాడు. ఈ నెల 6న హైదరాబాద్ జవహర్‌నగర్ పరిధిలోని

..మిగతా 2లో



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికలో

## కొత్త విధానం

గతంలో గాంధీభవన్, ఢిల్లీ వేదికగా స్క్రీనింగ్ కమిటీ భేటీలు

ఈసారి జిల్లాలకు వెళ్లే యోచనలో చైర్మన్ మురళీధరన్

అక్కడే ఆశావహులతో భేటీలు.. ముఖ్యనేతల అభిప్రాయ సేకరణ

**హైదరాబాద్, ఆగస్టు 9 (మనం న్యూస్):** వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ గతానికి భిన్నంగా వ్యవహరించనున్నట్టు తెలుస్తోంది. అభ్యర్థులుగా ఎవరిని

..మిగతా 2లో

## ఎన్నికల సన్నద్ధతపై 'కమలం' కసరత్తు షురూ

జిల్లాల వారీగా సమీక్షల్లో నిమగ్నమవుతున్న ముఖ్య నేతలు

రంగారెడ్డి అర్బన్, రూరల్ జిల్లా కమిటీల నేతలతో తరుణ్‌చుగ్ భేటీ

నేడు వరంగల్ క్లస్టర్‌కు బన్సల్..

ఉమ్మడి నల్లగొండలోని నియోజకవర్గాల్లో మీనన్ పర్యటన



**హైదరాబాద్, ఆగస్టు 9 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై కసరత్తును బీజేపీ వేగవంతం చేస్తోంది. రాష్ట్రంలోని వివిధ ఉమ్మడి జిల్లాల్లోని అనేక శాసనసభా నియోజకవర్గాల్లో పార్టీకి సానుకూల వాతావరణం, పరిస్థితులున్న విషయం తాము జరిపిన పలు సర్వేలు, అధ్యయనాల్లో వెల్లడైనందున మరింత దూకుడుగా ముందుకెళ్లాలని బీజేపీ జాతీయ నాయకత్వం నిర్ణయించినట్టు పార్టీ ముఖ్య నేతలు వెల్లడించారు. ప్రధానంగా ప్రస్తుతం పార్టీ పరిస్థితి, సామాజికవర్గాల వారీగా మద్దతు, ప్రభావితం చేసే అంశాలు, సంబంధిత నియోజకవర్గంలో గెలుపోటములను ప్రభావితం చేయగలిగే సామాజికవర్గాలు, గత అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో

..మిగతా 2లో

### మంచిమాట

నేను అదృష్టాన్ని నమ్ముతాను. ఎందుకంటే నేనెంత కష్టపడితే అది నన్నంతగా వరిస్తుంది. అదృష్టం మన నుదుటన ఉండదు మన కృషితోనే ఉంటుంది.

శుభోదయం

## మణిపూర్ మంటలకు ఆజ్యం పోయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

విశ్వాసం ఉందన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఎక్కువ మంది ప్రజల అభిమానాన్ని చూరకొన్న ప్రభుత్వం మోదీ ప్రభుత్వం మాత్రమేనని చెప్పారు. అత్యంత ప్రజాదరణ కలిగిన నేత మోదీ అని, దేశం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని, ఒక్క సెలవు కూడా తీసుకోకుండా రోజుకు 17 గంటలు పనిచేస్తున్నారని, ప్రజలు ఆయనను విశ్వసిస్తున్నారన్నారు. మోదీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుందని, ఆనువంశక పాలన, లంచాల సంస్కృతికి చరమగీతం పాడిదని అమిత్‌షా అన్నారు. అధికారం కాపాడుకోవడం కోసం యూపీఏ పాకులాడితే, సిద్ధాంతాల పరిరక్షణ కోసం ఎన్డీయే పోరాడుతోందని చెప్పారు. ఇది కేవలం ప్రజల్ని డైవర్ట్ చేసేందుకు తీసుకొచ్చిన తీర్మానం అని అసహనం వ్యక్తం చేశారు. ఈ దేశ ప్రజలు పూర్తి మెజార్టీతో ఎన్‌డిఏను ఎన్నుకున్నారన్న ఆయన.. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తరవాత ఇంత నమ్మకం సంపాదించుకున్న ప్రభుత్వం మరేదీ లేదని స్పష్టం చేశారు. భారతదేశ చరిత్రలో అత్యుత్తమ ప్రధానిగా మోదీ నిలిచిపోతారని వెల్లడించారు. దేశ ప్రజలకు బీజేపీపై నమ్మకం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. తన ప్రసంగంలో కాంగ్రెస్‌ని లక్ష్యంగా చేసుకుని అమిత్ షా విమర్శలు గుప్పించారు. క్విట్ ఇండియా నినాదంతో సెటైర్లు వేశారు. ఈ అవిశ్వాస తీర్మానం విపక్షాల అసలు రూపాన్ని బయట పెడుతుందని తేల్చి చెప్పారు. తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలేవీ ఉచితాలు కావు అని స్పష్టం చేశారు. 'అవిశ్వాస తీర్మానంపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. విపక్షాలకు ఈ తీర్మానం ప్రవేశపెట్టే హక్కు ఉంది. కానీ ఈ నిర్ణయంతో విపక్షాల అసలు రూపమేంటో స్పష్టంగా అర్థమవుతుంది. ఈ 9 ఏళ్లలో మోదీ ప్రభుత్వం 50 విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంది. ఈ అవిశ్వాస తీర్మానంపై ప్రజలకు ఎలాంటి విశ్వాసం లేదు. నరేంద్ర మోదీ వారసత్వ రాజకీయాలకు చెక్ పెట్టారు. కేవలం అభివృద్ధి ఆధారంగానే రాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ తమ ప్రభుత్వాన్ని కాపాడుకోడానికి గతంలో చాలా సార్లు కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. దేశ చరిత్రలోనే యూపీఏ అత్యంత అవినీతిమయమైన కూటమి. అందుకే ప్రధాని అవినీతికి, వారసత్వ రాజకీయాలకు క్విట్ ఇండియా నినాదంతో బదులు చెబుతున్నారని హోంమంత్రి అన్నారు. కాంగ్రెస్ గరీబీ హఠావో నినాదం కేవలం నినాదానికే పరిమితమైందన్న అమిత్‌షా.. పేదల సంక్షేమం కోసం ప్రధాని మోదీ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని వెల్లడించారు. ఈ అవిశ్వాసం విపక్షాలకే తప్ప ప్రజలకు కాదని తేల్చి చెప్పారు. పేదలతో రాజకీయాలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌దేనని విమర్శించిన అమిత్ షా రైతుల గురించీ ప్రస్తావించారు. తమ ప్రభుత్వం రైతుల రుణమాఫీపై కన్నా వాళ్లు రుణాలు తీసుకోకుండా చర్యలు తీసుకోవడంపైనే దృష్టి సారించిందని వివరించారు. విపక్షాలు జన్‌ధన్ యోజనను ఎందుకు విమర్శిస్తున్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలి. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓ మాట చెప్పారు. కేంద్రం నుంచి రూ.1 పంపితే.. పేదలకు కేవలం రూ.15 పైసలు మాత్రమే చేరుతున్నాయన్నారు. కానీ బుధవారం కేంద్రం నుంచి పంపే ప్రతిపైసా పేదలకు చేరుతోంది. యూపీఏ అధికారం కాపాడుకోడం కోసం పాకులాడితే.. ఎన్‌డీఏది సిద్ధాం కోసం పోరాడుతోందని అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. ఈ సభలో ఒక వ్యక్తి 13 సార్లు రాజకీయ కెరీర్ ప్రారంభించి, 13 సార్లు విఫలమయ్యారని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు. ఇందులో ఒక సందర్భం తాను చూశానని, ఆ వ్యక్తి బుందేల్‌ఖండ్‌కు చెందిన కవిత అనే పేద మహిళను కలుసుకున్నారని, అయితే ఆమెకు చేసిందేమీ లేదని, మోదీ ప్రభుత్వమే ఆమెకు ఇల్లు, రేషన్, విద్యుత్ సౌకర్యం కల్పించిందని చెప్పారు. తాము కశ్మీర్ యువత గురించి మాట్లాడుతామే కానీ, జమాతే, పాకిస్థాన్ గురించి మాట్లాడమని అన్నారు. ఒక దశలో అమిత్‌షా ప్రసంగానికి విపక్షాలు అడ్డుపడటంతో ఆయన ఘాటుగా స్పందించారు. మీ పార్టీ మిమ్మల్ని ఎలాగూ మాట్లాడనీయదు, నా ప్రసంగాన్ని మీరెందుకు అడ్డుకుంటారు. కూర్చోండన్నారు. దీంతో అధికార పార్టీ సభ్యుల బల్లలు చరుస్తూ నవ్వులు చిందించారు. నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని అవుతారు.. 2027 నాటికి భారత్ ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది.. ప్రతిపక్షాలవి లేనిపోని ఆరోపణలే.. అంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం చర్చలో భాగంగా అమిత్‌షా రెండోరోజు లోక్‌సభలో ప్రసంగించారు. 9 ఏళ్లలో ప్రధాని మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను 9 స్థానం నుంచి 5వ స్థానంలోకి తీసుకువచ్చారంటూ అమిత్ షా పేర్కొన్నారు

## లైఫ్‌లైన్ ప్రాజెక్టుకు లైఫే లేకుండా చేశారు

(మొదటిపేజీ తరువాయి)

స్వాతంత్య్ర సమర నినాదం క్విట్ ఇండియా. 1942 ఇదే రోజున క్విట్ ఇండియా అని నినదిస్తే బ్రిటిష్ వాళ్లు ప్రజలను జైళ్లలో పెట్టేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్రిటిష్ వాళ్లకు మించిన పాలన జరుగుతోంది. ఇప్పుడు మన జన నినాదం 'క్విట్ సైకో జగన్ – సేవ్ ఏపీ'' అని లోకేశ్ పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రానికి లైఫ్లైన్ ప్రాజెక్ట్ అయిన పోలవరానికి సీఎం జగన్ లైఫే లేకుండా చేశారని లోకేశ్ విమర్శించారు. జగన్ పాలనలో పాత ప్రాజెక్టుల విధ్వంసం తప్ప కొత్తగా ఒక్క ప్రాజెక్టునూ నిర్మించలేదని ఆక్షేపించారు. వైసీపీ ప్రభుత్వం తీరుతో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని విమర్శించారు. నవ్యాంధ్ర జీవనాడి పోలవరం ప్రశ్నార్థకమైందని లోకేశ్ దుయ్యబట్టారు.

**సత్తెనపల్లిలో 'యువగళం' పాదయాత్ర**

మరోవైపు పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర కొనసాగుతోంది. మార్గంమధ్యలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారు. మాజీ మంత్రి, టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణతో పాటు పలువురు ముఖ్యనేతలు లోకేశ్ వెంట నడుస్తున్నారు.

## అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

కూర్చోబెట్టి.. చర్చలు జరిపి పరిష్కరం చేయాలన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలని.. శాంతిని పునరుద్ధరించకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదని వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో అదనపు బలగాలు మోహరించాలని.. రెండు వర్గాలతో చర్చలు జరపాలని.. మణి పూర్ మయన్మార్‌తో బలహీనమైన సరిహద్దు కలిగి ఉందని.. బలహీనమైన సరిహద్దు దేశ భద్రతకి మంచిది కాదని మిథున్ రెడ్డి అభిప్రా యం వ్యక్తం చేశారు. ఈ అవిశ్వాసానికి విలువ లేదని వైసీపీ భావిస్తోందన్నారు. అధికార ఎన్డీఏకు పూర్తి మె జారిటీ ఉందని, అవిశ్వాస తీర్మానం రెండు కూటముల మధ్య రాజకీయాలు చేసు కోవడానికి మాత్రమేనన్నారు. మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలని వైసీపీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరు తోందని మిథున్ రెడ్డి పేర్కొన్నారు.

## ఐటి హబ్ అంటే కేవలం బిల్డింగ్ కాదు..
# భవిష్యత్‌కు మెట్టు

(మొదటిపేజీ తరువాయి)

జరిపారు. మున్సిపల్ కార్మికులతో కలిసి శ్రీ రామ గార్డెన్‌లో సహపంక్తి భోజనం చేశారు. ఐ.టీ హబ్‌ను ప్రారంభించిన సందర్భంగా, అన్ని విభాగాలను సందర్శిస్తూ వసతి, సదుపాయాలను నిశితంగా పరిశీలించారు. కొత్తగా ఐ.టీ కొలువుల్లో చేరిన ఉద్యోగులతో, బాసర ట్రిపుల్ ఐ.టీ విద్యార్థులతో మంత్రి కేటీఆర్ భేటీ అయ్యారు. వారిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ఐ.టీ రంగంలో తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి సాధిస్తోందని, అనేక అంతర్జాతీయ సంస్థలు తమ కంపెనీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. నూతన ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారికి ఈ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని సూచించారు. యువత ప్రభుత్వ తోడ్పాటును అందిపుచ్చుకుని సరికొత్త ఆవిష్కరణలతో ప్రత్యేక గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. నూతన ఆవిష్కరణల దిశగా ప్రయత్నాలు చేస్తున్న వారిని ప్రభుత్వం తప్పనిసరిగా ప్రోత్సాహం అందిస్తుందని స్పష్టం చేశారు. పలువురు విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలను మంత్రి కేటీఆర్ పరిశీలించి, వాటి పనితీరు గురించి ఎంతో ఆసక్తితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐ.టీ హబ్‌లో వివిధ కంపెనీలలో కొత్తగా ఉద్యోగాల్లో నియామకమైన వారికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కేటీఆర్, ఇది ఆరంభం మాత్రమేనని మునుముందు మరెంతోమందికి ఐ.టీ హబ్ వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఐటీ హబ్ అంటే కేవలం బిల్డింగ్ మాత్రమే కాదు.. స్థానిక యువత ఆశలకు, ఆకాంక్షాలకు ప్రతిబింబం అని కేటీఆర్ తెలిపారు. భవిష్యత్‌లో వారు హైదరాబాద్, అమెరికా వెళ్లాలంటే ఒక మెట్టు ఇక్కడ ఎక్కేందుకు ఐటీ హబ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి ప్రజలు కోరుకునేది అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అని కేటీఆర్ తెలిపారు. రూ. 50 కోట్లతో ఐటీ హబ్ నిర్మించాం. ఇక్కడ డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా చదివిన 1400 మంది పిల్లలకు ఉద్యోగాలు కల్పించాం. భవిష్యత్‌లో ఉద్యోగాలు కావాలన్నా..మీరే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నా నైపుణ్యం పెంచుకోవాలి. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. మన భవిష్యత్ భద్రంగా, తల్లిదండ్రులు గర్వపడేలా ఉండాలంటే.. ఇలాంటి సదుపాయాలను అందిపుచ్చుకోవాలని కేటీఆర్ సూచించారు. ప్రజలు కోరుకునేది అభివృద్ధి సంక్షేమమని తెలిపారు. ఎన్నికలు వస్తే సంక్రాంతి గంగిరెద్దుల వచ్చినట్లు వస్తారు.. జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్ అన్నారు. సమైక్య పాలనలో తెలంగాణ అగమైందని.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక తెలంగాణలో ప్రతి వర్గం సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండటం కొందరికి నచ్చడం లేదని.. అందుకోసం లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.

**కేటీఆర్‌కు ఘన స్వాగతం**

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన తారకరామారావుకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా ఉదయం 11.45 గంటలకు మంత్రి కేటీఆర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డిలు మంత్రి కేటీఆర్ తో కలిసి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో వచ్చారు. హెలిప్యాడ్ వద్ద జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్ఠల్ రావు, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, మాజీ ఎమ్మెల్సీలు రాజేశ్వర్ రావు, వి.గంగాధర్ గౌడ్, రాష్ట్ర మహిళా సహకార సంస్థ చైర్ పర్సన్ ఆకుల లలిత, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, మేయర్ దండు నీతూకిరణ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ మోహన్ తదితరులు కేటీఆర్ ను కలిసి పూల మొక్కలు, బొకేలు అందించి ఘన స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ మంత్రి కేటీఆర్ పర్యటన కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ కార్యదర్శి జయేష్ రంజన్, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ

(మొదటిపేజీ తరువాయి)

ఎస్టీలు 10 శాతం, బీసీలు 50 శాతం, వికలాంగులు 5 శాతం మించకుండా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. గృహలక్ష్మి పథకం మహిళ పేరుతో అందజేయడం జరుగుతుందని స్థలం మహిళ పేరుతో ఉండాల్సిన అవసరం లేదన్నారు. పథకం కోసం మహిళ పేరిట నూతన బ్యాంకు అకౌంట్ తీయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. గృహలక్ష్మి పథకం కింద మొదటి విడతగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 10,500 మంజూరు అయ్యాయని ఇందులో కరీంనగర్ నియోజకవర్గానికి 3 వేల మందికి, చొప్పదండి నియోజకవర్గానికి 1650మంది, మనకొండూర్ నియోజకవర్గానికి 2వేల మంది, హుజూరాబాద్‌కు 2600 మంది, హుస్నాబాద్ నియోజకవర్గంలోని కరీంనగర్ జిల్లా పరిధిలో మండలాలకు 1250 మంది లబ్ధిదారులకు అందించనున్నామని తెలిపారు. బీసీ కులవృత్తుల చేయూత పథకం చెక్కుల ఈ నెల 15వ తేదీలోగానే పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనార్టీ బంధు విధివిధానాలు త్వరితగతిన ఖరారు చేసి మరో రెండు రోజుల్లో ప్రకటిస్తామని చెప్పారు. 2వ విడత దళిత బంధు కింద నియోజకవర్గానికి 11 వందల యూనిట్లను మంజూరు చేస్తున్నామని మొదటి విడుతలో పెండింగ్ లో ఉన్న యూనిట్లను పూర్తిస్థాయి గ్రౌండింగ్ చేసేందుకు అధికారులు యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకోవాలన్నారు. గొర్రెల పథకం మొదటి విడుతలో మంజూరు అయిన వారికి యూనిట్లు త్వరగా అందించాలని సూచించారు.. 2వ విడతగా జిల్లాకు 10,236 యూనిట్లను కెటాయించారని దీనికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్ రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ చొప్పదండి మరియు హుస్నాబాద్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ సుంకె రవిశంకర్, సంతోష్ కుమార్‌లు, జిల్లా కలెక్టర్ డా.బి.గోపి, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, డిసిసి చైర్మన్ కొడూరి రవీందర్, సుడా చైర్మన్ జి.వి. రామకృష్ణా రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటి చైర్మన్ రెడ్డవేణి మదు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికలో కొత్త విధానం

(మొదటిపేజీ తరువాయి)

ఎంపిక చేయాలన్న దానిపై ఏఐసీసీ నియమించిన స్క్రీనింగ్ కమిటీ ఈసారి క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ జరపనున్నట్టు సమాచారం. టికెట్ ఆశిస్తున్న నేతలతో ఆయా జిల్లాల్లోనే సమావేశం కావడంతో పాటు నియోజకవర్గాల వారీగా ముఖ్య నాయకుల అభిప్రాయాలు కూడా తీసుకోనుందనే చర్చ జరుగుతోంది. తనను ఇటీవల కలిసిన టీపీసీసీ నాయకుడు ఒకరితో, ఏఐసీసీ నియమించిన రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ ఈ మేరకు వెల్లడించడం గమనార్హం.

**గతంలో గాంధీభవన్లో..**

టికెట్ల కేటాయింపునకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా ఓ సాంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. తమకు టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరి పేర్లను టీపీసీసీ గాంధీభవన్లో షార్ట్ లిస్ట్ (వడపోత) చేసి ఢిల్లీకి పంపడం, వారితో ఏఐసీసీ నియమించిన స్క్రీనింగ్ కమిటీ ఢిల్లీలో సమావేశమై మాట్లాడిన తర్వాత మళ్లీ షార్ట్‌లిస్ట్ చేయడం, ఆ తర్వాత ఏఐసీసీ ఎన్నికల కమిటీ తుదిగా అభ్యర్థులను ఖరారు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే 2018 ఎన్నికల సందర్భంగా ఏఐసీసీ నియమించిన స్క్రీనింగ్ కమిటీ హైదరాబాద్కు వచ్చింది. పీసీసీ షార్ట్‌లిస్ట్ చేసిన ఆశావహులతో గాంధీభవన్లో భేటీ అయి వారికి టికెట్ ఎందుకు ఇవ్వాలన్న దానిపై ఇంటర్వ్యూలు చేసింది. కానీ ఈసారి స్క్రీనింగ్ కమిటీ క్షేత్రస్థాయికి వెళ్లనున్నట్టు, జిల్లా, నియోజకవర్గ భేటీలు జరపనున్నట్టు మురళీధరన్ వెల్లడించిన దాని ప్రకారం స్పష్టమవుతోంది. మురళీధరన్‌తో పాటు ఈ కమిటీలో ఏఐసీసీ నుంచి బాబా సిద్ధిఖీ, జిగ్నేశ్ మేవానీలు సభ్యులుగా ఉన్నారు. తెలంగాణ నుంచి పీసీసీ చీఫ్ రేవంత్, సీఎల్పీ నేత భట్టి, నల్లగొండ ఎంపీ ఉతమ్‌లు కూడా ఈ కమిటీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అందరూ క్షేత్రస్థాయికి వెళ్లి ఆశావహులతో సమావేశమవుతారా? రాష్ట్ర నేతలు లేకుండా ఢిల్లీ పెద్దలే జిల్లాలకు వెళ్లి అభిప్రాయ సేకరణ జరుపుతారా? అన్న దానిపై త్వరలో స్పష్టత రానుంది.

**లోక్‌సభ ఎన్నికల కసరత్తు కూడా షురూ!**

ఏఐసీసీ స్థాయిలో జరుగుతున్న సమావేశాల ప్రకారం చూస్తే.. వచ్చే ఏడాది మార్చి తర్వాత జరిగే లోక్సభ ఎన్నికలకు కూడా కాంగ్రెస్ పార్టీ వడివడిగా సిద్ధమవుతోందని తెలుస్తోంది. ఇప్పటికే దేశంలోని 17 రాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థుల ఎంపిక కసరత్తుతో పాటు లోక్సభ ఎన్నికల తర్వాత వెంటనే ఎన్నికలు జరిగే రాష్ట్రాల అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కూడా ప్రారంభమయిందని ఢిల్లీలోనే మకాం వేసిన టీపీసీసీ ముఖ్య నేత ఒకరు వెల్లడించారు.

తెలంగాణలో లోక్సభ ఎన్నికల కంటే ముందే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నందున ప్రస్తుతానికి రాష్ట్రంలో అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికపైనే ఏఐసీసీ దృష్టి ఉందని, ఈ ప్రక్రియలో ఒక అడుగు ముందుకు పడిన తర్వాత లోక్సభ అభ్యర్థులకు సంబంధించిన కసరత్తు కోసం ఏ క్షణమైనా తెలంగాణ నేతలకు ఢిల్లీ నుంచి పిలుపు వస్తుందని ఆయన వెల్లడించడం గమనార్హం.

## ఆదివాసీల హక్కులకు పెద్దపీట

నిర్మల్, ఆగస్టు 9 (మనం న్యూస్): ఆదివాసీల హక్కులు, సంస్కతి సంప్రదా యాల పరిరక్షణ, స్వయం పాలనకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారు. వారి పోరాటాలకు గుర్తుగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఆదివాసీ ఆత్మగౌరవ పోరాట యోధులు కుమ్రం భీం, గోండు వీరుడు రాంజీ గోండు విగ్రహాలకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవలే పెద్ద ఎత్తున పోడు భూములు పంచి గిరిజనులకు అండగా నిలిచామని అన్నారు. అలాగే వారికి రైతుబంధు కూడా అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. ఉమ్మడి పాలనలో గిరిజన గ్రామాలకు విద్యుత్ సదుపాయం లేక చీకటిలో మగ్గుతూ నివసించడానికి స్థలాలు, పక్కా గృహాలు లేక పూరిగుడిసెల్లో, పౌష్టికాహారం లేక, చదువుకు, సంపదకు ఆహారానికి, ఆరోగ్యానికి నోచుకోలేక జీవనం కొనసాగించే వారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆదివాసీ, గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు.

## రిజర్వాయర్ల ఖిల్లాగా సిద్దిపేట

(మొదటిపేజీ తరువాయి)

ప్రేమ ఉండదు కానీ, మొన్న చంద్రబాబు తెలంగాణ భూములపై పాజిటివ్‌గా మాట్లాడారని గుర్తు చేశారు. ఒకప్పుడు ఆంధ్రలో ఎకరం భూమి అమ్ముకుంటే తెలంగాణలో ఐదు ఎకరాలు దొరికేది, నేడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఆంధ్రలో ఐదు ఎకరాలు దొరికే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు. తెలంగాణలో కైకిలు లేని రోజుల నుంచి, నేడు కైకిలోల్లు దొరకని పరిస్తితి వచ్చిందని తెలిపారు. నిజాలు ప్రజలకు తెలియాలి. ఇంత మంచి ప్రభుత్వాన్ని.. చేసిన సేవలను గుర్తించి మరోసారి ఆశీర్వదించాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

## అవిశ్వాసంపై రెండోరోజూ వాడీవేడి చర్చ

(మొదటిపేజీ తరువాయి)

సీనియర్ నేతల మీద ఎక్కువ దృష్టి పెట్టాను. అందువల్ల నేను బహుశా మిమ్మల్ని బాధించి ఉంటాను. ఈరోజు నేను అదానీ గురించి మాట్లాడనని చెప్పారు. సుప్రసిద్ధ పర్షియన్ కవి రుమిని ప్రస్తావిస్తూ, తాను బీజేపీ మీద అన్ని వైపుల నుంచి దాడి చేయబోవడం లేదన్నారు. అవిశ్వాస తీర్మానాన్ని ప్రస్తావిస్తూ మణిపూర్ అంశంపై మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రాన్ని దేశంలో భాగంగా మోదీ సర్కార్ చూడడం లేదని విమర్శలు చేశారు. తాను మణిపూర్‌కి వెళ్లి అక్కడి బాధితులను పరామర్శించానని, ప్రధాని మోదీ మాత్రం ఇప్పటి వరకూ ఆ పని చేయలేదని విమర్శించారు. 'ప్రధాని మోదీకి మణిపూర్ మన దేశంలోని భాగం కాదు. ఆ రాష్ట్రాన్ని మోదీ సర్కార్ ముక్కలు చేసింది' అంటూ విరుచుకుపడ్డారు. మణిపూర్‌లో భారత్‌ని హత్య చేశారంటూ తీవ్రంగా విమర్శించారు. మణిపూర్‌లో పర్యటించినప్పుడు చాలా మంది బాధితులను ఓదార్చినట్టు వెల్లడించారు. కళ్లముందే భర్తను కాల్చి చంపినట్టు ఓ బాధితురాలు తనతో చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నట్టు వివరించారు. విమర్శల్లో భాగంగా ప్రధాని మోదీని రావణాసురుడితో పోల్చారు. రావణాసురుడి ఇద్దరి మాటలనే వినేవాడని, మోడీ కూడా అదానీ, అమిత్‌షా మాటలు తప్ప ఇంకెవరి మాటల్నీ వినిపించుకోరన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి మణిపూర్ మన దేశంలో భాగంగానే కనిపించడం లేదు. ఆ రాష్ట్రంలో ఇండియాని బీజేపీ హత్య చేసింది. మణిపూర్ రెండు ముక్కలుగా చీలిపోయిందనేది వాస్తవం. అసలు ఇప్పుడా రాష్ట్రం ఉనికే కనిపించడం లేదు. బీజేపీ ఎంపీలు మమ్మల్ని రాజస్థాన్‌కి వెళ్లమని సలహా ఇచ్చారు. నేను వెళ్తున్నాను. ప్రధాని మోదీ రావణాసురుడిగా మారిపోయారు. మొత్తం దేశాన్ని తగలబెడుతున్నారు. ముందు మణిపూర్‌తో మొదలు పెట్టారు. ఇప్పుడు హరియాణాలో ఇదే జరుగుతోంది. దేశం మొత్తాన్ని ఇలా తగలబెట్టాలనుకుంటున్నారని రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా తనకు చాలా మంది గొప్ప శక్తిని, బలాన్ని అందించారన్నారు. ఈ యాత్రలో తనకు ఓ బాలిక ఓ లేఖ ఇచ్చిందని, అందులో, రాహుల్, నేను మీతో కలిసి నడుస్తున్నానని ఉందని తెలిపారు. ఆమె మాత్రమే కాకుండా అనేక మంది తనకు బలాన్ని ఇచ్చారని చెప్పారు. తనకు బలాన్నిచ్చినవారిలో రైతులు ఉన్నారన్నారు. అదానీ వ్యవహారం పై మాట్లాడనంటూ బీజేపీపై సెటైర్లు వేశారు. ఇదే క్రమంలోనే అవిశ్వాస తీర్మానంపై మాట్లాడిన రాహుల్ గాంధీ.. ముందుగా భారత్ జోడో యాత్ర గురించి మాట్లాడారు.

## అసెంబ్లీలో కొత్త రూల్స్..

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : అసెంబ్లీకి హాజరయ్యే ఎమ్మెల్యేలు తమ తోపాటు అసెంబ్లీలోకి ఏవైనా తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఇతరులకు అనుమతి ఉండదు. కానీ ఇకపై అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే ఎమ్మెల్యేలు సైతం తమ ఫోన్లను లోనికి తీసుకెళ్లడానికి వీల్లేదు. అదేంటీ ఎక్కడ ఇటువంటి రూల్ ఉంది? అని అనుకుంటున్నారా? కొత్తగా ఉత్తరప్రదేశ్‌లో ఈ రూల్‌ను తీసుకురానున్నారు. వీటితోపాటు మరికొన్ని కొత్త నిబంధనలను కూడా రూపొందించారు. వాటిపై బుధవారం అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేసిన తరువాత వాటిని అమలు చేయనున్నారు. అసెంబ్లీలో బిగ్గరగా నవ్వరాదని.. సభలో ఎటువంటి పత్రాలు చించకూడ దు. స్పీకర్‌కు వెన్ను చూపేలా నిల్చోవడం లేదా కూర్చోవడం చేయకూడదు. ఇటువంటి కొత్త నిబంధనలు ఇకపై బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అమలు కానుంది. ఉత్తరప్రదేశ్ శాసనసభ విధివిధానాలు, సభలో ప్రవర్తనకు సంబంధించిన కొత్త నియమాల బిల్లు–2023ను సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిపై బుధవారం చర్చ జరిపిన తర్వాత ఈ బిల్లును ఆమోదించనున్నట్లు యూపీ అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా ప్రకటించారు. కొత్త నిబంధనల ప్రకారం శాసనసభ్యులు సభలో ఎలాంటి పత్రాలను చించే వీలుండదు. సభలో వారు మాట్లాడుతున్నప్పుడు గ్యాలరీలో ఎవరి వైపు చూడటం చేయకూడదు. సభ్యులు వంగి స్పీకర్ స్థానాన్ని గౌరవించాలి. ఎమ్మెల్యేలు సభలోకి ప్రవేశించేటప్పుడు, బయటకు వెళ్లేటప్పుడు లేదా కూర్చున్నప్పుడు, వారి సీట్ల నుంచి లేచేప్పుడు స్పీకర్‌కు వీపు చూపకూడదు. సభలోకి ఆయుధాలు తీసుకురావడం లేదా ప్రదర్శించడం నిషేధం. సభ్యులు లాబీలో పొగతాగరాదు. బిగ్గరగా మాట్లాడటం లేదా నవ్వడం చేయకూడదు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీ సమావేశాలను 14రోజుల నుంచి ఏడు రోజులకు తగ్గించనున్నట్టు తెలిసింది. సభ్యులు ఎటువంటి సాహిత్యం, ప్రశ్నాపత్రం, పుస్తకం లేదా పత్రికా వ్యాఖ్యలను సభలోకి తీసుకురాకూడదని కొత్త నిబంధనల్లో రూపొందించారు.

## ఎన్నికల సన్నద్ధతపై 'కమలం' కసరత్తు షురూ

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు పడిన ఓట్లు, వచ్చే ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో పార్టీ నుంచి పోటీచేసే సత్తా ఉన్న అభ్యర్థులు, వారి సామాజికవర్గాలు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించింది. జిల్లాల వారీగా పార్టీ పరిస్థితి, బలాబలాలు, ఏవైనా లోటుపాట్లు, ఇతర అంశాలుంటే వాటిని ఎలా సరిచేసుకోవాలనే విషయాలను పరిగణనలోకి తీసుకోవడంలో భాగంగా వివిధ జిల్లాల సమీక్షలను ప్రారంభించింది. ఇందులో భాగంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు తరుణ్‌చుగ్, సునీల్ బన్సల్ (రాష్ట్ర ఎన్నికల సహఇన్చార్జి కూడా), జాతీయ కార్యదర్శి అర్విద్ మీనన్ పార్టీపరంగా వివిధ జిల్లాల సమీక్షలను నిర్వహించనున్నారు.

**జిల్లాల నేతల నుంచి సమాచార సేకరణ**

బుధవారం రంగారెడ్డి అర్బన్, రూరల్ జిల్లా కమిటీలతో తరుణ్‌చుగ్ సమీక్షలు ప్రారంభించారు. ఆయా అంశాలపై నాయకుల నుంచి వివరాలు, సమాచారం సేకరించినట్లు తెలిసింది. కేసీఆర్ సర్కార్‌పై వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకోవాలని రంగారెడ్డి అర్బన్, రూరల్ జిల్లా కమిటీలు, నాయకులను తరుణ్‌చుగ్ ఆదేశించినట్టు సమాచారం. గురువారం మేడ్చల్ అర్బన్, రూరల్ జిల్లాల్లో చేపడుతున్న ఎన్నికల కార్యాచరణ, తయారీపై తరుణ్‌చుగ్ సమీక్షించనున్నారు.

ఇదిలా ఉంటే గురువారం వరంగల్ క్లస్టర్‌లో (ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల పరిధిలోకి వచ్చే నియోజకవర్గాలు) సునీల్ బన్సల్, నల్లగొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో మీనన్ వేర్వేరుగా సమీక్షలు చేపడుతున్నారు. శుక్ర, శనివారాల్లో వివిధ అంశాలపై రాష్ట్రపార్టీ ముఖ్యనేతలతో విడతల వారీగా తరుణ్చుగ్, సునీల్ బన్సల్, అర్వింద్ మీనన్ చర్చిస్తారని పార్టీ వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే ఆదిలాబాద్, జహీరాబాద్, మెదక్, పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గాలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా ప్రత్యేక దృష్టిపెట్టారు. ఈ నాలుగు స్థానాల్లో కనీసం రెండింటిని గెలుపొందాలనే పట్టుదలతో ఉన్న ఆయన.. ఇప్పటికే వీటిపరిధిలో విస్తృతంగా పర్యటించారు.

## మహిళను వివస్త్రను చేసిన ఘటనపై గవర్నర్ సీరియస్..

(మొదటిపేజీ తరువాయి)

బాలాజీనగర్ బస్టాప్‌లో నిల్చుని ఉంది. ఈ క్రమంలో మారయ్య అనే వ్యక్తి ఆమెపై చెయ్యి వేసి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ హఠాత్ పరిణామానికి షాకైన ఆ యువతి అతనిని దూరంగా నెట్టేసింది. దీంతో ఆ కీచకుడు ఆమెపై దాడి చేశాడు. అక్కడితో ఆగకుండా ఆమె బట్టలను చించి లాగేశాడు. ఆమె దాదాపు 15 నిమిషాల పాటు రోడ్డుపై నగ్నంగా పడివున్నా పట్టించుకున్న వారు లేరు. అంతా ఫోటోలు, వీడియోలు తీసుకుంటూ చోద్యం చూశారు. ఈ కేసులో నిందితుడు మారయ్యను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. నిందితుడు చేసిన పనికి సహకరించిన తల్లి నాగమ్మను సైతం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## బీఆర్ఎస్ నాయకుల దాడి హేయనీయం

- దాడిని ఖండించిన అఖిలపక్ష నాయకులు



బెజ్జంకి, ఆగస్టు 09, మనం న్యూస్: గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన బిఎస్పి నాయకులపై బిఆర్ఎస్ నాయకుల దాడి హేయనీయమని, బిఆర్ఎస్ నాయకుల దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల పక్షం నాయకులు పేర్కొన్నారు. బుధవారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ బిఎస్పి నాయకులపై బిఆర్ఎస్ నాయకుల దాడికి నిరసనగా నేడు బెజ్జంకి మండల కేంద్రంలో స్వచ్ఛందంగా వ్యాపార వాణిజ్య వర్గాలు బంద్ నిర్వహించి తమకు మద్దతు తెలపడం జరిగిందన్నారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా రెండు మండలాల పోలీసులు వచ్చి అడ్డుకోవడం, మండల కేంద్రంలో బందోబస్తు నిర్వహించడం కొసమెరుపన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపితే రాష్ట్రంలో ప్రభుత్వం పోలీసులతో పోరాటాలను అణిచివేయాలని చూస్తుందని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న అన్ని పార్టీల నాయకులకు బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ, కాంగ్రెస్, బీజేపి, సిపిఐ, సిపియం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

- అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి




బెజ్జంకి, ఆగస్టు 09, మనం న్యూస్: నిత్యం మానకొండూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పట్ల ఇతర పార్టీల నాయకులు అసత్య ఆరోపణలు, విమర్శలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవాం రోజున బెజ్జంకి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, రాష్ట్ర నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్తతో కలిసి వారు మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌లు హాజరుకాగా ర్యాలీ మధ్యలో బిఎస్పీ కార్యకర్తలు గో బ్యాక్ అంటూ కాన్వాయ్‌ను అడ్డుకో వడం సమంజసం కాదన్నారు. అంతేకాకుండా పోలీసుల సమక్షంలోనే ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎవరైనా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సహించేది లేదని తిరిగి ధీటైన సమాధానం చెప్తామన్నారు. నిత్యం ప్రజల కోసం పాటుపడే ఎమ్మెల్యే పట్ల విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ క్యాక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సిటీ పోలీస్ యాక్ట్ అమలు

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత



సిద్దిపేట, ఆగస్టు 9, మనం న్యూస్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా పోలీస్ కమీష నరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి 17వ తేదీ ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని, కమీషనరేట్ పరిధి లో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. పలు కార్యక్రమాలకు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు కూడా కొనసాగుతాయని చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా కాలుష్యం నుండి కాపాడేందుకు డిజే సౌండ్ వినియోగంపై నిషేధం విధించడం జరిగిం దన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

- పీఏసిఎస్ ఛైర్మన్ కె. హరికృష్ణారెడ్డి

తొగుట, ఆగస్టు 09, మనం న్యూస్: రోజురోజుకు కాలుష్యం పెరుగుతున్నందున పర్యావరణాన్ని పరిరక్షించేందుకు చెట్లు నాటాలని పిఎసిఎస్ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి, సర్పంచ్ గంగినగళ్ల మల్లయ్యలు సూచించారు. తొగుట మండలంలని గుడికందుల గ్రామ పల్లె ప్రకృతి వనంలో బుధవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గ్రామంలో 75 మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. వర్షాకాలం కాబట్టి నాటిన ప్రతి మొక్క పెరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ పంటలు సమృద్ధిగా పండాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రజిని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- బహుజనుల అభ్యున్నతికి ఆయన సేవలు ఎనలేనివి
- విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు








మిరుదొడ్డి, ఆగస్టు 09, మనం న్యూస్: తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని దుబ్బాక శాసన సభ్యులు రఘునందన్‌రావు అన్నారు. బుధవారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే రఘునందన్‌రావుతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. బహుజనుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. నేటి యువత సర్దార్ సర్వాయి పాపన్న అడుగు జాడల్లో నడవాలని సూచంచారు. భూంపల్లి గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. తెలంగాణలో రాచరిక వ్యవస్థ విధానానికి వ్యతిరేకంగా పోరాడింది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్, జైహింద్ గౌడ్, సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి వెంకటయ్య, ఎంపిటిసి ఉమారాణి బాలా గౌడ్, మాజీ ఎంపిపి కవిత శ్రీనివాస్‌గౌడ్, బాలేష్ గౌడ్,వంశీకృష్ణ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు రాజా గౌడ్, గౌరవ అధ్యక్షులు యాదగిరి గౌడ్, గౌడ సంఘం నాయకులు స్వామి , యాదగిరి, కిషన్, లింగం, శ్రీనివాస్, సత్యనారాయణ, నారాగౌడ్, దామోదర్ గౌడ్ తోపాటు భూంపల్లి గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను మోసం చేస్తున్న దేశాయ్ బీడి కంపెనీ

- రాష్ట్ర బీడి కార్మిక సంఘ జిల్లా కన్వీనర్ చంద్రమౌళి



మిరుదొడ్డి, ఆగస్టు 09, మనం న్యూస్: బీడి కార్మికులను మోసం చేస్తున్న దేశాయ్ కంపెనీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీడి కార్మిక సంఘ్ జిల్లా కన్వీనర్ చంద్రమౌళి డిమాండ్ చేశారు. బుధవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం దేశాయ్ బీడి కంపెనీ సెంటర్ వద్ద పెద్దమ్మ గుడి వద్ద నుండి గత ఆరు నెలల నుండి పిటర్ పేరుతో బీడి కంపెనీ టేకేదార్లకు ఇస్తూ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తుందని మండిపడ్డారు. టేకేదార్లను భయభ్రాంతుకుకు గురి చేస్తున్న దేశాయ్ కంపెనీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ప్యాకెట్లు తీసుకోకపోతే కార్మికులకు ఆకు, తంబాకు తక్కువ వేయడం జరుగుతుందన్నారు. ఒక్కో టేకేదారుకు సుమారు 3, 4 బ్యాగుల పిటార్ ప్యాకెట్లు అందజేస్తున్నారన్నారు. ఇట్టి విషయంపై ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇదేవిధంగా దేశాయ్ కంపెనీ యాజమాన్యం వ్యవహరిస్తే బీడి కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. బీడి కార్మిక నాయకులపై కంపెనీ యజమాన్యం బెదిరింపులకు పాల్పడితే తాము భయపడే ప్రసక్తి లేదని, బీడి కంపెనీ టేకేదార్లు కార్మికుల వద్ద నుండి బీడీలు కట్ చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. టేకేదార్లు యజమాన్యం వైపు మొగ్గు చూపకుండా కార్మికుల పక్షాన నిలబడాలన్నారు. ఇదే రీతిలో కంపెనీ యాజమాన్యం టేకేదార్లు కార్మికులను ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు.

## అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన పార్టీ కాంగ్రెస్



- క్విట్ ఇండియా ఉద్యమంలో కాంగ్రెస్ సేవలు ఎనలేనివి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 09, మనం న్యూస్: దేశం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. సిద్దిపేటలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో క్విట్ ఇండియా ఉద్యమంలో కాంగ్రెస్ చేసిన సేవలను గుర్తు చేస్తూ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎన్నో సేవలు చేసిందని, గాంధీ కుటుంబం అందరూ ప్రాణాలు కూడా అర్పించారన్నారు. నాడు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని స్వతంత్ర్య పోరాటం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిందని, నాడు చేసిన పాలన వల్లే దేశం ఆర్థిక అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల అదృష్టం మేరకు కాంగ్రెస్ పార్టీ విభజన చేసిందని, నీళ్లు, నిధులు నియామకాల కోసం తెలంగాణ ఏర్పాటు చేస్తే సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ సొంత లాభం కోసం ఆశిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు చెంపపెట్టుగా ప్రజలు తీర్పునివ్వాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టేలా కొందరు బడా వ్యాపారాలు, కోట్లాది రూపాయలు బ్యాంకులకు ఎగనామం పెడితే వారి రుణాలను మాఫీ చేసిన ఘనత మోదీకే చెల్లుతుందన్నారు. మణిపూర్ ఘటనలో మోడీ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే మణిపూర్ బాధితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. కక్షపూరితంగా వ్యవహరించే మోదీకి ప్రధానమంత్రిగా కొనసాగే హక్కు లేదని, వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం, గంప మహేందర్, నాయిని యాదగిరి, అత్తు ఇమామ్, ముద్దం లక్ష్మి, తప్పెట శంకర్, దాస అంజయ్య, గ్యాదరి మధు, గయజుద్దీన్, అజ్జు యాదవ్, కిరణ్, బైరి సాయి, అనిల్, రఘుపతి, మహరాజ్, నరసవ్వ , రజిని తదితరులు పాల్గొన్నారు.

## నా మట్టి - నా దేశం కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలి

- బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 09, మనం న్యూస్: భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'నా మట్టి - నా దేశం' నేలతల్లికి నమస్కారం... వీరులకు వందనం ప్రత్యేక కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా బుధవారం పార్టీ కార్యాలయంలో రిటైర్డ్ ఎస్ఐ వీరారెడ్డిని బీజేపి శ్రేణులతో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత మహోత్సవ కార్యక్రమాలు బుధఫారం నుండి పంచాయతీ స్థాయిలో ప్రారంభించి జిల్లా అంతటా కొనసాగించాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి మట్టి, నీటిని సేకరించాలని, భిన్న జాతులకు చెందిన 75 మొక్కలను అమృత వాటిక పేరుతో నాటాలన్నారు. దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన సైనికులు, సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ సిబ్బంది సేవలను స్మరించుకుంటూ కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. చెరువు గట్లపై మొక్కలు నాటడం పరిశుభ్రంగా ఉంచడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలను సత్కరించాలన్నారు. ప్రధాని సందేశాలను వినిపించడంతోపాటు ముఖ్య ప్రదేశాల వద్ద మట్టి దీపాన్ని కానీ మట్టిని కానీ చేతిలో ఉంచుకొని పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేసి సెల్ఫీలు దిగాలన్నారు. గ్రామ స్థాయిలో మట్టిని కలశంలో సేకరించి మండల కేంద్రాలకు చేర్చాలన్నారు. ఆయా కలశాలను ఢిల్లీకి పంపించడం జరుగుతుందని శ్రీకాంత్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు విద్యాసాగర్, ఉపేందర్‌రావు, కోడూరి నరేష్, పత్రి శ్రీనివాస్ యాదవ్, శివ కుమార్, గుండ్ల జనార్ధన్, విభీషణ్ రెడ్డి, యాదమల్లు, గోనె మార్కండేయులు, బైరి శంకర్, భూమేష్ గౌడ్, అంబటిపల్లి శ్రీనివాస్, సంతోష్. భోగి శ్రీనివాస్ కృష్ణ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్‌లు పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలం

- తొమ్మిదేళ్లు గడుస్తున్నా లబ్ధిదారులకు అందని ఇండ్లు
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి

మిరుదొడ్డి, ఆగస్టు 09, మనం న్యూస్: డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి నిరుపేదలకు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమెందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పన్యాల శ్రవణ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అల్వాల చెప్యాల చౌరస్తాలో గల నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు గడుస్తున్న ప్పటికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మాత్రం నిరు పేదలకు అందివ్వలేదని మండిపడ్డారు. మిరుదొడ్డి ఉమ్మడి మండలంలో చెప్యాల అల్వాల చౌరస్తా, మల్లుపల్లి, మోతె, భూంపల్లి గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లు ఇప్పటికి ఏ ఒక్కరికి కూడా అందివ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడు తుందన్నారు. అల్వాల చెప్యాల చౌరస్తాలో గల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన వారికి అందివ్వకపోతే మిరుదొడ్డిలో నిరాహార దీక్ష చేపడుతామన్నారు. ప్రజలెవరూ అధైర్యపడవద్దని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాల తోపాటు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చెన్నై భూపాల్ గౌడ్, యాదా గౌడ్ , సంజీవరెడ్డి, భూమా గౌడ్, భాస్కర్, వెంకట్ గౌడ్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఐకమత్యంతో ముందుకు సాగాలి



చిన్నకోడూరు, ఆగస్టు 09, మనం న్యూస్: ఐకమత్యంతో ముందుకు సాగితే సాధించలేనిదంటూ ఏదీ లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో బైండ్ల సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ బైండ్ల కులస్తులకు గ్రామంలో ప్రత్యేక గుర్తింపు ఇచ్చామని, రాబోయే రోజుల్లో మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. గ్రామపంచాయతీలో, ఇతరత్రా విభాగాల్లో వారు ఎన్నో పదవులు నిర్వహించారన్నారు. బైండ్ల సామాజిక వర్గం వారు సమాజంలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగారన్నారు. పిల్లలను మంచి చదువులు చదివించి వారి భవితకు మంచి బాటలు వేయాలన్నారు. అనంతరం బైండ్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కమ్యూనిటీ, ఫంక్షన్ హాల్ భవనాలు నిర్మించాలని కళాకారుల పింఛన్, దళితబంధు, గృహలక్ష్మి తదితర ప్రభుత్వ పథకాలను తమకు అందేలా చూడాలన్నారు. ఈ విషయమై మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లి బైండ్ల సంఘ సంక్షేమానికి తమవంతు కృషి చేస్తామని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. అనంతరం బైండ్ల సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకుని గౌరవ అధ్యక్షులుగా కనకయ్య, అధ్యక్షులుగా నర్సయ్య, ఉపాధ్యక్షులుగా ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా చిన్న నర్సయ్య, కోశాధికారిగా రాజయ్య తదిత రులను ఎన్నుకొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉమేష్ చంద్ర, ఎంపిటిసిలు పానుగంటి శారద రమేష్, ఇట్టబోయిన శ్రీనివాస్, ఉప సర్పంచ్ తడకమడ్ల శ్రీకాంత్, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్, సంఘ సభ్యులు భరత్, వంశీ, మహేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా స్ప్రేతో అధిక లాభాలు



చిన్నకోడూరు, ఆగస్టు 09, మనం న్యూస్: పంట సాగులో నానో యూరియాను స్ప్రే చేయడం వల్ల రైతులకు అధిక లాభం చేకూరుతుందని ఇఫ్కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపాశంకర్ తెలిపారు. మండల కేంద్రంలోని రాపోలు రాజిరెడ్డి, జంగిటి ప్రభాకర్ రైతుల మొక్కజొన్న పంటలో డ్రోన్ సహాయంతో నానో యూరియాను స్ప్రే చేశారు. రైతులు అధిక లాభాలు వచ్చే పంటలు సాగు చేసి ఆర్థికంగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇఫ్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు, ఎఫ్‌పిఓ చైర్మన్ ఏలేటి వెంకట్‌రెడ్డి, రైతులు గూడ మాధవరెడ్డి, మహేందర్‌రెడ్డి, ఏలేటి నర్సింహారెడ్డి, మట్ట మల్లారెడ్డి పాల్గొన్నారు.

## లారీ ఆటో ఢీ

చిన్నకోడూరు, ఆగస్టు 09, మనం న్యూస్: చిన్నకోడూరు మండల పరిధి చంద్లాపూర్ గ్రామ శివారు రంగనాయక సాగర్ వద్ద లారీ ఆటో ఢీ కొన్న సంఘటనలో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట నుండి చంద్లాపూర్‌కు వెళ్తున్న ఆటోను సిదిపేట వైపుగా వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను 108 ద్వారా సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా శర్మ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని, తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## నూతన తహసీల్దార్‌గా గోవర్ధన్



మిరుదొడ్డి, ఆగస్టు 09, మనం న్యూస్: మిరుదొడ్డి మండల నూతన తహసీల్దార్‌గా గోవర్ధన్ బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా గాంధారి నుండి మిరుదొడ్డి మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సమన్వయంతో ఉంటూ తమకు సహక రించాలని కోరారు. రెవెన్యూ సేవల విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉన్నా తమను కలిసి సమస్య పరిష్కరించుకోవా లన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో వారి రెవెన్యూ పర మైన సేవలను ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ ఆదివాసీలు

- శాసనసభ తీర్మానాన్ని రద్దు చేయాలని డిమాండ్





వెంకటాపురం నుగూరు, ఆగస్టు 09, మనం న్యూస్ : స్వాతంత్రం వచ్చి 76 దాటిన ఆదివాసీల అభివద్ధి పదవి కాసిన వెన్నెల లాగానే ఉందని ఆదివాసీల ఐక్యవేదిక నాయకులు అభిప్రాయపడ్డారు. బుధవారం ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా వరుస నరసింహా మూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముందుగా మణిపూర్ ఆదివాసీలపైన జరిగిన దాడుల్లో చనిపోయిన ఆదివాసీలకు సంతాపంగా కొద్దిసేపు మౌనం వహించారు. చనిపోయిన ఆదివాసుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం వెంకటాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ చేయడం ఫ్యామిలీ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆదివాసి పెద్ద వాసం లక్ష్మయ్య జండా ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆదివాసి ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులపైన ధమనకాండను కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. మణిపూర్ మారణ మోనికి పాల్పడ్డ గిరిజన ఇతరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనేతర హంతకులను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. న్యాయ వ్యవస్థలు ఆదివాసీలకు సత్వర న్యాయం చేయడం లేదని ఆరోపించారు. గతంలో రాకపల్లి గిరిజనులపై అఘాయిత్యానికి పాల్పడ్డ వారి విషయంలోనూ న్యాయవ్యవస్థ అదేతీరుగా వ్యవహరించిందని, కొండను తవ్వి ఎలుకను పట్టిన విధంగా కేవలం కొందరు అధికారులను బాధ్యులను చేస్తూ అసలైన దోషులను వదిలివేసారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగపేట ప్రాంతం షెడ్యూల్డ్ ఏరియాగా ప్రకటించడానికి 75 సంవత్సరాలు పట్టిందన్నారు. అన్ని వ్యవస్థలు ఆదివాసీలను విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 45 లక్షలు కలిగిన 11 గిరిజనేతర కులాలను ఎస్టీ జాబితాలో కలపాలంటూ శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేయడం ఆదివాసులకు మరణ శాసనమేనని అన్నారు. శాసనసభ తీర్మానాన్ని తక్షణం రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. శాసనసభ తీర్మానాన్ని అడ్డుకొని కాంగ్రెస్ బిజెపి ప్రతిపక్ష పార్టీలన్నీ ఆదివాసి ద్రోహులేనని అన్నారు. 317 జిఓ తెచ్చి గిరిజన ప్రాంత ఉద్యోగాలన్నీ మైదాన ప్రాంత గిరిజన ఇతరులకు ప్రభుత్వం దోచిపెట్టిందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తానని చెప్పిన ప్రభుత్వం ఇంకా 90 శాతం ఇవ్వలేదని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. భూప్రక్షాళన సాదా బైనామాల పేరుతో ప్రభుత్వం ఏజెన్సీలోని భూములను వలస గిరిజన ఇతరులకు కట్టబెట్టి ఆదివాసులకు అన్యాయం చేసిందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ఎన్నుకోబడ్డ ఆదివాసి నాయకులు పార్టీలు ప్రభుత్వాలకు తొత్తులుగా మారారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో పాలక ప్రతిపక్ష పార్టీలు ఆదివాసీలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీలను గూడాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. అనంతరం ఆదివాసీలు మండల కేంద్రంలో భారీ నత్యాలు పాటలతో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆదివాసీలు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఎంపిపి సతీష్ కుమార్, చింతా సోమరాజు, పూనెం రామచందర్, వాసం నాగరాజు, సిద్ధబోయిన సర్వేష్ చిరంజీవి, సతీష్, గంప రాంబాబు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ హనుమంతు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేసిన సిపి



వరంగల్, ఆగస్టు 09, మనం న్యూస్ : ఆకస్మికంగా ప్రమాదంలో మరణించిన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన ప్రమాద బీమా చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ బుధవారం అందజేసారు. వివరాల్లోకి వెళితే పర్కాల పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బొల్లవేని సుధాకర్ గత సంవత్సరం నవంబర్ 11 వ తేదిన తన ఇంటిలో బాత్‌రూంలో జారీ పడి మతి చెందాడు. కానిస్టేబుల్ సుధాకర్ ప్రమాదవశాత్తు మరణించడంతో తెలంగాణ పోలీస్ భద్రత మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రమాద బీమా క్రింద 16 లక్షల రూపాయలను మంజూరు చేసిన చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ భార్య సునితకు అందజేసారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావాల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఏఓ రామకష్ణ స్వామి, సూపరింటెండెంట్ యుగేందర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల గడువు పెంచాలి



వాజేడు, ఆగస్ట్ 09, మనం న్యూస్ : గృహలక్ష్మి దరఖాస్తుల గడువు పెంచాలని కోరుతూ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దబ్బకట్ల లక్మయ్య మాట్లాడుతూ అర్హులైన వారి నుండి గహలక్ష్మి పథకానికి దరఖాస్తులు ఆహ్వానించి, దరఖాస్తులు స్వీకరణకు తక్కువ రోజులసమయం కేటాయించడం వలన లబ్ధిదారులు ధ్రువీకరణ పత్రాల తయారీకి,దరఖాస్తు చేసుకొనుటకు సమయం సరిపోవటం లేదని దీనివలన పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంది. కావునగృహలక్ష్మి దరఖాస్తులు స్వీకరణకు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి దామోదర్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బచ్చల కష్ణబాబు, అధ్యక్షులు గుగ్గిళ్ల దేవయ్య, కాంగ్రెస్ నాయకులు విక్రాంత్, బొల్లె డేనార్జన్, ఐద్వా నాయకురాలు లలిత, మండల నాయకులు ఉయిక రాజేష్, నారా యణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మహా ధర్నాకు పోస్టర్ ఆవిష్కరణ

తిరుమలగిరి, ఆగస్టు 09. (మనం న్యూస్): ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో ర్యాలీలు, సెప్టెంబర్1న హైదరాబాద్ ఇందిరాపార్కుల వద్ద జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూపీఎస్సీసి జిల్లా నాయకులు ఎస్ సోమయ్య ఆనంద బాస్కర్‌లు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుఉ నియామకాలు చేపట్టాలని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఆవ్యవస్థను రద్దు చేయాలి, పీఆర్సి కమిటీ వేసి జూలై 1నుండి అయ్యారు మంజూరు ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు నియమకాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 317 జీవో బాధితులకు న్యాయం చేయాలి, సీఎం హామీ మేరకు 5571 టీఎస్‌హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని 2020 నూతన విద్యావిదానాన్ని రద్దు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి 398 స్పెషల్ టీచర్ సర్వీస్‌ను నోషల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలి ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటిని సత్వరమే చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూఎస్పీసీ నాయకులు చల్లగుండ్ల సోమయ్య, చారి, వీరునాయక్, యాదయ్య, హుస్సేన్, ఖాదర్‌బాషా, ఉపేందర్, ఎల్లయ్య నాగు, నాగయ్య, మారయ్య, మహేష్, శ్రీనివాస్, వెంకటాద్రి, అంజయ్య పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి : జడ్పీ సీఈవో

పెన్‌పహాడ్, ఆగస్టు 09. (మనం న్యూస్): ప్రతి ఒక్కరు గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని జిల్లా జడ్పీ సీఈఓ సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం పల్లె ప్రకృతివ నాలు క్రీడ ప్రాగణాలు మండలంలోని వివిధ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులను అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడీవో బాణాల శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్‌రెడ్డి, ఏపీఓ రవి, ఎంపీవో నరేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పని చేశా

- ఎమ్మెల్యే పదవికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వచ్చా
- ప్రజలు తప్పకుండా నన్ను ఆశీర్వదిస్తారు
- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 09, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేసిన ఘనత నాకేదక్కుతుందని నా వెంటే ప్రజలు ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే పదవికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ తేవడానికి నా వంతు కషి చేశానని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వంద పడకల ఆసుపత్రి మంజూరు చేసిన కేసీఆర్ కు కతజ్ఞత సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన నేను తెలంగాణ ఉద్యమంలో అనేకమంది యువకులు మహిళలుకుల సంఘాలు అధికారులు సైతం పాల్గొన్నారు అని నేను కూడా ఈ తెలంగాణలో పుట్టిన ఈ తెలంగాణ మట్టిలో పెరిగాను నా తెలంగాణ కోసం ఎమ్మెల్యే పదవిని కాంగ్రెస్ పార్టీని వదిలి తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరానని కెసిఆర్‌కు చేదోడు వాదోడుగా ఉన్నానని అందుకోసమే నాకు టికెట్ ఇచ్చి నాలుగు సార్లు గెలిపించాడని 5వ సారి కూడా నా అవకాశం ఇచ్చి ఈ ప్రజల ఆశీర్వాదం తీసుకునే విధంగా ఉంటానని ఆయన అన్నారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివద్ధి చేసిన ఏకైక ఎమ్మెల్యేను నేనేనని హెల్త్ సెంటర్‌చ ప్రాజెక్టుల, రిజర్వాయర్ల హబ్ గా మార్చిన ఘనత నాకే ఉందని ఆయన అన్నారు. వంద పడకల ఆసుపత్రిక కోసం హరీష్ రావును కలిశానని తప్పకుండా శంకుస్థాపన కార్యక్రమానికి వస్తానని స్థల ఏర్పాటు చేయాలని ఆయన నాకు సూచించినట్లు 37 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుగుణాకర్ రాజు, జడ్పీటిసి మారపాక రవి, ఎంపీపీ రేఖా గట్టయ్య, దేవస్థాన చైర్మన్ శ్రీధర్ రావు, మార్కెట్ చైర్మన్ రాజు, వైస్ ఎంపిపి సుధీర్ రెడ్డి, మనోజ్ రెడ్డి, బాలరాజు, జఫర్గడ్ ఎంపిపి సుదర్శన్, చేవెళ్ల సంపత్, అక్కినపల్లి బాలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, చిరంజీవి, భాగ్యమ్మ తోపాటు జఫర్గడ్, ధర్మసాగర్ చిల్పూర్, లింగాల ఘన్‌పూర్, రఘునాథపల్లి మండలాలకు చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, డాక్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గృహలక్ష్మికై బారులు తీరిన జనం



వాజేడు, ఆగస్ట్ 09, మనం న్యూస్ : గృహలక్ష్మి పథకం దరఖాస్తు సమయం ఆగస్టు 10 చివరి తేదీ కావడం వలన మండల ప్రజలు బుధవారం మండల కేంద్రంలో గలతహసిల్దార్ కార్యాలయం ఎదుట బారులు తీరారు. జత పరచవలసిన ధ్రువీకరణ పత్రాల కోసం జిరాక్స్ కాపీల కోసం మీసేవ, జిరాక్స్ దుకాణాల వద్ద ప్రజలు పోటీ పడుతూ ఉండటంతో దుకాణ యజమానులకు పండగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ పథకాలు వచ్చేది ఎవరికో దేవుడు ఎరుగు గాని మీసేవ జిరాక్స్ షాప్ వారికి కాసుల వర్షం కురుస్తుందని పలువురు చెవులు కోరుకుంటున్నారు. ఒక్కొక్క జిరాక్స్ కాపీకి 5 నుండి 10 రూపాయలు తీసుకొనిచున్నారని దీనిని అధికారులు కట్టడి చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ధరకాస్తులు స్వీకరిస్తున్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



కాటారం, ఆగస్టు 09, మనం న్యూస్ : కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకుడు కషి చేయాలని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి , నిరంకుశ పాలను గురించి గ్రామ గ్రామాన ప్రజల దష్టికి తీసుకెళ్లి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శృతి కుటుంబానికి ఆర్థిక సహాయం

- శివునిపల్లి ఎంపీటీసి ని పరామర్శించిన మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 09, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని మోడల్ కాలనీకి చెందిన దేవరాజుల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు ఆయనకు భార్య ముగ్గురు కూతుళ్లు పెద్ద కూతురు వివాహం జరిగింది ఇంకా ఇద్దరు కూతుళ్లు ఉన్నారు చిన్న కూతురు శతికి ఆర్థిక సహాయాన్ని అందించి చదువుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి భరోసా అందించారు. మండల కేంద్రంలో అరటిపళ్ళ దుకాణము ఆటో ప్రతి ఆదివారం మాంసం అమ్మకాలు జరుపుతూ ఉంటారు. తండ్రి చనిపోకముందు శతి ఆయనకు చేదోడు వాదోడుగా ఉండేది చనిపోయిన తర్వాత ఆర్థిక సహాయం లేకపోవడంతో చదువుకు దూరం అయింది ఇది తెలుసుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి కూతురు ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా కడియం శ్రీహరి కలిసి తప్పకుండా నా వంతు ఆర్థిక సహాయం అందిస్తానని కుటుంబానికి భరోసా అందించారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ స్వయంగా అమ్మాయికి ఫోన్ చేసి కుటుంబాన్ని ఆదుకుంటానని భరోసా అందించారు. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి చదువుల తల్లిని ఆశీర్వదించాలని పలువురు కోరుతున్నారు. కడియం శ్రీహరి తోపాటు నరేందర్ రెడ్డి, వెంకన్న, నీలగట్టయ్య, సారంగపాణి, బాబు, రవి, భాషా, పెసరు సారయ్య, రజాక్, యాదవ్, నాగరాజు లతోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**శివునిపల్లి ఎంపిటిసి పరామర్శ ...**

శివునిపల్లి ఎంపిటిసి లత శంకర్ కుటుంబాన్ని మాజీ ఉపముఖ్య మంత్రి కడియం శ్రీహరి ఆయన నివాసానికి వెళ్లే పరామర్శించారు. ఇటీవలే లత తల్లి మరణించిందని, అదేవిధంగా శంకర్ కుడి చెయ్యికి గాయాలయ్యాయని తెలుసుకున్న కడియం శ్రీహరి వారి ఇంటికి స్వయంగా వెళ్లి పరామర్శించి భరోసా అందించారు. ఆయన వెంట శివునిపల్లి నాయకులు, ఇతర గ్రామాలకు చెందిన సర్పంచులు, మాజీ ఎంపీటీసిలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## మొక్కలను నాటి సంరక్షించాలి

- అడిషనల్ డీఆర్డీఓ వసుమతి



పర్వతగిరి, ఆగస్ట్ 09, మనం న్యూస్ : తెలంగాణకు హరితహారంలో భాగంగా గ్రామ పంచాయతీ టార్గెట్ వారీగా మొక్కలను త్వరిత గతిన నాటాలని ప్రతి గ్రామంలో ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాలని అడిషనల్ డీఆర్డీఓ వసుమతి స్పష్టం చేశారు. పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో డీఆర్డీఓ హాజరై మాట్లాడారు. ఈ మేరకు ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకం కొరకు ప్రతి గ్రామ పంచాయతీలో పది ఎకరాల వరకు లబ్ధిదారులను గుర్తించాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు నిరంతరము కొనసాగాలని ఎంపీఓ పాక శ్రీనివాస్ అన్నారు. ఈ సమావేశంలో ఎపిఓ సుశీల్ కుమార్, ఈసీ రాజు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ తూర్పు సీటును వద్దిరాజు గణేష్‌కు కేటాయించాలి

- బ్రాహ్మణ ఐక్య వేదిక



కాజీపేట, ఆగస్ట్ 09, మనం న్యూస్ : రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో వరంగల్ సీటును మాజీ కార్పొరేటర్, మాజీ వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బార్ అసోసియేషన్ జేఏసి అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది వద్ది రాజు గణేష్ కు తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ స్థానం కేటాయించాలని బ్రాహ్మణ ఐక్య వేదిక నాయకులు ముఖ్యమంత్రి కెసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం హనుమకొండ బీఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్‌ను ఐక్య వేదిక ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు, నాయకులు కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక నాయకులు భద్రకాళి శేషు, వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, డాక్టర్ వద్దిరాజు రాకేష్, ప్రముఖ న్యాయవాది వద్దిరాజు వేంకటేశ్వర రావు, ప్రసాదరావు తదితరులు మాట్లాడుతూ మచ్చ లేని మనిషి, ఉద్యమకారుడు, ప్రముఖ న్యాయవాది అయిన వద్దిరాజు గణేష్ వరంగల్ అసెంబ్లీ సీటు దయచేసి కేటాయించాలని మీ ద్వారా ముఖ్య మంత్రి కెసిఆర్‌కు ఈ విజ్ఞాపన పత్రాన్ని అందించి ఇదీ ఉమ్మడి జిల్లా బ్రాహ్మణుల కోరికని తెలుపాలని దాస్యం వినయ భాస్కర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు సత్యమోహన్, వామన్ రావు, మణికంఠ, శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు మదన్ మోహనరావు, వేణు మాధవ్, పొట్లపల్లి శ్రీనివాసరావు, రవీందర్ రావు, దామోదర్, ప్రసాదరావు, మోతుకూర్ మనోహర్ రావు, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్

వరంగల్, ఆగస్ట్ 09, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు రెండు రోజులు 108202 3, 1182023 తేదీలలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ 202 324 కోసం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోత్ అశోక్ కుమార్ తెలియజేశారు. అథ్లెటిక్స్ బాస్కె ట్ బాల్, షటిల్, బ్యాడ్మింటన్, చెస్, హాకీ, కబడ్డీ, లాంగ్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, క్రికెట్, ఫుట్‌బాల్, రెజ్లింగ్, గ్రికో రోమన్, బెస్ట్ ఫిజిక్, మొదలగు క్రీడాంశాలలో మెన్ అండ్ ఉమెన్ విభాగంలో పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నా రు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈ నెల 18,19 తేదీ లలో హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ టో ర్నమెంట్స్‌లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనే క్రీడా కారులు హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వ హిస్తున్న ఉద్యోగులు నేడు ఉదయం 11:00 కు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడి యంలోని ఇండోర్ స్టేడియం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## ఎస్సైని సన్మానించిన ఆటో యూనియన్ సభ్యులు



కోటపల్లి, ఆగస్టు 9, (మనం న్యూస్): కోటపల్లి మండల ఎస్సైగారు నూతనంగా నియమితులైన ఎం స్రవంతిని బుధవారం నాడు వారి కార్యాలయంలో కోటపల్లి ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యుల సమస్యలపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు ఆటో కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎస్ ఉదయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ నసీమోద్దీన్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, వెంకటేష్, మహమ్మద్, పర్వేజ్, సంజీవ్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప టెంపుల్‌కు రూ.11,000 వేలు విరాళం



బషీరాబాద్ ఆగస్టు 9 మనం న్యూస్ : బషీరాబాద్ మండలం కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప టెంపుల్ నిర్మాణానికి కర్ణాటక చించే ల్లి కి చెందిన రాజేందర్ తడలపూర్ వారు విరాళంగా రూపాయలు 11000 వేలు గుడి కమిటీ సభ్యులైనటువంటి గురు స్వామి సాయిలు గౌడ్, పవన్ ఠాకూర్, ఎంపీటీసీ వడ్డే శ్రీనివాస్, సునీల్ ప్రసాద్ వారికి అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారికి కుటుంబ సభ్యులకు అయ్యప్ప దీవెనలు ఉండాలని కమిటీ సభ్యులు అన్నారు.

## మీసేవ కేంద్రాలు కిక్కిరిస్తున్న జనాలు



బషీరాబాద్ ఆగస్టు 9 మనం న్యూస్ : బషీరాబాద్ మండల కేంద్రంలో గృహలక్ష్మి దరఖాస్తు కొరకు మీసేవ కేంద్రాల్లో క్యాస్ట్ ఇన్కమ్ ఆధార్ బ్యాంక్ అకౌంట్ కొన్ని పత్రాలు జిరాక్స్ లతో దర ఖాస్తు చేసుకోవడానికి జిరాక్స్ సెంటర్లో జనాలు ఎక్కడ చూసినా కిక్కిరిచిపోయారు, ముందుగా ఎనిమిదవ తారీఖు నుండి పదవ తారీకు వరకు అప్లికేషన్ తీసుకుంటామని చెప్పడంతో ఒకేసారి జనాలు మీసేవ కేంద్రాల్లో జిరాక్స్ సెంటర్లో రద్దీగా పెరగడంతో కొద్దిగా ఇబ్బంది ఏర్పడడం జరిగింది తిరిగి తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం నిరంతరం ప్రక్రియ కాబట్టి ఎవరు తొందరపడొద్దు యధావిధిగా ఈ పథకం కొనసాగుతుంది.

## సంక్షేమ పాలన అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్, ఆగస్టు 9, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో కోట్ పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు అనంతయ్య మాజీ వార్డు సభ్యులు విఠల్ రెడ్డి.సీనియర్ నాయకులు దశరథ్ మోనయ్యచారి, సుధాకర్ చౌదరి వారి అనుచరులు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి 20 మంది మరియు వికారాబాద్ పట్టణ పరిధిలోని లాలగూడకు చెందిన చెందిన బీజేపీ సీనియర్ నాయకులు ఏసురత్నం భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి పుస్తె మెట్టెలు విరాళం



ఎల్బీనగర్, ఆగస్టు 9, (మనం న్యూస్): ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా జనగామ జిల్లా వనపర్తి గ్రామానికి చెందిన పేద కుటుంబం, ఉపేందర్, సత్తమ్మల కూతురు మౌనిక వివాహం కోసం హైదరాబాద్ నాగోల్‌లోని కార్యాలయంలో పుస్తె మెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెళ్లి కూతురు, కుటుంబ సభ్యులు, శ్యామ్, సల్వాచారి, శశికాంత్, పద్మాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఎల్బీనగర్ ఆగస్టు 9, (మనం న్యూస్): బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ నందు పలు కాలనీలలో దాదాపుగా 3,96,80,000 పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మరియు ప్రారంభించడానికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.దానిలో భాగంగా దాదాపు 2 కోట్ల రూపాయల నిధులతో కృష్ణా వాటర్ పైప్ లైన్లు మరియు,1 కోటి 96 లక్షల 80 వేల రూపాయలతో సీ.సీ.రోడ్లు, కమ్యూనిటీ హాలు, పార్క్ కాంపౌండ్ వాల్, చైన్ లింక్ ఫెన్సింగ్ తదితర అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. బృందావన్ మిడోస్ కాలనీలో కృష్ణా వాటర్ పైపు లైన్ శంకుస్థాపన,జక్కిడి నగర్ కాలనీలో కృష్ణా వాటర్ పైపు లైన్ శంకుస్థాపన, శ్రీ గాయత్రి నగర్ కాలనీలో కృష్ణా వాటర్ పైప్ లైన్ శంకుస్థాపన, గాయత్రి నగర్ ఫేస్ 4 కాలనీలో కృష్ణా వాటర్ పైపు లైన్ శంకుస్థాపన, మారుతినగర్ కాలనీలో సీ.సీ.రోడ్డు శంకుస్థాపన,ఆఫీసర్స్ కాలనీలో 13.60 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పార్క్ కాంపౌండ్ వాల్ ప్రారంభోత్సవం మరియు కృష్ణా వాటర్ పైప్ లైన్ శంకుస్థాపన, 57.50 లక్షల నిధులతో సాహెబ్ నగర్ క్రాంతి యువజన సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన,54 లక్షల రూపాయల నిధులతో స్నేహమయి నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన, 28.70 లక్షల నిధులతో ఎస్కేడి నగర్ కమ్యూనిటీ హాలు గ్రౌండ్ చుట్టు చైన్ లింకు ఫెన్సింగ్ మరియు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన, 17 లక్షల రూపాయల నిధులతో ఎస్కేడి నగర్ కమ్యూనిటీ హాల్ వెనక రోడ్డులో నూతన సీ.సీ.రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, 26 లక్షల



నిధులతో శ్రీరాం నగర్ కాలనీలో నూతన సీ.సీ.రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగింది.చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయి.దశలవారిగా వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి మంచినీటి సౌకర్యం కల్పించడం తమ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.ముందుగా త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ఇవన్నీ పూర్తి చేశాక మిగిలిన పనులు చేయడం జరుగుతుందని అన్నారు. 118 జీ.ఓ.ద్వారా ఎంతో మంది ప్రజలకు ఉపశమనం కలిగింది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ కార్పొరేటర్ లచ్చి రెడ్డి,బి.ఎన్.రెడ్డి. నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవిం ద్ రెడ్డి, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, నర్సింగ్ రావు, అనిల్ చౌదరి, సామ బుచ్చిరెడ్డి, కొంగర మహేష్, సుమన్ గౌడ్, రమేష్ నాయుడు, కాజా శ్రీనివాస్,రాఘవేందర్ రావు, సతీష్ చౌదరి, పొగుల రాంబాబు దయాకర్ ముదిరాజ్, గోవర్ధన్ చౌదరి, రాజు యాదవ్, నిర్మలా దేవి, సక్కుబాయి, మేరీ, వరలక్ష్మి, శాంతి, కొత్త భాస్కర్ గౌడ్, ఎస్కేడి నగర్ కాలనీ కన్వీనర్ పుల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం చైర్మన్ సోమి రెడ్డి, శ్రీరామనగర్ కాలనీ అధ్యక్షులు రామ్మోహన్ గౌడ్,వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ ,రాంబాబు గౌడ్, గాయత్రి నగర్ ఫేస్ 4 కాలనీ అధ్యక్షులు మనోజ్, చందు నాయక్,స్నేహమయి నగర్ కాలనీ అధ్యక్షులు రామాంజనేయులు, బృందావన్ కాలనీ అధ్యక్షులు శివశంకర్, జక్కిడి నగర్ కాలనీ అధ్యక్షులు యాది రెడ్డి, అనంతవేణి నగర్ అధ్యక్షులు తిరుమలేష్,బి.ఎన్.రెడ్డి. నగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, యువజన నాయకులు రాంబాబు, ప్రకాశ్ గౌడ్, గడలశేఖర్, శ్రీనివాస్, మారుతి నగర్ కాలనీ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షులు బాలాజీ మరియు పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల నాయకులు, అనుబంధ సంస్థల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొట్టి యువకుడు బలి

- ద్విచక్ర వాహనాన్ని లారీని గుర్తించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన పట్టణ సిఐ రాజేందర్‌రెడ్డి



తాండూర్; ఆగస్టు 9; మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన లాలప్ప అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడని దీంతో మృతుడికి వరుసకు అల్లుడైన కృష్ణ నల్గొండ జిల్లా నుండి మంగళవారం రోజు మృతుడి స్వగ్రామానికి వచ్చాడని తెలిపారు. ఇట్టి వ్యక్తి తిరుగు ప్రయాణంలో బుధవారం రోజు ట్రైన్ కోసం మరో ఇద్దరూ స్నేహితులు చెన్నారం గ్రామానికి చెందిన నరేష్, దంతేవా



డ లాలప్పలను తన బైక్ నెంబర్ టీఎస్ 34 ఏ 8049 ద్విచక్ర వాహనంపై హాజీపూర్ నుండి తాండూర్ రైల్వే స్టేషన్ కి వస్తుండగా రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన వెనుక నుండి వేగంగా వచ్చిన లారీ నెంబర్ ఏపీ 10 వి 1109 గల లారీని డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వాహనంపై వెళుతున్న కృష్ణ, చెన్నారం నరేష్ లకు స్వల్ప గాయాలు కాగా దంతెవాడ లాలప్ప తలకు కుడి చెయ్యికి కడుపుపై బలమైన రక్తపు గాయాలయి కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పట్టణ సిఐ రాజేంద్రరెడ్డి వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తాండూర్ పట్టణ సిఐ రాజేందర్ రెడ్డి చెప్పారు. మరో ఆశ్చర్యకరమైన విషయాన్ని పట్టణ సీఐ రాజేంద్రరెడ్డి వెల్లడించారు తాండూర్ మండలం కరణ్ కోట్ గ్రామం నుంచి ఒక వ్యక్తి అట్టి లారీని దొంగతనం చేసి వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టినట్లు తెలిపారు. అట్టి వ్యక్తిని పోలీసులు గుర్తించినట్లు చెప్పారు.

# హైదరాబాద్ అన్ని నియోజకవర్గాల్లో బరిలో ఉంటాం

- ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహరాజ్

ఎల్బీనగర్, ఆగస్టు 9, (మనం న్యూస్): ఉమ్మడి హైదరాబాద్ జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో బరిలో ఉంటామని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా,విశారదన్ మహరాజ్ అన్నారు.మంగళవారం కొత్తపేట బాబు జగ్జీవన్ భవన్ లో జరిగిన ఉమ్మడి హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రాయణ గుట్ట అసెంబ్లీ నియోజక వర్గానికి ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అబ్దుల్ రెహమాన్‌ను, రాజేంద్రనగర్ అసెంబ్లీ కి పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాఘవేంద్ర ముదిరాజ్ ని,మేడ్చల్ అభ్యర్థిగా రాజ్ కమల్ ను ఆయన ప్రకటించారు. ఈ ముగ్గుర్ని ఎన్నికల బరిలో వేల కోట్ల ధనం ఉన్న అగ్రకుల అభ్యర్థులతో ఢీ కొట్టించి, గెలుపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ మహానగరంలో కోటి మంది ప్రజలున్నారు. ఇందులో 93శాతం బీసీ ఎస్సి ఎస్టీ వీరంతా పేదరికంలో ఉండగా. హైదరాబాద్ నగరాన్ని 10శాతం లేని అగ్రకుల రెడ్లు, వెలమ, కమ్మ, కాపులు ఏలుతున్నారని ఆరోపించారు. హైదరబాద్ కు 100 ఏళ్ల నుండి రాష్ట్ర నలుమూల నుండి, దేశవ్యాప్తంగా ఉన్న కటిక పేదలు 30, 40 ఏళ్ల నుంచి పొట్టకూటి కోసం శరణార్థులుగా వచ్చి సంపద సృష్టించారని అన్నారు. వీరు మాత్రం కనీసం కూడు




గూడు లేక పని లేక వైద్యం లేక కేవలం బతుకుతున్నారని వీళ్ళని ఓటు బానిసలుగా వాడు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ పాత నగరంలో జరిగిన మత ఘర్షణల్లో ముస్లిం, హిందూ కటిక పేదలైన దళితులే మృత్యు ఘర్షణలో మరణించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్ మహరాజ్, నర్రి స్వామి కురుమ, తెలంగాణ సామాజిక రాష్ట్ర వ్యవస్థాపకులు తిరుపతయ్య వంశ రాజ్, రిటైర్డ్ డి ఎస్ పి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శులు రెహమాన్, రాఘవేంద్ర ,హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ బాధ్యులు కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంధు చెక్కుల పంపిణీ

- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

మధిర, ఆగస్టు 9, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధవృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తున్న బీసీ బంధు చెక్కులను ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు లబ్ధిదారులకు అందజేశారు. మధిర వర్తక సంఘం కళ్యాణ మండపంలో బిసి సంక్షేమ శాఖ అధ్వర్యంలో మధిర నియోజకవర్గం లో 300 మందికి ఒక్కక్కరికి లక్ష రూపాయిల చొప్పున మంజూరు అయిన బిసి కుల వృతిదారులు అందుకని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బీసీ కుల వృత్తులు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి ఈ బీసీ బందు వర్తిస్తుందని, ఇది ఎవరింట్లో సొమ్ము కాదు అని అర్హులైన ప్రతి ఒక్కరికి అధికారులు అందిస్తారని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ.. ఇంత అభివృద్ధి, పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఎప్పుడైనా చూసారా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు పాలించిన అనేక ప్రభుత్వాలు సంక్షేమంలో కేవలం కంటితుడుపు చర్యలకే పరిమితం అయ్యారని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు విరివిగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని వివరించారు.కుల వృత్తులకు రుణాలు అందచేసి వారి పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయంను లబ్దిదారులకు అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గానికి 300 చొప్పున ప్రతి నెల ఇవ్వనున్నట్లు తెలిపారు ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చే ఈ రుణాలు లబ్ధిదారులు తమ వ్యాపార అభివృద్ధికి



వినియోగించుకోవాలని కోరారు.ప్రతి నెలా ఇదే సమయంలో ఈ రుణాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.నిరుపేదలకు, సొంత గృహాలు లేని వారి కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకం తీసుకొచ్చారని, ఈ పథకం కోసం జిల్లాలో ప్రతి తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని వాటిలో దరఖాస్తులను అందజేయాలని చైర్మన్ కమల్ రాజ్ వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి గృహలక్ష్మి పథకం క్రింద 3 వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వాటిని సైతం అర్హులైన దళితులకు అతి త్వరలోనే పంపిణీ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్,చింతకాని, మధిర, ముదిగొండ, ఎర్రుపాలెం మండలాల బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు జెడ్పిటిసిలు ,ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు,అధికారులు, లబ్ధిదారులు ,మొదలగు వారు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



వికారాబాద్ ఆగస్టు 9, మనం న్యూస్: దారూర్ మండలం కొండాపూర్ కలాన్ గ్రామ వాసి, ఎమ్మెల్యే గారి స్నేహితుడు జీ,రామ్ రెడ్డిఅనారోగ్యంతో మరణించడంతో, వారి అంతిమ యాత్రలో పాల్గొని, భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులర్పించిన వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## గృహలక్ష్మి దరఖాస్తు ఫారాలను ఎంపీపీకి అందజేత



బషీరాబాద్ ఆగస్టు 9, మనం న్యూస్: బషీరాబాద్ మండలం కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం సంబందించిన అప్లికేషన్ ఫామ్స్ లబ్ధిదారులు ఎంపీపీ కరుణాజ్యప్రసాద్‌కు అందించడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయడం జరిగింది గుడు లేని నిరుపేదలకు మూడు లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని దీని ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలం ఉన్నవారు అప్లికేషన్ పెట్టుకొని నిరుపేదలైన వారికి ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని వారి ఆకాంక్ష అన్ని మరియు లబ్ధిదారులు అన్ని పత్రాలతో తీసుకు వచ్చి ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ సొసైటి వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ సర్పంచ్ ప్రియాంక శ్రవణ్ సీనియర్ అసిస్టెంట్ షేర్ఖాన్ మాధవరెడ్డి గోపాల్ బన్సీ ఎంపీడీవో సిబ్బంది వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల హక్కుల సాధనకై కృషి చేద్దాం

- ఘనంగా 30వ ఆదివాసి దినోత్సవం

ఆళ్లపల్లి, ఆగస్టు 9, (మనం న్యూస్): మండల వ్యాప్తంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుంచి రైతు వేదిక వరకు ఆదివాసీ సాంప్రదాయాలు, నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో కొమరం లక్ష్మణరావు(ఏ ఈ ఓ పినపాక)(అఖిలభారత ఆదివాసి వికాస పరిషత్) జెండా ఆవిష్కరణ చేయగా ఆదివాసి కమ్యూనిటీ హాల్ స్థలంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆదివాసి మండల అధ్యక్షులు పాయం రమేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో కొమరం లక్ష్మణరావు, ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, టీఎస్ టిటిఎఫ్ జిల్లా ఉప అధ్యక్షులు జోగా రాంబాబు, మాట్లాడుతూ ఆదివాసిల చట్టాల కోసం, హక్కుల కోసం ఎందరో వీరులు పోరాడి ప్రణాల త్యాగం చేయడం జరిగిందని, ఆదివాసి ప్రజల అభ్యున్నతికి ఆదివాసి సంఘాల నాయకులు, విద్యావంతులు, ఉద్యోగస్తులు, ఐక్యంగా పోరాడి హక్కులను పరిరక్షించుకోవాలని అన్నారు, ఆదివాసుల సంరక్షణ కోసం ఐక్య రాజ్య సమితి 1994లో ఆగస్టు 9 వ తేదీన ఆదివాసి దినోత్సవంగా ప్రకటించిందని వారన్నారు. అనంతరం వనవిహార్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, కోఆపరేటివ్ చైర్మన్ గోగెల రామయ్య, కనితి కాంతారావు (ఏటిపి), బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేష్, బోడయ్యకుంట సర్పంచ్ పాయం వెంకటనారాయణ, గౌరబోయిన సుబ్బారావు, గొగ్గల వినోద్, ఏడూళ్ల రమేష్, ఈసం సాంబశివరావు, గొగ్గల గాదయ్య, కొమరం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అధికారుల గణను సేకరించాలి

సూర్యాపేట, ఆగస్టు 09, మనం ప్రతినిధి: జాతీయ స్థాయిలో 11వ వ్యవసాయ గణనలో భాగంగా వ్యవసాయ అధికారులు, ప్లానింగ్ అధికారులు వ్యవసాయ గణనను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి డిప్యూటి డైరెక్టర్ శివకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. వవ్యసాయ విస్తరణ అధికారులు జిల్లాలోని అన్ని గ్రామాలలో చిన్నకారు, పెద్దకారు రైతుల, సాగు విస్తీర్ణం, పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సేకరణ చేపట్టాలని అన్నారు. భూముల వివరాలను నమోదు చేసే సమయంలో పట్టణాలకు సమీపంలో ఉన్న మండలాలలో అక్కడ వ్యవసాయేతర భూములను పరిశీలించాలని, వ్యవసాయ భూములనే నమోదు చేయాలనిసూచించారు. వ్యవసాయ గణనలలో సేకరించే వివరాలన్నింటిని ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. వ్యవసాయ గణన కమిటీ చైర్మన్‌గా కలెక్టర్ వ్యవహరించనున్నారని, సిపిఓ కన్వీనర్, మెంబర్లుగా వ్యవసాయ అధికారి, హర్టికల్చర్ అధికారి, ఎల్డీం వ్యవహరిస్తారని తెలిపారు. మొదటి దశలో కమతాలు, రెండో దశలో పంటల వివరాలు, నీటి పారుదల వివరాలను సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. మూడవ దశలో ఎరువుల క్రిమి సంహారక మందుల వాడకం వ్యవసాయ పరికరాలకు సంబంధించిన సమాచారం సేకరించబడుతుందన్నారు. సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్డీం సిహెచ్ బాపూజీ, పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్, హర్టికల్చర్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్, శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు పొడిగించాలి



నడిగుడెం, ఆగస్టు 09, మనం న్యూస్: గృహ లక్ష్మీ పథకానికి ధరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపురీ సుధీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంతో మంది ఆతృతగా ఎదురుచుస్తున్న సొంతింటి కల కోసం ధరఖాస్తు చేసుకునే ఈ పథకం మరిన్ని రోజులు పొడిగించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, అంతేకాకుండా గ్రామాలు వదిలి కొంతమంది పట్టణాలకు వలస పోయారని దీంతో ప్రజలు ధరఖాస్తు చేసుకునే క్రమంలో భాగంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ నెలాఖరువరకు స్వీకరించేలా చూడాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎన్‌హెచ్ 65 ఏర్పాటై 11 ఏండ్లైనా సమస్యలు పరిష్కరించలేదు



సూర్యాపేట టౌన్, ఆగస్టు 09, మనం న్యూస్: ఎనహెచ్ 65ను ఏర్పాటు చేసి 11 ఏండ్లు గడుస్తున్న ఆ రోడ్డుకు ఇరువైపుల ఉన్న గ్రా మాల వెంట సర్వీస్ రోడ్లు, డ్రైనేజీలు, అండర్ పాస్‌లు ఇప్పటికి మం జురు కాలేదని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసి వినతి పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ. ఉమ్మడి న ల్లగొండజిల్లాలోని మల్కాపూర్ నుండి రామాపురం వరకు సూమారు 150 కిలోమీటర్ల మేర 65వ జాతీయ రహదారి ఉందని, కొన్ని చోట్ల అండర్‌పాసులు, డ్రైనేజీలు, సర్వీస్ రోడ్లు మంజురు అయిన ఇప్పటికి పనులు మంజురు కాలేదని, ప్రమాదాలు జరుగకుండా ట్రాఫిక్ అం తరాయాలు లేకుండా, ప్రయాణ సమయాన్ని తగ్గించడానికి 4 లైన్ల రోడ్లను, 6 లైన్ రోడ్లుగా విస్తరించాలని మంత్రిని కోరటం జరిగింద ని, రాష్ట్ర రహదారులైన కొండమల్లేపల్లి, నల్లగొండ, హైదరాబాద్, నాగార్జున సాగర్ రోడ్లను నల్లగొండ నందు ఉన్న ఎన్‌హెచ్167, 565 రహదారుల మధ్య భారత్ మాల స్కీమ్‌లో భాగంగా అనుసంధానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటుగా ఎన్‌హచ్ 167 రో డ్డులోని సీతారామ్‌పురం, చిలుకూర్, ముకుందాపురం, నేరేడు చర్ల, అప్పన్నపేట గ్రామ రహదారులను 4 లైన్‌లుగా మంజురు చేయాలని కోరారు. పోలీసులు గుర్తించిన బ్లాక్ స్పాట్‌లను ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సెమినార్‌ను జయప్రదం చేయాలి



సూర్యాపేట టౌన్, ఆగష్టు 09, మనం న్యూస్: ఈ నెల 12న పట్టణంలో నిర్వహించే ఉమ్మడి పౌరస్మృతి- మణిపూర్ పరిణామాలు, బిజెపి ప్రభుత్వ విధానాలు అనే అంశంపై సెమినార్‌ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఒకేదేశం, ఒకే చట్టం, ఒకే న్యాయం, ఒకే పాలసీ, ఒకే మతం అంటున్న కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివక్ష, ఉన్మాదంతో కుట్రలు చేస్తుందని అన్నారు. సోదర భావంతో ఉన్న ప్రజల మధ్య ఉమ్మడి పౌరస్మృతి అంటు చిచ్చులు పెడుతుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో ఇప్పటికి అసమానతలు అంతరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, యాదగిరి, మట్టిపెల్లి సైదులు, కోటగోపి, రాంబాబు, సైదమ్మ, రజిత, మేనక తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు



హుజూర్‌నగర్, ఆగస్టు9, మనంన్యూస్: ఆల్ ఇండియా సూపర్‌స్టార్ ప్రిన్స్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలను ఇందిరా సెంటర్లో ప్రిన్స్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ కేక్‌కట్ చేసి బాణాసంచాలతో మహేష్‌బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కస్తాల శ్రావణ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు కొండమీద నర్సింహరావు, మహేష్, ముక్తిప్, అంజయ్య, వినోద్, హుజూర్‌సింగ్, గోపి, వంశీ, రాహుల్, రాజాలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



హుజూర్‌నగర్, ఆగస్టు 9, (మనంన్యూస్): పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దస్తులను మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ దొంగరి మంగమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే అందిస్తున్నారని, బడి ఈ డు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని, ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఇంగ్లీష్‌మీడియం, రుచికరమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువులలో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లెల ఉదయశ్రీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మాతంగి ప్రభాకర్, దీనారాణి, వసంతరావు, ఉపేందర్, శేషగిరి, అన్వేష్, రవీందర్‌రెడ్డి, అశోక్‌కుమార్, జానీబేగం, మున్నీబేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

# 7వ రోజుకు గడప గడపకు కాంగ్రెస్

సూర్యాపేట టౌన్ ఆగస్టు 09 మనం న్యూస్: గడప గడపకు కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ కార్యక్రమం పట్టణంలోని 43వ వార్డులో కౌన్సిలర్ నామ అరుణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పాల్గొని మాట్లడారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నిర్లక్ష్యంతో 43వ వార్డును దత్తత తీ సుకుని అభివృద్ధి పరుస్తానని, చెప్పి మురికి కూపంగా మారిందని విమర్శించారు. కనీసం మురుగు కాలువలో పూడిక మట్టి తీసిన నాధుడు లేడన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల సిఎం కేసిఆర్ పాలనలో అర్హులందరికి రేషన్ కార్డులు లేవని, డబుల్ బెడ్ రూమ్‌లను ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలో ఉద్యోగాల భర్తీ జరిగేదని, కానీ సిఎం కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం ఒక డీఎస్సీ వేయలేదన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని హామి ఇచ్చి నేరవేర్చలేదని పేర్కొనలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఏడ్ల గంగా భవాని, నాయకులు పెద్దిరెడ్డి రాజా, శనగాని రాంబాబు, నామ ప్రవీణ్, రమేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.0



## రేషన్‌డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



గరిడేపల్లి, ఆగస్టు 9, మనంన్యూస్: మండల కేంద్రంలో మండల రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రేషన్ డీలర్స్ యొక్క 13 ప్రధాన సమస్యలు పరిష్కరించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్‌డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండు గుర్వయ్య, మండల పరిషత్ అధ్యక్షులు పెండెం సుజాత శ్రీనివాస్, హుజూర్‌నగర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ వీరయ్య, మండల నాయకులు శ్రీనివాస్, తిరపతమ్మ, నాగమణి, కిరణ్‌కుమార్, సైదులు, వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, శ్రీనివాస్, కాటయ్య, నాగేందర్, అమెన్, ఉపేందర్, అనిల్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బలగం ఫేం నటుడు కర్తానందంకు ఘనసన్మానం



హుజూర్‌నగర్, ఆగస్టు 9, మనంన్యూస్: గరిడేపల్లి మండలానికి చెందిన జబర్దస్త్, బలగం సినిమా ఫేం నటుడు గండమళ్ళ కర్తానందను బుధ వారం హుజూర్‌నగర్‌కు వచ్చిన సందర్భంగా స్థానిక ప్రజాభవన్‌లో స్పందన నాట్య కళామండలి, సప్తస్వర నాట్య కళామండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణబాబు, కంబాల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో శాలువ, పుజమాలతో ఘనంగ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రంగస్థల కళాకారుడిగా జబర్దస్త్ కమిడియన్‌గా, సీనిఆర్టిస్ట్‌గా తెలుగుప్రజల హృదాయాలను దోచుకున్న గొప్పనటుడు కర్తానందం అని ప్రతికళాకారుడు అతనని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గుర్రాల వెంకటేశ్వర్లు, అంక వీరయ్య, రెమిడాల విజయ్, రామినేని కృష్ణయ్య, కుక్కడపు సైదులు, శ్రీనివాస్, ఉల్లెందుల వెంకన్న, కళాకారులు పల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సన్మానం



తిరుమలగిరి, ఆగస్టు 09, మనం న్యూస్: మండలంలోని స్వాతంత్ర్య సమరయోధులు, కుటుంబాలను బాజాపా ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఆనాడు స్వాతంత్ర్యం కొసం పోరాడి కుటుంబాల నుండి వారి భార్యలు ఈరేంటి మల్లయ్య ఎలమంచమ్మ, యాదగిరి సక్కుబాయమ్మ, మహేశ్వరం వెంకటమ్మను శాలువాలతో సన్మానించారు. దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన వారు నేటి యువతరానికి ఆదర్శమని కొనియడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి రూరల్, పట్టణ అధ్యక్షులు బంగారురాజు, హన్మంతు, దీన్‌దయాళ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సుభాష్‌రెడ్డి, బాలకృష్ణ, సోమయ్య, మల్లేష్, శంబులింగం, చంద్రయ్య, నరేష్, పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

తిరుమలగిరి, ఆగస్టు 09., మనం న్యూస్: రేషన్ డీలర్ల కమీషన్ పెంపుకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో డీలర్స్ అసోసియేషన్ బుధవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ఉప్పలయ్య, సత్తయ్య, మంజుల, అండాళ్లు, తదితరులు పాల్గొన్నారు. సూర్యాపేట పట్టణంలోని 43వ వార్డులోని రేషన్ దుకాణం నందు డీలర్లకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిపి క్వింటాకు రూ. 140 కమీషన్ పెంచడం హర్షనీయమని, ఈ పెంచిన కమీషన్ సెప్టెంబర్ నుండి అమలు కానున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో రేషన్ డీలర్లంతా కలిసి బుధవారం సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చక్రహరి రాజు, మోయినొద్దిన్, వీరేందర్, రంగనాయకమ్మ, గాలి కృష్ణయ్య, నాగయ్య, సూజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సైని సన్మానించిన విద్యార్థి సంఘం



పెన్‌పహాడ్, ఆగస్టు 09, మనం న్యూస్: ఇటీవల మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న నర్సింగ్ వెంకన్న గౌడ్‌ను బుధవారం ఆర్‌విఎస్‌పి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు చామకూరి రవీందర్‌గౌడ్ ఉస్మానియ యూనివర్సిటీ జేఏసీ నాయకుడు గుండు లక్ష్మీనారాయణ, నెమ్మాది నరేష్, మల్లేష్,నాగేంద్ర చారి, శివలు శాలువాతో సత్కరించి శుభ కాంక్షలు తెలిపారు.

## టిపియుఎస్ ధర్నాను విజయవంతం చేయండి

సూర్యాపేట టౌన్, ఆగస్టు 09, మనం న్యూస్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో నేడు జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆసంఘం జిల్లాప్రధాన కార్యదర్శి యామ రమేష్, పర్వతం సంధ్యారాణిలు జిల్లాలోని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. బుధవారం ఆసంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాటాడుతూ. రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖలో దీర్ఘ కాలంగా అపరికృతంగా నున్న వి ద్యారంగ ఉపాధ్యా సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నాలో జిల్లా మండల పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న పంతుళ్లతోపాటు, కెజివిబి, మోడల్, గురుకుల, గిరిజన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆ ర్‌పిలు, ఎల్‌డిఐలు, ఎంఐఎస్ కోఆర్డీనేటర్లు, సర్వశిక్షణ అభియాన్ సి బ్బంది, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ సంఘం సభ్యులు హరి ప్రసాద్, బ్రహ్మచారి, పరంజ్యోతి, తిరుమలేష్, శ్రీనివాస్, దేవారాజ్, శ్రీనివాసరావు, సాయికుమార్, నాగిరెడ్డి, విజేందర్‌రెడ్డి, రజని, శ్రీదే వి, కళావతి, రేణుకా, సతీష్, ప్రభాకర్, లలితా, సువర్ణ, లక్ష్మి తదిత రులు పాల్గొన్నారు.

## ప్రజాయుద్దనౌక గద్దర్‌కు నివాళులు



హుజూర్‌నగర్, ఆగస్టు 9, మనంన్యూస్: ప్రఖ్యాత విప్లవోద్యమ గాయకుడు ప్రజాయుద్ధనౌక గద్దర్ అకాల మరణం ప్రజాఉద్యమాలకు తీరనలి లోటుని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మహనీయుడు వాగ్గేకారుడు ప్రజల గొంతుక విప్లవోద్యమ నాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా సభ్యులు యల్లావుల రమేష్, దొంతగాని సత్యానారాయణ, పట్టన కార్యవర్గసభ్యులు సోమగాని కృష్ణ, పశ్య వెంకట్‌రెడ్డి, గుండెబోయిన వెంకన్న, గూడెపు మంగయ్య, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకం దరఖాస్తులు స్వీరణ

తుంగతుర్తి, ఆగస్టు 09, మనం న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గృహ లక్ష్మీ పథకానికి నేటి నుండి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు డిటి హరిచ్చంద్ర ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ గ్రామాల, మండల ప్రజలు ప్రభుత్వం సూచించిన గడువులోగా ధరఖాస్తులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో అందజేయాలని దీనికి సంబంధించి నాలుగు కౌంటర్‌లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలి

- జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు ఆది శ్రీనివాస్



వేములవాడ టౌన్, ఆగస్ట్ 9, (మనం న్యూస్) ప్రజా వ్యతిరేఖ పాలన సాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ది చెప్పాలని జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని 27వ వార్డు భగవంతనగర్‌ను జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు అది శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వార్డు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు 500 సిలిండర్, యువకులకు నిరుద్యోగ వృద్ధి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మహిళలకు, వృద్ధులకు, వితంతువులకు 4016 రూపాయలు ఇస్తామని, రైతులకు అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని అన్నారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ కూరగాయల కొమురయ్య కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, మండే రాజు, వస్తది కృష్ణ మరియు వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

## సైబర్ మోసాలకు పాల్పడుతున్న నిందితుల అరెస్ట్

వేములవాడ టౌన్, ఆగస్టు 9, (మనం న్యూస్): కంప్యూటర్ పరిజ్ఞానంతో సామాజిక మాద్యమాల్లో మోసాలకు పాల్పడుతున్న రాజస్థాన్‌కు చెందిన సైబర్ నిందితులు రాంరేష్ కుమార్, లోకేష్ కుమార్‌లను పట్టుకొని, రిమాండ్ తరలించినట్లు వేములవాడ డీఎస్పి నాగేంద్ర చారి పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిండితుల వివరాలను వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం రాజస్థాన్ రాష్ట్రంలోని సవాయి జిల్లాకు చెందిన రాంరేష్ కుమార్ అనే వ్యక్తి బిఎ కంప్యూటర్స్ వరకు చదువుకొని, ఆన్లైన్ ద్వారా అమాయక ప్రజలను ఏ విధంగా మోసం చేసి డబ్బులు సంపాదించలో నేర్చుకున్నాడని పేర్కొన్నారు. అలా మోసం చేసిన వచ్చిన డబ్బులతో విలాసవంతమైన జీవితాన్ని గడపాలనుకొని, తనకున్న కంప్యూటర్ పరిజ్ఞానంతో చాలా మందికి ఆన్లైన్ మోసల గురించి నేర్పించదన్నారు. వారు మోసం చేసి సంపాదించిన డబ్బులలో రాంరేష్ కు కొంత ఇచ్చేవారని పేర్కొన్నారు. కాగా అదే గ్రామానికి చెందిన లోకేశ్ కుమార్ మీనా అనే వ్యక్తికి ఆన్‌లైన్‌లో మోసం చేసి డబ్బులు సంపాదించడంలో నేర్పించడం జరిగిందిని, లోకేశ్ కుమార్ మీనా టెలిగ్రాం ద్వారా బిట్ కాయిన్ లో డబ్బులు పెడితే అవి రెట్టింపు అవుతాయని చాలా మందికి పంపగా, అనుకున్న విధంగానే చాలా మంది నుండి డబ్బులు వచ్చేవి అన్నారు. ఈ క్రమంలో వేములవాడ పట్టణం బాలానగర్ చెందిన మిశ్రా సచిన్ అనే వ్యక్తికి గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్‌లో ద్వారా బిట్ కాయిన్‌లో డబ్బులు పెడితే అవి రెట్టింపు అవుతాయని 63760 12977 ,93912 64084 ద్వారా మెసేజ్ పంపి, మిశ్రాని నమ్మించారన్నారు. మిశ్రా అట్టి విషయాన్ని నమ్మి లక్షా183 రూపాయలను భారత్ పే ద్వారా పంపడం జరిగిందని, దీంతో డబ్బులు రెట్టింపు కాకపోగా, అతని డబ్బులు తిరిగి రాలేవన్నారు. వెంటనే మిశ్రా సైబర్ నిందుతుల చేతిలో మోసపోయినని గ్రహించి, సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేసి, వేములవాడ పోలీస్ స్టేషన్ ధరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దర్యాప్తులో బాగంగా జిల్లా సైబర్ టీమ్ ఆర్ఐ ఎస్ జునైద్ ఆధ్వర్యంలో టీమ్ ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతికత ఆధారంగా నిందుతులు రాజస్తాన్ రాష్టం, సవై మదోపుర్ జిల్లా రామిడి గ్రామాకి చెందిన వారిగా గుర్తించి, సైబర్ ఆర్ ఎస్ఐ జునైద్ ఆధ్వర్యంలో రాజస్తాన్ వెళ్ళి, సవై గ్రామంలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. అందులో ఒక వ్యక్తి మైనర్ అయినందున అక్కడే కోర్ట్ నందు హాజరు పర్చడం జరిగిందన్నారు. మరొక నిందితుడు అయిన రాంరెస్ కుమార్ వేములవాడ పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి, విచారణ చేసి, వారి నుండి 7-మొబైల్ ఫోన్ లు, 2 సిమ్ కారడ్స్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ సూచించారు. లోన్ యాప్, లాటరి, పార్ట్ టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేరుతో సైబర్ మోసాలు, మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉందాలన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే ఎన్సీఆర్పి పోర్టల్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తక్షణమే కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారన్నారు. ఈ సమావేశంలో వేములవాడ టౌన్ సిఐ కరుణాకర్, ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ గోపాల్ పాల్గొన్నారు.

## విద్యుత్ శక్తిని ఆదా చేయడంలో భాగస్వామ్యం కావాలి

- నేషనల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఎల్ఈడి బల్బుల పంపిణీ
- ఎంపీపీ గజ్జల సాయిలు





మిరుదొడ్డి, ఆగస్టు 09, మనం న్యూస్ః విద్యుత్ శక్తిని ఆదా చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపిపి గజ్జల సాయిలు సూచించారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నేషనల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఎల్ఈడి బల్బుల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ బల్బుతో పోలిస్తే ఎల్ఈడి బల్బు వాడడం ద్వారా 88 శాతం శక్తిని ఆదా చేస్తుందన్నారు. ఎల్ఈడి బల్బును ఇండ్లలో ఉపయోగించడం ద్వారా కాంతి ఎక్కువగా రావడంతోపాటు కరెంటు బిల్లు తక్కువగా వస్తుందన్నారు. విద్యార్థుల ద్వారా ఎల్ఈడి బల్బులపై ప్రచారం చేయడం ద్వారా సత్ఫలితాలు వస్తాయనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు నేషనల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా ఎల్ఈడి బల్బులను అందజేశారు. ప్రతి విద్యార్థి ఎల్ఈడి బల్బులపై తల్లిదండ్రులతోపాటు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి విద్యుత్ ఆదా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, సర్పంచ్ రాములు, ఎంపిటిసిలు నర్సింలు, తెరాస నాయకులు సూకూరి లింగం, మల్లయ్య, విద్యా సాగర్‌తో పాటు, నేషనల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా క్రీడారంగాభివృద్ధిపై 'దేబబ్రత' ముద్ర

- చెరువును స్టేడియంగా మార్చిన ఘనుడు
- ఆయన మృతికి సంతాపం వెలిబుచ్చిన క్రీడాసంఘాల బాధ్యులు



కరీంనగర్, ఆగస్టు 9, (మనం న్యూస్): దివంగత కరీంనగర్ జిల్లా మాజీ కలెక్టర్ దేబబ్రతకంఠకు క్రీడలు, క్రీడాకారులన్నా ప్రత్యేకమైన అభిమానం ఉండేది. 1998 నుండి 2001 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కలెక్టర్‌గా తనదైన శైలిలో పాలనను కొనసాగిస్తూ ప్రత్యేక ముద్రను పొందారు. దేబబ్రత కంఠ ఆకస్మిక మరణంతో జిల్లా క్రీడా రంగం బాధ్యులు ఆయన జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఆయన మృతిపట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, నాగిరెడ్డి సిద్ధారెడ్డి, మహ్మద్ కరీం, గన్ను విజయభాస్కరరెడ్డిలు తమ సంతాపం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లా క్రీడా రంగాభివృద్ధి గురించి ఆయన చేసిన కృషిని తలుచుకున్నారు. అన్ని శాఖలతో పాటు క్రీడారంగాభివృద్ధిపై ఆయన ప్రత్యేక చొరవ తీసుకు న్నారు. నాటి కరీంనగర్ జిల్లా క్రీడలభివృద్ధి అధికారి ముక్కాముల సుబ్బా రావు విజ్ఞప్తి, శాట్స్ రిటైర్డ్ ఎడి నాగిరెడ్డి, సిద్ధారెడ్డిల ప్రణాళికల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రధానంగా అప్పటి వరకు చెరువులా ఉన్న అంబేద్కర్ స్టేడియం భూమి, చుట్టు పక్కన ఉన్న ప్రైవేట్ వ్యక్తులతో ఆక్రమణకు గురైంది. ఈ తరుణంలో వాస్తవంగా స్టేడియానికి కేటాయించబడిన భూమి వివరాలను సంబంధిత రెవెన్యూ అధికారులతో సర్వే చేయించారు. నాటి డిఐజి వివేక్ దూబే చొరవతో ఎన్టీపీసీ సహకారంతో 24 ఎకరాల్లో పెద్ద ఎత్తున మట్టిని నింపించి సమాంతర పరిచారు. దేబబ్రత కంఠ ప్రత్యేక చొరవతో స్టేడియం లో దాదాపు 5 ఫీట్లు లోతుతో అథ్లెటిక్స్ ట్రాక్, బాస్కెట్ బాల్ కోర్టులు నిర్మించారు. పర్యవసనంగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కరీంనగర్ కు 2000లో అథ్లెటిక్స్, సైక్లింగ్ అకాడమీ కేటాయించింది. సైక్లింగ్ వెలోడ్రమ్ నిర్మాణ కోసమై మానేర్ డ్యాం చెంతన 10 ఎకరాల భూమిని కేటాయించారు. నేడు ఈ స్థలంలో ప్రాంతీయ క్రీడా పాఠశాల కొనసాగుతోంది. అంబేద్కర్ స్టేడియం చుట్టూ నాలుగు ప్రధాన గేట్లను ఏర్పాటు చేస్తూ, చుట్టూ ప్రహరీ గోడను నిర్మింప చేశారు. స్టేడియం ప్రధాన ద్వారంను దార్శనికతతో రెడ్ స్టోన్ తో ప్రత్యేక హంగులను అదేవిధంగా ఫౌంటెన్ నిర్మాణాన్ని స్వయంగా కలెక్టర్ అక్కడే అర్ధరాత్రి వరకు కూర్చొని నిర్మాణ పనులు పర్యవేక్షించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. ఆయన చొరవతోనే ఎంపీ నిధులతో స్టేడియంలో గ్యాలరీలు నిర్మించడం విశేషం. ఆయన హయాంలోనే జగిత్యాల, హుజురాబాద్ మినీ స్టేడియాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ, నిధులను విడుదల చేయించారు. 1998లో రామగుండం ఎన్టీపీసీలో జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ మరియు హాకీ పోటీలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. 1998 అక్టోబర్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడల్లో భాగంగా హాకీ, రెజ్లింగ్, కబడ్డీ క్రీడలను హుజురాబాద్ హై స్కూల్లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా నిధులను విడుదల చేయనప్పటికీ కలెక్టర్ అందుబాటులో తన వద్ద ఉన్న నిధులతో విజయవంతంగా ఈ పోటీలను నిర్వహించి సర్వత్ర మన్ననలు పొందారు. ఈ పోటీల నిర్వహణ సందర్భంగా హుజురాబాద్‌లో ప్రధాన రహదారులను యుద్ధ ప్రాతిపదికన నిర్మించడంతోపాటు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. పలు క్రీడల నిర్వహణ సందర్భంగా అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులను ఆయన భాగస్వామ్యం చేశారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



మెట్ పల్లి, ఆగస్టు 9, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు 50 శాతం కమిషన్ పెంచడాన్ని హర్షిస్తూ బుధవారం పట్టణంలోని చౌక ధరల దుకాణాల నిర్వాహకుల అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నిర్మల మహేశ్వర్ మాట్లాడుతూ తమ కష్టాలను అర్థం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం కమిషన్ పెంచి డీలర్ల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కోటా శంకర్, పొట్ట రాజేశ్వర్, ముల్కల కిషన్, అజార్, విజయలక్ష్మి, దేవేందర్, బత్తుల నరేష్, కైలాసపతి, లక్ష్మి, శంకర్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జాదవ్ బబ్బులు మృతిపై సమగ్ర విచారణ నిర్వహించాలి

- ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి డిమాండ్




కరీంనగర్, ఆగస్టు 9, (మనం న్యూస్): బాసర ట్రిబుల్ ఐటీ లో మొదటి సంవత్సరం విద్యార్థి జాదవ్ బబ్లు మృతిపై సమగ్ర విచారణ జరపాలని ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. నగరంలో ని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో ఏఐఎస్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ బాసర ట్రిబుల్ ఐటీ విద్యాసంస్థలలో జరుగుతున్న వరుస ఆత్మహత్యలపై తక్షణమే ప్రభుత్వం విచారణ చేపట్టి కారకులపై కఠిన చర్యలకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యాశాఖ పర్యవేక్షణ తీవ్రంగా లోపించిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. గత సంవత్సర కాలంగా వరుస ఆత్మహత్యలు చేసుకుంటున్నా దీనిపై ముఖ్యమంత్రి కెసిఆర్ ఏమాత్రం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు .రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మీద పూర్తిస్థాయిలో ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. తక్షణమే బాసర ట్రిపుల్ ఐటీ లో జరుగుతున్న వరుస ఘటనలపై విచారణ కమిటీ ఏర్పాటు చేసి నిజా నిజాలను నెగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు ఏఐఎస్బి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మిద్దె సంతోష్

తొగుట, ఆగస్టు 09, మనం న్యూస్: తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మిద్ద సంతోష్‌ను ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి తెలిపారు. దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రోజున గ్రామ కమిటీని నియమించారు. అధ్యక్షులుగా మిద్దె సంతోష్, ఉపాధ్యక్షులుగా బాలకృష్ణ, బాలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా జంగపల్లి స్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా బదనకంటి నరేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహ్మద్ షఫీ, కిసాన్ సెల్ అధ్యక్షులుగా శివలింగం, సోషల్ మీడియా అధ్యక్షులుగా బెజ్జరమైన ప్రవీణ్; యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బెజ్జరమైన కృష్ణ, బూత్ అధ్యక్షులుగా రాములు, బొగ్గుల నరేందర్‌లకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంతోపాటు మండలంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఇందుకు అవకాశం ఇచ్చిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల అధ్యక్షులు అక్కం స్వామి, జిల్లా నాయకులు గాంధారి నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## అందుబాటులో జాతీయ జెండాలు

- పోస్ట్ మాస్టర్ ఇందారపు శ్రీనివాస్

సిర్పూర్(టి), ఆగస్టు 9, (మనం న్యూస్): మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీసులో జెండాలు లభించునని పోస్ట్ మాస్టర్ ఇందారపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీన స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జరుపుకునే జెండా వేడుకలకు జాతీయ జెండాలు సిర్పూర్ పోస్ట్ ఆఫీసులో అందుబాటులో ఉంటాయని తెలిపారు. కావల్సిన వారు పోస్ట్ ఆఫీసులో సంప్రదించాలని కోరారు.

## బీజేపీ ఆద్వర్యంలో మేరా మిట్టి-మేరా దేశ్ కార్యక్రమం



వేములవాడ టౌన్, ఆగస్టు 9, (మనం న్యూస్): బిజెపి వేములవాడ పట్టణంలో బుధవారంమేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని బిజెపి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమరయోధులు, ప్రజల కోసంప్రాణాలు అర్పించిన తెలంగాణ అమరవీరులకు మహాకాళి చౌరస్తాలో గల అమరవీరుల స్తూపానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, నాయకులు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, రామ తీర్థపు హరీష్, గడ్డమీది శ్రీనివాస్, జక్కుల తిరుపతి, సుదర్శన్ యాదవ్,బుర్ర శేఖర్, మనోజ్, వివేక్‌రెడ్డి, రేగుల రాజ్ కుమార్, గజ్జెల రమేశ్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలను పర్మినెంటు చేయాలి

- టిఎన్జీవోల నాయకులకు బాలల పరిరక్షణ యూనిట్ కాంట్రాక్టు ఉద్యోగుల వినతి



కరీంనగర్, ఆగస్టు 9 (మనం న్యూస్): తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసేలా కృషి చేయాలని కోరుతూ జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ కాంట్రాక్టు ఉద్యోగులు బుశారం టిఎన్జీవోల అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డి వెనువెంటనే రాష్ట్ర కార్యవర్గానికి నివేదిస్తూ ఉద్యోగుల పేస్కేలు, రెగ్యులరైజేషన్ తదితర డిమాండ్ల పై వెంటనే సిపార్సు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్జీవోల సంఘం కార్యదర్శి లక్ష్మణరావు, గౌరవా ధ్యక్షులు రాగి శ్రీనివాస్, పట్టణాధ్యక్షులు హర్మిందర్ సింగ్, కార్యవర్గ సభ్యులు డి.రాధిక, నాయకులు కె.క్రిష్టోఫర్, యం. కవితాదేవి, డిసిపియు యూనియన్ నాయకులు రాజు, రాజ్ కుమార్, రమేష్, స్వప్న, పురుషోత్తం , తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును సన్మానించిన ఆర్టీసీ నాయకులు



సిద్దిపేట, ఆగస్టు 09, మనం న్యూస్ ప్రతినిధి: ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన సందర్భంగా ఆర్టీసిలోని అన్ని యూనియన్‌ల పక్షాన మంత్రి హరీష్‌రావును బుధవారం ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఎండి. మౌలానా, ఆర్టీసీ కో ఆపరేటివ్ సొసైటీ బోర్డు సభ్యులు రవిందర్ గౌడ్, టిఎంయు రాష్ట్ర కమిటీ సభ్యులు దామోదర్, మల్లేశం, కె.ఎం. రెడ్డి, ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి ఎం. రాజయ్య, బిఎంఎస్ కార్యర్శి రాజయ్య, ఎన్. బాలకిషన్‌లు హాజరై మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా వీలైనంత త్వరదా సిద్దిపేట జిల్లాలోని అన్ని డిపోల ఉద్యోగస్తులతో త్వరలోనే బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని, దానికి మంత్రి హరీష్‌రావు హాజరవుతారని వారు తెలిపారు. ఈ సన్మాన సభకు సిద్దిపేట, ప్రజ్ఞాపూర్, దుబ్బాక నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి వేగవంతంగా ఉండాలి

- మహబూబాబాద్, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష



మహబూబాబాద్, ఆగస్టు 9, (మనం ప్రతినిధి): మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ఎస్‌డిఎఫ్ నిధులతో చేపడుతున్న పనులు వేగవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మహబూబాబాద్, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి పనులను కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ పరిధిలో డ్రైన్స్ ఆఫీస్ బిల్డింగ్ ఎలక్ట్రికల్ పనులు హైమాస్లైట్స్ ఏర్పాటు త్వరితగతిన చేపట్టాలన్నారు. పైపులైన్ల కోసం సుమారు కోటి దాకా నిధులు అవసరమన్నారు. బుడగ జంగాల వారికి షెడ్యూల్ కులాల వారికి సుమారు రెండు కోట్లతో రెండు కమ్యూనిటీ భవనాలను నిర్మించాలన్నారు. ప్రజల కోరిక మేరకు ధోబీ ఘాటు స్థలాన్ని మార్చినట్లు తెలిపారు. మార్చిన చోట త్వరితగతిన పనులు ప్రారంభించాలన్నారు. తాగు నీటి కోసం కోటి రూపాయలు కేటాయించాలన్నారు. మహబూబాబాద్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కింద స్విమ్మింగ్ పూల్ ఇండోర్ స్టేడియం ట్రాక్ వంటి పనులను చేపట్టాలన్నారు. ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ కార్యాలయాన్ని కూల్చివేయడం జరుగుతుందని ఆ స్థానంలో కళాభారతి ఆడిటోరియం నిర్మించడం జరుగుతుందని తొలగించిన తహశీల్దార్ కార్యాలయాన్ని కూడా కోటి రూపాయలతో నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రతి వార్డులో 50 లక్షల తో 36 వార్డులకు గాను పద్దెనిమిది కోట్లు ఖర్చు చేస్తామన్నారు. సిసి రోడ్స్ డ్రైన్స్ కమ్యూనిటీ హాల్ బతుకమ్మ ఘాట్ వంటి నిర్మాణాలు చేపడతామన్నారు. 50 లక్షలతో అంబేద్కర్ భవన్ నిర్మించడం జరుగుతుందన్నారు. ఐదు కోట్లతో పట్టణంలో మూడు పెద్ద రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఒకటి సబ్ రిజిస్టర్ ఆఫీస్ నుండి తాళ్ల పూసపల్లి వరకు, మరొకటి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బాబు నాయక్ తండా మీదుగా పత్తిపాక వరకు, రెండు కోట్లతో కంబాల చెరువు ట్యాంక్బండ్ అభివృద్ధి పనులు ,నిజాం చెరువు బంధం చెరువు నుండి బయటకు వెళ్లే అలుగు నీటి పనులకు ఫుట్ పాత్ పనులకు ఒక కోటి రూపాయలతో మేజర్ పార్క్ పట్టణంలోని నడిబొడ్డున నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్లో సి బ్లాక్ ను అభివృద్ధి చేయుటకు 70 లక్షలు వైకుంఠధామంలో ఇంటర్నల్ రోడ్ల కోసం వరద నీరు తరలింపు కొరకు కాలువల నిర్మాణం వీధిలైట్ల ఏర్పాటుకు ల్యాడర్ వెహికల్, డి ఆర్ సి సెంటర్ సగ్రిగేషన్ నిర్మాణ పనులు అవసరమైన పనులకు ఆటోలు చెత్త బుట్టల నుండి చెత్తను వాహనాల్లో వేసే యంత్ర నిర్మాణం డోజర్ వంటి కొనుగోళ్లకు నిధులు వెచ్చించి త్వరగతిన మున్సిపాలిటీని అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ రంజిత్ కుమార్ మహబూబాబాద్ తాసిల్దార్ ఇమ్మానియేల్ తొర్రూరు మహబూబాద్ మున్సిపాలిటీ కమిషనర్లు సరస్వతి, ప్రసన్న రాణి ఇంజనీరింగ్ అధికారులు తొర్రూర్ మున్సిపాలిటీ డి ఈ నవీన్, ఏ ఈ రంజిత్ కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల టెండర్ల దరఖాస్తుల స్వీకరణ

- పరిశీలించిన కలెక్టర్



మహబూబాబాద్, ఆగస్టు 9, (మనం ప్రతినిధి): మద్యం షాపులను కేటాయించేందుకు చేపడుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శశాంక బుధవారం సందర్శించి పరిశీలించారు. ఐడిఓసి లోని మొదటి అంతస్తులో మహబూబాబాద్, తొర్రూరు, గూడూరు లకు కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు డిఆర్డిఓ సన్యాసయ్య, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎర్రయ్య, బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి నరసింహ స్వామి లతో కలిసి ధరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు కిరణ్ కుమార్ దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కౌంటర్ల తీరును కేటాయించిన సిబ్బంది విధులను హెల్ప్ డెస్క్ ఏర్పాట్లను కలెక్టర్కు వివరించారు.తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు స్వీకరణలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ధ్రువీకరణ పత్రాలను పరిశీలన చేయిస్తూ దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు ద్వితీయ మహాసభను విజయవంతం చేయండి

- జిల్లా కమిటీ సభ్యులు షేక్ భూడాన్



గార్ల, ఆగస్టు 09, (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 13న జరిగే ద్వితీయ మహాసభను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బుడన్ కోరారు. గార్ల మండల కేంద్రంలోని వర్తకసంఘం భవనంలో బుధవారం రావూరి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల ఐజేయు సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డయుడబ్ల్యూజె (ఐజెయు) మహాసభలలో విలేకరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇల్లు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు అందించాలని, హెల్త్ కార్డులపై మెరుగైన వైద్యం, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని, విలేకరులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, జర్నలిస్టు లకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తోడేటి రాము, రావూరి ప్రశాంత్, నెలం శ్రీనివాస్, రూపన్ శంకర్, తోడేటి రాము, కందునూరి ఈశ్వరలింగం, వజ్రం నాగేశ్వరరావు, మహమ్మద్ జాన్ ఖాన్, పగడల రామారావు, కునమల కృష్ణ, దువ్వా సతీష్, మాధ శ్రీకాంత్,తేజావాత్ తరు ణ్, కిషన్ నాయక్, తదితరులు మండలంలోని విలేకరులు పాల్గొనడం జరిగింది.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



ఆర్మూర్ రూరల్, ఆగస్టు 9, (మనం న్యూస్): ఆర్మూర్ మండలం పెర్కిట్ మహిళా ప్రాంగణంలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తోన్న ఆకుల రాజు (30) బుధవారం అనుమా నాస్పద స్థితిలో మృతి చెందారు. తెలంగాణ ఫంక్షన్ హాల్ వెనుక వైపున్న మామిడి తోటలోని గుడిసెలో అనుమానాస్పద స్థితిలో పడి చనిపోయి క నిపించాడు. మృతుని భార్య ఆకుల లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బాల్కొండ ఎస్సై గోపి తెలిపారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు



గార్ల, ఆగస్టు 9, (మనం న్యూస్): గార్ల మండల కేంద్రంలో ఆరాధ్య దైవాలుగా వెలసిన దండు ముత్యాలమ్మ ఊరు ముత్యాలమ్మ బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అధిక శ్రావణమాసం అసలేరు కార్తెలో భక్తుల కొంగుబంగారాలుగా విరాజిల్లుతున్న దండు ముత్యాలమ్మ ఊరు ముత్యాలమ్మ దేవాలయాలలో కుమ్మరి సంఘం గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బోనాల వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు బోనాల ఉత్సవాలలో భాగంగా తొలుత మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ ఉప సర్పంచ్ ఉమామహేశ్వరరావు లు హాజరై గౌడ సంఘం కుమ్మరి సంఘం కుల పెద్దల తో కలిసి ఊరేగింపుగా గ్రామంలోని గడి మైసమ్మ గణాచారి బుచ్చమ్మ శీతల పరమేశ్వరి బొడ్రాయి నాభిశిల గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించి నైవేద్యాన్ని నివేదించి మొక్కలు చెల్లించారు ఉదయం నుండి అమ్మవార్లకు బోనాలు సమర్పించేందుకు దేవాలయానికి మహిళలు భక్తులు బారులు తీరడంతో దేవాలయం ప్రాంగణం మొత్తం సందడి నెలకొంది కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా అనవాయతిగా ముత్యాలమ్మ తల్లులకు సమర్పించే తొలి ఊరు బోనం కుమ్మరి కులస్తులు ఎత్తుకొని డీజే డప్పుచప్పుళ్ల నడుమ భక్తి పారవశ్యంలో శివసత్తుల పూనకాలు నృత్యాలతో ఉత్సవంగా పట్టణ పురవీధుల గుండా పెద్ద ఎత్తున మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ముత్యాలమ్మ దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి పసుపు కుంకుమ చీర సారెతో పాటుగా నైవేద్యాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించారు వర్షాకాలంలో సంభవించే వ్యాధులు ప్రబలకుండా పట్టణ ప్రజలను సుఖశాంతులతో వెలుగొందాలని అమ్మవారిని సర్పంచ్ బన్సీలాల్ అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి కుమ్మరి కులస్తులు రవీందర్ నాగేశ్వరరావు రవి మల్లయ్య కుమారస్వామి హరి మల్లేష్ గౌడ కులస్తులు బూడిద అరుణ్ గౌడ్ ఈశ్వర్ లింగం ఉమామహేశ్వరరావు శ్రీనివాస్ తాళ్ల పెళ్లి కృష్ణ తోడేటి శ్రీనివాస్ మండ రవి కోల కుమార్ తోడేటి విజయ రాముడు కత్తి సత్యం రాము సతీష్ మహేష్ రాజేష్ భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేయాలి

- మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా




మహబూబాబాద్, ఆగస్టు 9 (మనం న్యూస్) : సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో మూడు నెలల నుండి వీధి దీపాలు వెలుగక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పట్టణం జిల్లా హెడ్ క్వార్టర్ ఇక్కడ అధికార పార్టీ మినిస్టర్, ఎంపీ, ఎమ్మెల్యే పట్టణంలో ఉంటారు, అయినా వీధి దీపాలు పెట్టించడంలో ఫెయిలయ్యారని విమర్శించారు. మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు వీధిదీపాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కాలంలో ఉబ్బరతోటి విష పురుగులు పాములు తేళ్లు బయటికి వస్తాయి అవుట్ కట్స్ కాలనీల్లో పేదలు పని చేసుకుని ఇంటికి వెళ్లాలంటే వీధి దీపాలు లేక చీకటిగా ఉండడం వలన విషపురుగులు పాముల తేల్ల ప్రమాదానికి గురి అయితామోనని భయాందోళన చెందుతున్నారని అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ 36 వార్డులకు సుమారు 2000 వెయిల విధి దీపాలు అసవరమున్నదని, వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కమిషనర్ ప్రసన్న రాణి, ఉపేందర్ పాల్గొని వెంటనే సంబంధించిన అధికారులకు విధి దీపాలు వేర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేశారు. సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు...అదేవిధంగా మిషన్ భగీరథ నీరు నాలుగైదు రోజులకు ఒకసారి ఇస్తున్నారని, నీళ్ల సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, 40 సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులైనుకు మిషన్ భగీరథ పైప్లైన్ కలపడం వలన ప్రెషర్ కు పైపులు పగిలి వృధాగా నీళ్లు రోడ్డుమీద పోతున్నాయని తెలిపారు. వెంటనే కొత్త పైపులైను వేసి రోజు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. లేని వెడల ప్రజలను సమీకరించి మున్సిపాలిటీని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్ట శ్రీనివాస్. తజ్జు. రాము శాఖ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

- తెలంగాణ రాష్ట్ర ఆదివాసి చైర్మన్ డాక్టర్. బెల్లయ్య నాయక్



మహబూబాబాద్, ఆగస్టు 08 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 8 క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా స్థానిక నర్సంపేట బైపాస్ సెంటర్లో జాతీయ జెండాను బెల్లయ్య నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం, బ్రిటిషు పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో 1942 ఆగస్టు 8 న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో ప్రారంభించిన ఉద్యమం అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ భారతదేశం నుండి క్రమబద్ధమైన బ్రిటిషు ఉపసంహారణ కోరుతూ భారీ నిరసనను ప్రారంభించిందన్నారు. యుద్ధంలో మునిగి ఉన్నప్పటికీ, దీనిపై చర్య తీసుకోవడానికి బ్రిటిషు ప్రభుత్వం సిద్ధంగానే ఉందిగాని గాంధీ ప్రసంగించిన గంటల్లోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్నీ విచారణనేది లేకుండా జైల్లో వేసిందన్నారు. వీళ్ళలో చాలా మంది యుద్ధం ముగిసేదాకా జైలులోనే, ప్రజలతో సంబంధం లేకుండా గడిపారన్నారు. ఆల్ ఇండియా ముస్లిం లీగ్, రాచరిక సంస్థానాలు, ఇండియన్ ఇంపీరియల్ పోలీస్, బ్రిటిషు ఇండియన్ ఆర్మీ, హిందూ మహాసభ, ఇండియన్ సివిల్ సర్వీస్, వైస్రాయ్ కౌన్సిల్ ఇందులో ఎక్కువ మంది భారతీయులు ఉన్నారన్నారు. బ్రిటిషు వారికి మద్దతుగా నిలిచారాన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ పట్టణ అధ్యక్షులు ముల్లంగి ప్రతాప్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు జన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్గుగులోతు వెంకట్ నాయక్, ఎస్టి సెల్ పట్టణ అధ్యక్షులు శంకర్ నాయక్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు యాకుబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, యుగేందర్ రెడ్డి, బడేటి కర్ణాకర్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు చిన్నసీతారాములు,మహేష్ నాయక్,నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ డిపో సిబ్బందికి అవార్డులు

తొర్రూర్, ఆగస్టు09 (మనం న్యూస్): తొర్రూర్ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురికి ప్రగతి చక్ర అవార్డులను బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో అవార్డులను రీజినల్ మేనేజర్ శ్రీలత అందించారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన ఎంకే స్వామి డి త్యాగరాజు యూ మమత శాలు వాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది వృత్తిరీత్యా అంకితభావంతో పనిచే యడంతో పాటు బాధ్యతాయుతంగా బాధ్యతాయు తంగా పనిచేయాలని పేర్కొన్నారు. అనంతరం అవార్డులు పొందిన వారు మాట్లాడుతూ అందరి సహకార సమన్వయంతో పని చేయడంతోనే అవార్డులు రావడం జరిగిందని అన్నారు. అవార్డులు రావడంతో మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం కృపాకర్ రెడ్డి, డిపోమే నేజర్ పరిమళ తదితరులు ఉన్నారు.



## కోమన్‌పల్లి గ్రామంలో రెండు కులాలను బహిష్కరించిన విడిసి



ఆర్మూర్, అక్టోబర్ 9, (మనం న్యూస్): ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి గ్రామానికి చెందిన గొల్ల కురుమ, నాయక పోడు కుటుంబాలను గ్రామ విడిసి సాంఘిక కుల బహిష్కరణ చేయడంతో అవస్థలకు గురవుతున్నారు. బాధిత కుల సంఘాల కుటుంబాలు తెలిపిన వివరాల ప్రకారం.. కోమన్ పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రక్కన సుబ్బిర్యాల్ గ్రామానికి చెందిన ఎమ్ ఎన్ గంగారెడ్డికి సుమారు 8 ఎ కరాల 23 గుంటల స్థలం ఉంది కాగా కెనాల్ పక్కన నుండి మరో 30 గుంటల స్థలం కూడా అతనికి సంబంధించినదే. 20 సంవత్స రాల క్రితమే కొనుగోలు చేసిన భూమిని ఆ వ్యక్తి ఇటీవల 30 గుంటల స్థలానికి రెవెన్యూ సర్వే చేపట్టి పంచనామా చేస్తే సంబంధిత భూమికి పంచులుగా కోమన్‌పల్లి గ్రామానికి చెందిన గుజ్జ అశోక్ యాదవ్, నిమ్మ పోషెట్టి (నాయక పొడు) సంతకాలను పెట్టారు. వీరిద్దరే కాకుండా సుబ్బిర్యాల్ గ్రామస్తులు ఎనిమిది మంది కూడా పంచులుగా సంతకాలు పెట్టారు. కోమన్ పల్లి గ్రామస్తులు ఇద్దరు సంతకాలు పెట్టడం వల్లే 30 గుంటల స్థలం గంగారెడ్డికి దక్కిందని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఇరువురిపై ఆరోపణలు చేశారు.రెండు రోజుల పాటు సమయం కావాలని బాధితులు అడిగిన అవేమీ పట్టించుకోకుండా లక్ష ఆరువేల రూపాయలు ఖర్చయిందని చెప్పి డబ్బులు ఇరువురు చెల్లించాలని హుకుం జారీ చేశారు. ఆర్మూర్ తాసిల్దార్, ఆర్ ఐ, ఏడి అధికారులు చెప్పారని,పంచులుగా సంతకం పెట్టినందుకే జరిమానా విధిస్తున్నట్లు చెప్పారు. జరిమానాగా విధించిన డబ్బులు చెల్లించాలని విడిసి డిమాండ్ చేశారు. ఈ నెల 7వ తేదీన సంబంధిత విషయమై ఆర్మూర్ సీఐకి ఫిర్యాదు చేయగా 8వ తేదీన సీఐ వచ్చి ఇరు వర్గాలతో చర్చలు జరిపించి వెళ్లారు. గ్రామ విడీసీని కాదని పోలీసులను ఎందుకు పిలిపించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అదే రోజు నుండి గొల్ల కురుమ 28 కుటుంబాలు, నాయకపోడు 22 కుటుంబాలను సాంఘిక కుల బహిష్కరణ చేశారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కుల సంఘాల కుటుంబాలను సాంఘిక బహిష్కరణకు గురి చేస్తూ నిత్యవసర సరుకులు, హోటల్లో టీ టిఫిన్, ఫిల్టర్ వాటర్, డిష్ టీవీ కనెక్షన్, ఆర్ఎంపి వైద్యుడి సేవలు, బీడీ కార్మికులకు ఆకులు, బీడీలను తీసుకోవడం లేదని వారు వాపోయా రు. చివరకు బర్రెలు, గొర్రెలను కూడా మందలో కలువనియడం లేదని చెప్పారు. రెండు కుల సంఘాల కుటుంబాలను దుర్భషలాడు తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సర్వేకి పంచులుగా ఉండి సంతకాలు పెట్టడమే మా తప్ప అంటూ ప్రశ్నించారు.రెండు కుల సంఘాల సమస్యను పరిష్కరించి సంబంధిత అధికారులు, పోలీసులు సరైన న్యాయం చేయాలని వారు తెలిపారు.

## ప్రతి గ్రామంలో వెయ్యి మొక్కలు నాటాలి



బోధన్, ఆగస్టు 9 (మనం న్యూస్): ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15వ తేదీలోగా ప్రతీ గ్రామంలో వెయ్యి మొక్కలు నాటాలని డిఆర్డిఏ పిడి చందర్ అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతి కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడివో పర్బన్న, ఎంపిఒ మధుకర్, ఇంచార్జ్ ఎపిఓ ఆల్తాఫ్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పేటకు వంద పడకల ప్రభుత్వ హాస్పటల్

- ఎమ్మెల్యే మెచ్చాకు బిఆర్ఎస్ నాయకుల ధన్యవాదాలు

అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 09, (మనం న్యూస్): అశ్వారావుపేట శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వర రావుకు బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ అశ్వారావుపేట కు 100 పడకల హాస్పటల్ మంజూరీ జీవోను మంగళవారం సీఎం కెసీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే మెచ్చా అందుకున్నారని తెలిపారు. అశ్వారావుపేట అభివృద్ధిలో మరో బలమైన పునాది వేసిన నాయకుడుగా ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వర రావు నిలుస్తున్నారని పేర్కొన్నారు. మెచ్చా మాటల మనిషి కాదని చేతల మనిషి అని మరోసారి రుజువు చేశారని తెలిపారు. అశ్వారావుపేట మండల ప్రజల చిరకాల కోరిక సెంట్రల్ లైటింగ్ ను మంజూరు చేయించారని, వెంటనే పనులను కూడా ప్రారంభించారని, అలాగే అశ్వారావుపేట లో విద్యార్థుల కోసం డిగ్రీ కాలేజీ మంజూరీ జీవో నీ తీసుకోవడమే కాకుండా నూతన అడ్మిషన్ లను కూడా ప్రారంభించారని తెలిపారు. ప్రతి పేదవాడికి కావలసిన ప్రధాన అంశాలు విద్యా, వైద్యం అని ఈ రెండిటినీ ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వర రావు. ప్రజల అవసరాల దృష్ట్యా మంజూరు చేపించారని తెలిపారు. డిగ్రీ కాలేజీలో తాత్కాలికంగా జూనియర్ కాలేజీ నందు ఏర్పాటు చెపించారని, విద్యార్థులు డిగ్రీ విద్యా కొరకు దోస్త్ లో అప్లయ్ చేసుకోవాలని అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి. శ్రీరామమూర్తి తెలిపారు. అశ్వారావుపేట కు 100 పడకల హాస్పటల్ మంజూరీ చేసినందుకు ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వర రావు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు. రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు కల్వకుంట్ల. చంద్రశేఖర్ రావు. ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టి అధ్యక్షులు బండి పుల్లారావు, జిల్లా అధికార పార్టీ ప్రతినిధి యూఎస్ ప్రకాష్ రావు, అశ్వారావుపేట టౌన్ పార్టి ప్రెసిడెంట్ సత్యవరపూ సంపూర్ణ, మండల నాయకులు తాడేపల్లి రవి, పేరయిగూడెం పార్టీ ప్రెసిడెంట్ చిప్పనపల్లి బజారయ్యా, గుమ్మడివల్లి ఎంపిటిసి తిరుపతి రావు, మవిళ్ళ వారీగూడెం పార్టి ప్రెసిడెంట్ రామినేనీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సం[ప్రదాయాలకు పెట్టింది పేరు ఆదివాసీలు

- భ[ద్రాచలంలో ఆదివాసిలతో జిల్లా కలెక్టర్

భ[ద్రాచలం, ఆగస్టు 9, (మనం న్యూస్): ఇతిహాస, నాగరికత, సంస్కృతి సాం[ప్రదాయాలను పాటించడంలో నిలువుటద్దం ఆదిమవాసుల గిరిజనులను ఆదర్శంగా తీసుకుంటే [ప్రపంచ దేశ జనాభా సంస్కృతి, సాం[ప్రదాయాలు పాటించి ఆదివాసి తెగ అంతరించిపోకుండా కాపాడుకున్న వారమవుతామని భ[ద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ [ప్రియాంక అలా అన్నారు.బుధవారం నాడు భ[ద్రాచలంలోని ఆదివాసి గిరిజన భవనంలో నిర్వహించిన కార్య[క్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, గంటల దొర, మల్లు దొర ఎందరో ఆదివాసుల [ప్రాణ త్యాగాల ఫలితంగా 1982వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్‌లో ఆదివాసీలు స్వేచ్ఛ స్వాతం[త్యంగా జీవించడానికి 140 దేశాల [ప్రతినిధులు పాల్గొని [ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ఆగస్టు 9వ తేదీ నాడు తీర్మానం చేసి నందున, ఆరోజు నుండి [ప్రపంచం మొత్తం మంది ఆదివాసి తెగల గిరిజనులు వారి వారి సంస్కృతి సం[ప్రదాయాల పరంగా పండుగల ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. [ప్రపంచంలో 7 భాషలు ఉన్నాయని 90 శాతం భాషలు ఆదివాసికి సంబంధించిన వని, భాషలు లేని ఆదివాసీలు5 శాతం మా[త్రమే ఉన్నారని ఆదివాసీలు తక్కు వ మంది మా[త్రమే భాషలో మాట్లాడతారని ఇలా ఉండడం వల్ల మన భాష సంస్కృతి సం[ప్రదాయాలు అంతరించిపోయే [ప్రమాదం ఉందని అన్నారు. దాదాపు పది కోట్ల మంది జనాభా తెలుగు మాట్లాడతారని, అమెరికా దేశం వారు కూడా తెలుగు నేర్చుకొని మాట్లాడడానికి [ప్రయత్నిస్తారని, అయినా వారి సాం[ప్రదాయాన్ని భంగం కలిగించుకోరని ఆదివాసి కుటుంబాలు వారి పిల్లలకు చిన్నప్పటినుంచి సంస్కృతి సాం[ప్రదాయాలు భాషలోని [ప్రాముఖ్యతను తల్లిదం[డ్రులు నేర్పించాలని అన్నారు. ఆదివాసి గిరిజనులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనకు సం[ప్రదించవచ్చని, ఆదివాసి గిరిజనుల కోసం తప్పనిసరిగా వారి జీవనోపాధికి కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు [ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ [ప్రాజెక్టు అధికారి [ప్రతిక్ జైన్ మరియు సహాయ [ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటిడిఏ పరిపాలన అధికారి భీమ్ వివిధ ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి స్థానిక అంబేద్కర్ కూడలి దగ్గర ఉన్న ఆదివాసి తెగల గిరిజనుల కోసం పోరాడిన అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి [శద్ధాంజలి ఘటించిన అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల పిల్లల కొరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆ[శమ పాఠశాలలు ,వసతి గృహాలు గురుకుల పాఠశాలలు నెలకొల్పి వారి విద్యాభివృద్ధికి [ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ,గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక చేకూర్పు చేసుకొని జీవించడానికి ఐటిడిఏ ద్వారా అనేక రకాల సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకే అందేలా [ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్, పిఓగా కొత్తగా బాధ్యతలు స్వీకరించి నందున గిరిజనులకు సంబంధించిన ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఆదివాసీల సంస్కృతి సాం[ప్రదాయాలకు సంబంధించిన నృత్యాలను వారు తిలకించారు. [ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కార్య[క్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ఐటిడిఏ [ప్రాజెక్టు అధికారి ,వివిధ గిరిజన సంఘాల నాయకులకు సన్మానించారు. అలాగే పదో తరగతిలో ఏ [గేడ్ సాధించిన పాఠశాలల [ప్రధానోపాధ్యాయులు అంకంపాలెం హెచ్ఎం వెంకటేశ్వర్లు, డి గొల్లగూడెం [ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి కి [ప్రత్యేకంగా ఐసిడిఏపీఓ సన్మానించారు. ఈ కార్య[క్రమంలో డిడి [ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంఓ రమణయ్య, ఏటిడిఓ నరసింహారావు, ఎక్స్ ఎంపీ మీడియం బాబురావు, గిరిజన సంఘాల నాయకులు పూణే కృష్ణ దొర, పాయం రవి వర్మ, శరత్ బాబు, మురళి, రమేష్, పుల్లయ్య, వీరస్వామి, శ్రీరామ్ మూర్తి, సుధారాణి ,అరుణ ,వెంకటరావు వీరభ[ద్రం వివిధ [గ్రామాల నుండి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, పాఠశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.





## హార్వెస్ట్ పాఠశాలలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



ఖమ్మం, ఆగస్టు 9, (మనం న్యూస్) : హార్వెస్ట్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. ఆదివాసీ గిరిజన [ప్రజల వేషధారణతో విద్యార్థులు నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల [ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి మాట్లాడుతూ ఆదివాసీ [ప్రజల జీవన విధానం, కట్టు, బొట్టు, ఆహార్యం ఒక [ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. అడవులలో నివసిస్తూ, అక్కడ లభించే వివిధ రకాల ఆహార పదార్థాలను స్వీకరిస్తూ, వేటను కొనసాగిస్తూ జీవనం కొనసాగించడం వారి జీవన శైలి అని అన్నారు. ఆధునిక సమాజానికి దూరంగా నివసిస్తూ, వారి కట్టుబాట్లను కొనసాగిస్తూ నేటికీ అదే జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారన్నారు. [ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజన [ప్రజలకు ఎన్నో రకాల పథకాలు అమలు చేస్తూ వారి కోసం [ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖను ఏర్పరిచి వారి అ భ్యున్నతికి తోడ్పడుతుందని అన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ సోయం గంగుల వి[గహావిష్కరణ




దమ్మపేట, ఆగష్టు 9, (మనం న్యూస్) : దమ్మపేట మండల కేం[ద్రంలో ఎండిఓ ఆఫీస్ [ప్రక్కన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ [ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన కొమరం భీమ్ సోయం గంగులు వి[గహాలను [ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీ నాయకుల ఘనంగా ఆవిష్కరించారు. [ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ [ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించి కొమరం భీమ్ సోయం గంగులు వి[గహాలకు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జల్-జంగల్- జమీన్' అనే నినాదంతో దండుకట్టి పోరుబాట సాగించిన ఆదివాసీ విప్లవ వీరుడు కొమురం భీమ్ అని కొనియాడారు, అలాగే దమ్మపేట [ప్రాంతంలో సోయం గంగులు అనేక పోరాటం చేశారని గుర్తు చేశారు, ఈ కార్య[క్రమంలో సోయం వీరభద్రం, జారే ఆదినారాయణ, క[త్రం స్వామి దొర, వగ్గేల పూజ, కట్టం ఎర్రప్ప, బండారి సూర్యనారాయణ, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కోర్స వెంకటేష్ దొర, నాయకులు రామారావు, పెనుబల్లి [ప్రసాద్ , ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు కొమరం కృష్ణ, పాయం పవన్ కుమార్, కారం రాందాస్, ఆదివాసి విద్యార్థి సంఘ నాయకులు వాడే వీరస్వామి, చిన్న బాబు, వెంకన్న, తదితర ఆదివాసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## యస్‌బిఐటిలో ముగిసిన జావా ఫౌండేషన్ సర్టిఫికెట్ [ప్రోగ్రాం



ఖమ్మం, ఆగష్టు 9, (మనం న్యూస్) : ఖమ్మం నగరంలోని యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో గత 9 రోజులుగా టాస్క్ వారి సౌజన్యంతో జరుగుతున్న ఒరాకిల్ అకాడమీ వారి 'జావా ఫౌండేషన్ సర్టిఫికెట్ [ప్రోగ్రాం' బుధవారంతో ముగిసింది. ఈ కార్య[క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మట్లాడుతూ విద్యార్ధికి సరైన అభివృద్ధి తను పొందే సరైన శిక్షణతో మా[త్రమే లభిస్తుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొనే విద్యార్ధికి ఉపయోగపడు సాంకేతిక, వ్యక్తిత్వ శిక్షణలు అందించడం జరుగుతుంది అన్నారు. దీనిలో భాగంగానే టాస్క్ వారి సౌజన్యంతో ఒరాకిల్ అకాడమీ వారు రూపొందించిన 'జావా ఫౌండేషన్' [ప్రోగ్రాంను విధ్యార్ధులకు అందించామన్నారు. దీని ద్వారా [ప్రస్తుత టెక్నికల్ [ప్రపంచంలో జావా [ప్రోగ్రాంలోని మెళకువలు, వెబ్ డిజైనింగ్, ఎక్స్ప్షనింగ్ హాండ్లింగ్ తదితర అంశాలపై శిక్షణ పొందారన్నారు. ఇలాంటి శిక్షణ ద్వారా 2022-23 విద్యాసంవత్సరంలో 295 + ప్లేస్ మెంట్లు సాధించాము అన్నారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులకు కంపెనీ రూపొందించిన టెక్నాలజీని అందించేందుకు కంపెనీ వారిచే స్వయంగా శిక్షణ అందించడం జరిగింది అన్నారు. ఈ సంవత్సరం ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, ఒరాకిల్ అకాడమీ, క్యాప్ జెమిని తదితర సంస్థలతో యమ్.ఒ.యు. కుదుర్చుకున్నాము అన్నారు. కళాశాల [ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు జావాపై శిక్షణ అందిస్తున్న ఒరాకిల్ అకాడమీకి, ఈ కార్య[క్రమ కూపకల్పనకు సహాయపడిన టాస్కు [ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థికి నిరంతర సాంకేతిక శిక్షణ అందించినప్పుడే మంచి ప్లేస్మెంట్స్ సాధించగలరని, అలాంటి కార్య[క్రమాల ద్వారా గత సంవత్సరం అత్యున్నత ఫలితాలు సాధించాము అన్నారు. దీని కోసం నిరంతరం [శమిస్తున్న టి.పి.ఒ సభ్యులను, అధ్యాపక సిబ్బందిని అభినందించారు. తదనంతరం శిక్షకుడు [ప్రణయ న్ను సత్కరించారు.ఈ కార్య[క్రమంలో కళాశాల వైస్ [ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్, డాక్టర్ ఎ.వి.వి. శివ [ప్రసాద్, జి. [ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి. సుభాష్ చందర్, డాక్టర్ జె. రవీం[ద బాబు, టి.పి.ఒ.లు ఎన్. సవిత, ఎ. మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

## [ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఉత్సవాల్లో టీపీసీసీ సభ్యురాలు వగ్గేల పూజ



అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 09, (మనం న్యూస్) : అశ్వారావుపేట నియోజకవర్గ కేం[ద్రంగా జరిగిన [ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఉత్సవాలలో టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ పాల్గొన్నారు. ఆదివాసి జాతికి మూలం అటువంటి సంస్కృతి సాం[ప్రదాయాలను అందరూ కాపాడుకోవాల్సిన బాధ్యత [ప్రతి ఒక్కరు పై ఆమె పేర్కొన్నారు. స్వాతం[త్యం వచ్చి కూడా నేటికీ దాదాపు 75 సంవత్సరాలైనా కూడా ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని తెలిపారు. [ప్రజా [ప్రతినిధులు అధికారులు సరియైన చొరవ తీసుకోకపోవడం వలన సరైన వైద్యం విద్య అందకపోవడం వలన అభివృద్ధికి దూరంగా ఉన్నారు. [ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని రాష్ట్ర [ప్రభుత్వం అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు.

## టీటిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర [ప్రధాన కార్యదర్శిగా చందా మధు



కరకగూడెం, ఆగష్టు 9, (మనం న్యూస్): తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర విభాగం రాష్ట్ర [ప్రధాన కార్యదర్శిగా చంద మధును రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నియమించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియామక ప[త్రాన్ని అందించారు. ఈ సందర్భంగా చందా మధు మాట్లాడుతూ తనకప్పగించిన బాధ్యతను తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పొలిట్ బ్యూరో సభ్యులకు పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచం[ద్రయ్యకి, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ మాధవి లతకి, నియోజకవర్గంలో టిడిపి కుటుంబ సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. [ప్రతి ఒక్కరం సంఘటితంగా కృషిచేసి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి మన అధినాయకత్వానికి బహుమతి ఇచ్చుటకు సిద్ధంగా ఉండాలని నాయకులకు [ప్రజలకు పిలుపునిచ్చారు.

## మాజీ సైనిక ఉద్యోగులను సన్మానించిన బిజెపి నాయకులు




మణుగూరు, ఆగస్టు 9, (మనం న్యూస్) : భారత [ప్రధాని నరేం[ద మోడీ పిలుపు మేరకు భారత సైన్యంలో పనిచేసిన వారిని పినపాక నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మణుగూరు పట్టణ కార్యాలయంలో మాజీ సైనికులను ఘనంగా సన్మానించడం జరిగింది . నేను పుట్టిన నేల నన్ను కన్న దేశం కార్య[క్రమంలో భాగంగా ఈరోజు బిజెపి పట్టణ కార్యాలయం నందు మాజీ సైనికులను గౌరవించుకోవడం జరిగింది ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ భారతదేశ సైనికులు త్యాగాలు ఎన్నటికీ మరవకూడదని వారు మన దేశానికి చేసిన సేవ చాలా గొప్పదని సైనికులు నిరంతరం మన దేశాన్ని పరిరక్షిస్తున్నారని చావుకు సైతం లెక్కచేయకుండా భార్యా పిల్లలను వదిలి పెట్టి మన దేశ రక్షణ కోసం మంచుకొండల్లో శ[త్రు సైనికులను ఎదిరించి వీరోచిత పోరాటం మరువలేనిదని కొనియాడారు . మన దేశం కోసం నిరంతరం పరితపించే సైనికులను మనం గౌరవించుకోవడం మన దేశభక్తిని చాటుకోవడం అదేవిధంగా మన భావితరాలకు ఆదర్శంగా నిలిచే వ్యక్తులలో సైనికులు అ[గగామిగా ఉంటారని వీరిని ఆదర్శంగా తీసుకొని మన యువత దేశ రక్షణ కోసం పాటుపడాలని అదేవిధంగా కులమతాలకు మరియు పార్టీలకు అతీతంగా దేశభక్తులను గౌరవించుకోవలసిన బాధ్యత మన భారతీయుల అందరిపై ఉంటుందని తెలియజేయడం జరిగింది. రాబోవు కాలంలో మన దేశ రక్షణలో [ప్రతి ఒక్క వ్యక్తి ముందుండాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్య[క్రమంలో కోఆర్డినేటర్ జిల్లా కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు, మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన్న సీతారామరాజు, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార [ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాస్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు చిర్ర సరస్వతి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు రవీం[ద్రనాథ్, బంజర సర్పంచ్ భూక్య దివ్యశ్రీ, జిల్లా కార్యదర్శి దంతులూరి రామచం[ద రాజు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి భూక్య వెంకట్ నాయక్, ఓబీసీ మోర్చా కార్యదర్శి మీసాల దుర్గారావు, మండల అధ్యక్షులు జూలుపూడి శివ[ప్రసాద్, బీరకాయ సాయి, పట్టణ [ప్రధాన కార్యదర్శి బీర రమేష్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు అన్నాబత్తుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు సూపర్ ఫాస్ట్ రైలు సమయానుసారంగా నడపాలి

- గతంలో [ప్రారంభించి, నిలిపి వేసిన రైళ్ళను తిరిగి [ప్రారంభం చేయాలి
- భూక్యా తార [ప్రసాద్



మణుగూరు, ఆగస్టు 9, (మనం న్యూస్) : మణుగూరు సూపర్ ఫాస్ట్ రైలు సమయానుసారంగా నిర్ణీత సమయాన్ని కచ్చితంగా పాటించాలని, గతంలో రద్దు చేసిన రైళ్ళను పునరుద్ధరించాలని నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీజిల్లా నాయకులు భూక్యా [ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో నిర్ణిత సమయాన్ని పాటించకపోవడంతో [ప్రయాణికులు, వృద్ధులు ,పేషెంట్లు, ఉద్యోగస్తులు, చిన్న తల్లి పిల్లలు తీ[వ ఇబ్బందికి గురవుతున్నారు. ఈ నిర్ణీత జాప్యాన్ని రైల్వే అధికారులు జోక్యం చేసుకొని మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ నిర్ణీత సమయానికి అనుకూలంగా,నడిచే విధంగా చర్యలు చేపట్టాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ని కలిసి వినతి ప[త్రంఅందించి, [ప్రయాణికుల సమస్యలు తెలియజేయటం జరిగింది. మణుగూరు నుండి ఒకే ఒక [ట్రైన్ [ప్రతిరోజు హైదరాబాదుకు రాకపోకలను నిర్వహిస్తుంది. రా[త్రి 10:30 కు హైదరాబాదు నుండి బయలుదేరి ఉదయం 5 గంటలకు మనుగూరుకు రావలసిన [ట్రైన్ నాలుగైదు గంటలు ఆలస్యం కావటం వల్ల పేషెంట్లు, వృద్ధులు, పసిపిల్లలు, ఉద్యోగస్తులు నానా బాధలు పడడం కష్టంగా మారుతుంది. దక్షిణ మధ్య రైల్వే విభాగం సికిం[ద్రాబాద్ జోన్ జనరల్ మేనేజర్ అధికారిఅరుణ్ కుమార్ జైన్ సత్వరమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, జాప్యాన్ని నివారించి నిర్ణీత టైంలోనే [ట్రైన్ రాకపోకలను సాగించాలని [ప్రయాణికుల తరపున తార[ప్రసాద్ రైల్వే అధికారులను కోరారు.

## 'దొర' పాలనకు త్వరలోనే ముగింపు

- టీ కాం[గెస్ [ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తెలంగాణలో ఎగరబోయేది కాం[గెస్ జెండానే
- కొత్తగూడెం 18, 20, 17, 16 వార్డుల్లో కాం[గెస్ దిమ్మెలు [ప్రారంభం



భ[ద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 9, ( మనం [ప్రతినిధి) : మరో మూడు నెలల్లో రాబోవు తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో ఎగరబోయేది కాం[గెస్ జెండానేనని టీ కాం[గెస్ [ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కొత్తగూడెంలో బుధవారం పర్యటించిన ఆయన 18, 20, 17, 16 వార్డుల్లో ఏర్పాటు చేసిన కాం[గెస్ దిమ్మెలను పార్టీ జెండాను ఎగురవేసి [ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, దొరల పాలనకు స్వస్తి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, మరో మూడు నెలలు [ప్రజలు ఓపిక పట్టాలని కోరారు. ఎందరో [ప్రాణాలర్పించి సాధించుకున్న తెలంగాణలో, కెసిఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగుపడలేదని పొంగులేటి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో, రైతు లు, [గామికులు, కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరనేది నగ్నసత్యమని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో బెదిరింపులతో పాలన కొనసాగుతోందని, నియంతృత్వ పోకడలతో నడిచే పాలనను [ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించరని పొంగులేటి పేర్కొన్నారు. [ప్రపంచ చరి[త చూసినట్లయితే నియంతృత్వ ధోరణలు అవ లంబిస్తూ పాలించిన రాజ్యాలు ఎలా తుడిచి పెట్టుకు పోయాయో చరి[త చెబుతుందనిపొం గులేటి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంత తొందరగా ఎన్నికలు వస్తాయో, అం త తొందరగా బిఆర్ఎస్ [ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని [ప్రజలు వేచి చూస్తున్నారని పొంగులేటి జోస్యం చెప్పా రు. రాష్ట్రంలో సుభిక్షంగా పాలన కొనసాగాలనుకుంటే అది కాం[గెస్ పార్టీతోనే సాధ్యమని [ప్రజలు నూటికి నూరు శాతం విశ్వసిస్తున్నారని పొం గులేటి పేర్కొన్నారు. రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు గెలుపే ధ్యేయంగా [ప్రతి కాం[గె స్ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య[క్రమాల్లో పొంగులేటితో పాటు ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేం[ద [త్రివేది, తూము చౌదరి, నాగ సీతారాములు,తాం[డ నాగబాబు, చీకటి కార్తీక్, సుందర్లాల్ కోరి, మాధవ్, హేమలత, వనమా రాము, పాల సత్యనారాయణ రెడ్డి, పాసి బాల [ప్రసాద్, పల్లపు వెంకటేశ్వర్లు, ఉమా, ముద్దంగుల శేఖర్, ముద్దం గుల రామకృష్ణ తదితరులున్నారు.

## నూతన ఏ 4 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం

- ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రామ్మూర్తి

మణుగూరు, ఆగస్టు 9 (మనం న్యూస్) : నూతన ఏ 4 మద్యం దుకానములకు రాష్ట్ర వ్యాప్తంగా 2023-25 సంవత్సరంనకు గాను తెలంగాణ [ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ వారు దరకాస్తులను ఆహ్వానిస్తుంది. ఇందులో భాగంగా [ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ముగూరు సర్కిల్ నందు గల ఏ 4 మద్యం దుకాణాలకు , మిగిలిన 14 ఏ 4 దుకాణాలు (ఎస్ టి ఏజెన్సీ రిజర్వుడు) ఆసక్తిగలవారుది: 04 ఆగస్టు 2023 నుండి 18 ఆగస్టు 2023 వరకు డిపి ఈవో. కొత్తగూడెం కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించగలరు. ఎదైనా సమాచారం కొరకు 9440902685 నంబరును సం[ప్రదించగలరని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రామ్మూర్తి [ప్రకటనలో తెలియజేసారు.

## గృహలక్ష్మి, దళిత బంధు పథకం దరఖాస్తులు పరిశీలన



మణుగూరు, ఆగస్టు 9, (మనం న్యూస్) : మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం నందు గృహలక్ష్మి, దళిత బంధు సంక్షేమ పథకాల దరఖాస్తులను జెడ్పీటీసీ పోశం నర్సింహారావు పరిశీలించారు. ఈ కార్య[క్రమంలో బిఆర్ఎస్ మణుగూరు మండల అధ్యక్షులు ముత్యం బాబు , మణుగూరు టౌన్ అధ్యక్షులు అడపా అప్పారావు, మణుగూరు టౌన్ [ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి నవీన్, తాత రమణ, పినపాక నియోజకవర్గ యూత్ వర్కింగ్ [ప్రెసిడెంట్ బోశెట్టి రవి [ప్రసాద్, మణుగూరు టౌన్ వర్కింగ్ [ప్రెసిడెంట్ గు[రం సృజన రాజ్, పినపాక నియోజకవర్గ యువజన [ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, యువజన నాయకులు డేగల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిరప నర్సరీదారులు నిబంధనలు పాటించాలి

- రాష్ట్ర ఉద్యాన ఉప సంచాలకులు పివి భాగ్యలక్ష్మి



భ[ద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 9 (మనం [ప్రతినిధి): భ[ద్రాద్రి కొత్తగూడెం జిల్లా - ఉద్యాన, పట్టు పరి[శమ శాఖ మిరప నర్సరీ దారులు నర్సరీ చట్టం [ప్రకారం నియమ నిబంధనలు పాటించాలని రాష్ట్ర ఉద్యాన ఉప సంచాలకులు పివి భాగ్యలక్ష్మి, సహాయ సంచాలకులు జి సువర్ణలు ఆదేశించారు. బుధవారం నాడు భ[ద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడు, సుజాత నగర్, టేకులపల్లి తదితర మండలాల్లో పలు నారు పెంపక కేం[ద్రాలను రాష్ట్ర ఉద్యాన ఉప సంచాలకులు పి.వి.భాగ్యలక్ష్మి, సహాయ సంచాలకులు జి. సువర్ణలు సందర్శించి తనిఖీ చేసినారు. రైతులకు పేరుగాంచిన రకాల నారును పెంచి ఇవ్వాలని, నర్సరీలో మేలైన యాజమాన్య పద్ధతులు, వేపనూనె లాంటి పలు సేం[ద్రియ పద్ధతులు పాటించాలని నర్సరీ దారులకు తెలిపారు. నర్సరీదారులు నర్సరీ చట్టం [ప్రకారం రిజిస్టర్ లు మెయింటైన్ చెయ్యాలని తెలిపారు. రైతులకు మేలు జరిగే విధంగా సకల చర్యలు తీసుకోవాలని తెలిపినారు. ఈ కార్య[క్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరి[శమ శాఖ అధికారి జినుగు మరియన్న, ఉద్యాన అధికారులు కె.సందీప్, ఆర్.శాంతి [ప్రియ, కార్యాలయ అధికారి ఎస్.విజయ్ కుమార్, పలువురు నర్సరీదారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీల రాష్ట్ర గౌరవాధ్యక్షులురాలు ఎ వరలక్ష్మి మంత్రి నిరంజన్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. స్పందించిన మంత్రి సమాధానమిస్తూ.. అంగన్‌వాడీల సమస్యలపై త్వరలో వనపర్తిలో సమావేశం ఏర్పాటు చేసి చర్చిద్దామని, సెంటర్ల నిర్వహణ సక్రమంగా జరిగేటట్టు చూసుకోవాలని మంత్రి ఆమెను ఆదేశించారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం ఇప్పటికే పరిష్కరించిందని, మిగిలిపోయిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఆమెతోపాటు బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ ఉన్నారు.

## మెడికల్ కళాశాలలో మొక్కలు నాటిన ప్రిన్సిపాల్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సునందిని విద్యార్థులతో కలిసి బుధవారం దాదాపు 200 మొక్కలు నాటారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాలను స్మరించుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ మంజూరు పట్ల బిజెపి హర్షం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గద్వాల-డోర్నకల్ వయా వనపర్తి మీదుగా రైల్వే లైన్ సర్వే పనుల కోసం రూ. 7.40 కోట్లు మంజూరు చేయడం పట్ల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బాణ సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు సబిరెడ్డి వెంకటర్ రెడ్డి, కృష్ణ, డి. నారాయణలు మాట్లాడుతూ.. జిల్లా ప్రజల చిరకాల కోరిక రైల్వే లైన్‌ను డోర్నకల్-గద్వాలా వయా సూర్యాపేట, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి-గద్వాల 269 కిలో మీటర్ల లైన్ సర్వే కోసం రూ. 7.40కోట్లు విడుదల చేయడం అభినందనీయమన్నారు. రైల్వే లైన్ మంజూరుతో మిగతా ప్రాంతాలతో రవాణా సౌకర్లా మెరుపడి ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య, ఎ. రామన్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎ. సీతారాములు, ఆర్. వెంకటేశ్వర రెడ్డి, సుమిత్రమ్మ, జిల్లా కార్యదర్శులు చిత్తారి ప్రభాకర్, బి. పరుశరాం, జిల్లా అధికార ప్రతినిధి బుచ్చు రాము, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎ. కుమార్, కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాములు, రాయన్న సాగర్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నారాయణ, నందిమల్ల రవి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ విజయ్, బిజెవైఎం నాయకులు తిరుమలేష్, శివ పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమకారులకు సన్మానం : ఆర్డీఓ



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనన ఉద్యమకారులను సన్మానించుకోవడం మన బాధ్యత అని ఆర్డీఓ పద్మావతి అన్నారు. వనపర్తి మండలం కుడుకుంట్ల గ్రామ వాసి, క్విట్ ఇండియా ఉద్యమకారుడు బలరాం భార్య సీతమ్మ ఇంటికి వెళ్లి ఆర్డీఓ పద్మావతి శాలువా, పూలమాలతో బుధవారం సన్మానించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడారని, అలాంటి మహనీయులను స్మరించుకోవడం, వారి కుటుంబ సభ్యులను ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం సన్మానాలు చేస్తుందని తెలిపారు. సీతమ్మ తన భర్త బలరాం క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సంఘటనలను గుర్తు చేశారు.

# ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి కృషి

- గిరిజన ఆదివాసీల పతాకం ఆవిష్కరణ
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ఆదివాసీల ఆర్థిక అభివృద్ధి కోసం కృతనిశ్చయంతో ఉన్నాయని, హక్కులన సమర్థవంతంగా సాధించుకునేందుకు ఆదివాసీలు కలిసి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సూచించారు. ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమ్రాబాద్ మండలం మన్ననూర్ ఐ.టి.డి.ఏ కార్యాలయంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరిజన ఆదివాసీల పతాకాన్ని ఆవిష్కరించి ఆదివాసీల నాయకులైన కొమరం భీమ్, చెంచు లక్ష్మీల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాతూ.. ఆ నాడు జల్ జంగల్ జమీన్ అని కొమరం భీమ్ ఆదివాసీల కోసం పోరాడారని గుర్తు చేశారు. ఆదివాసీ చెంచులు, గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం అందించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. చెంచు విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని, అందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ముందుకొస్తే ఉచిత శిక్షణ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంబిబిఎస్ లాంటి ఉన్నత చదువులు చదవాలనుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 50లక్షల వరకు సహకారం అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెరుగైన ఉపాధి, ఆర్థిక



స్వావలంబనకు జిల్లాలో ఇప్పటికే 250 మంది కుటుంబాలకు ఒక్కో యూనిట్ లక్ష చొప్పున ఆర్థిక సహాయం చేసి వివిధ రకాల యూనిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మన్ననూర్, కొల్లాపూర్ ప్రాంతాలు టూరిజంలో అభివృద్ధి చెందుతున్నాయని, చెంచు యువత సైతం గ్రూపులుగా ఏర్పడితే స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. మహిళల ద్వారానే ఆర్థిక పరిపుష్టి పెరుగుతుందని, మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, ఆ దిశగా మహిళలు అంకురార్పణకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అలాగే వైద్యం కోసం సిబ్బం దిని నియమించామని, రూ. 45లక్షలతో మొబైల్ యూనిట్ వాహనం త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. గతేడాది జిల్లా మెడికల్ కాలేజీ వైద్యుల చేత 750 చెంచు కుటుంబాల ను ప్రత్యేకంగా దత్తత తీసుకొని ఆరోగ్య సమస్యలపై ప్రొఫైల్ నిర్వహించామని, అదే తరహాలో మరో 750 కుటుంబాలను జిల్లా మెడిల్ కళాశాల వైద్యులు అడాప్ట్ చేసుకుంటారని చెప్పారు.

### ఆదివాసీలతోనే నల్లమల అడవి సురక్షితం...



ఆదివాసీ చెంచులు ఉండడం వల్లే నేడు నల్లమల్ల అడవి సురక్షితంగా ఉందని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆవాస రక్షణ విషయంలో ఇప్పటికే 102 పక్కా గృహాలు పూర్తి చేశామని, మరో 200 గృహాలు మంజూరు చేశామన్నారు. మరో 600 పక్కా గృహాల మంజూరుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మరి కొందరి చెంచులకు ఆదివాసీ భూమి హక్కు పత్రాలు అందాల్సి ఉందన్నారు. అర్హులకు అందని ఎడల వివరాలు ఇవ్వాలని, ఇది నిరంతరంగా కొనసాగుతుందన్నారు. ఇక నుండి నెలలో ఒక రోజు శని లేదా ఆదివారం చెంచుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంపై మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో ముఖాముఖీ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో డిజిడిఓ కమలాకార్ రెడ్డి, ఐటిడిఏ సీనియర్ అసిస్టెంట్ జాఫర్, లక్ష్మయ్య, ఎంపిటిసి దాసరి శ్రీనివాసులు, ఆదివాసి ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ఔత్సాహికులను ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు టిఎస్ఐపాస్ ద్వారా సకాలంలో అనుమతులు ఇచ్చి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి టిఎస్ఐపాస్‌లో వచ్చిన దరఖాస్తులు ఆమోదాలపై నివేదికను చదివి వినిపించారు. ఈ త్రైమాసికంలో 44 దరఖాస్తులు వాచ్చాయని, వీటిలో ఇప్పటికే 35 దరఖాస్తులకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. 2తిరస్కరణకు గరికాగా 4 దరఖాస్తులకు అభ్యంతరాలను దేవునితరం జరిగిందని కమిటీ దృష్టికి వివరించారు. మూడు దరఖాస్తులు ముందస్తుగానే ఆమోదం పొందినట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖకు సంబంధించి అనుమతులు సకాలంలో మంజూరు చేసి పారిశ్రామిక ఔత్సాహికులకు ప్రోత్సహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అనంతరం టిప్రైడ్ ద్వారా ఒక ఎస్సీ యూనిట్‌కు రూ. 3,70,325లు ఎస్సీలకు 16 యూనిట్లకు రూ. 71,02,985లు, దివ్యాంగుల కోటాలో ఒక యూనిట్ రూ. 3,02,750ల సబ్సిడీలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం కలెక్టర్



కలెక్టర్ మాట్లాడుతూ.. దళిత బంధు ద్వారా జిల్లాలో వేల యూనిట్లు మంజూరు కానున్నాయని, వారిని నూతన పరిశ్రమలు నెలకొల్పేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో ఎలాంటి వ్యాపారాలు చేస్తే లాభదాయకంగా ఉంటుంది, ఇక్కడ లేని వ్యాపారాలను గుర్తించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అందుకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎఎన్ పవార్, ఎస్సీ కార్పొరేషన్ డిఇ మల్లికార్జున్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి పరమేష్, ఆర్‌టిఓ రామేశ్వర్ రెడ్డి, అగ్ని మాపక శాఖ నుండి కె. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏలకు నేడు నియామక పత్రాలు : కలెక్టర్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా నేడు విఆర్ఏలకు నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 427 మంది విఆర్ఏలకు పోస్టింగ్ ఆర్డర్ల ఉత్తర్వు కాపీలను మంత్రి అందజేస్తారని అన్నారు. వయస్సు 61 కంటే తక్కువ ఉన్న విఆర్ఏలకు మాత్రమే నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. వీరిలో 98 మందికి జూనియర్ అసిస్టెంట్‌లుగా, 286 మందికి నాల్గో తరగతి ఉద్యోగులుగా, 48 మందికి విఆర్ఏలకు రికార్డు అసిస్టెంట్ హోదాలో పోస్టింగ్‌లు అందుకోబోతున్నారని తెలిపారు. ఉత్తర్వులు అందుకునే విఆర్ఏలు ఉదయం 9గంటల వరకు ఐడిఓసికి చేరుకోవాలని కలెక్టర్ కోరారు.

## రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

- జిల్లా డిఎస్పీ ఆనంద్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై, దొంగతనం ఫోన్ల రికవరీ తదితర వాటిపై ప్రజలకు బుధవారం అవగాహన కల్పించినట్లు డిఎస్పీ ఆనంద్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి ఆదేశాల మేరకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధి బిసి కాలనీలో డిఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఆత్మకూర్ సి.ఐ రత్నం, కొత్తకోట సి.ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఐలతోపాటు 65 మంది పోలీసు అధికారులతో ఆకస్మికంగా కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో భాగంగా డిఎస్పీ తనిఖీలు నిర్వహి ంచి 120 ఇళ్లను సోదాలు చేశారు. నంబర్ ప్లేట్, పత్రాలు సరిగ్గా లేని 51 ద్విచక్ర వాహనాలు, ఆటోలు-2, ట్రాక్టర్-1 అదుపులోకి తీసుకొని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకెళ్లాలని డిఎస్పీ సూచించారు. ప్రజలకు రక్షణ, భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూటిరీ కల్పించడం, ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ నేరస్తులు గానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం తెలుస్తుందన్నారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెంట్ ధరించాలని, డ్రైవింగ్



లైసెన్స్, వాహనాల ధృవపత్రాలు, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్‌ను అందరూ కలిగి ఉండాలన్నారు. ప్రజా శాంతికి భంగా కలిగించేలా ప్రవర్తిస్తే 100కు డయల్ చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సూచించారు. కాలనీలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రత పరమైన అంశాల్లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన ఆటో దేవదాసు తల్లి సింగిరెడ్డి నాగమ్మ గుండె పోటుతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న గ్రామంలోని టిఎంఆర్ కాంగ్రెస్ సభ్యులు అంత్యక్రియల కోసం తక్షణ సహాయంగా రూ. 5వేలను బుధవారం అందజేశారు. పేద కుటుంబమైన తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సాయం అందించిన వనపర్తి నియోజకవర్గ నాయకులు, పెద్దమందడి ఎంపిపి తూడి మేఘారెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రవీణ్ రెడ్డి, వాకిటి నరేష్, టైలర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పుల్లో జాగ్రత్తలు పాటించాలి

- మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : రోడ్డు వెడల్పుల్లో జరిగే అభివృద్ధిలో సమతుల్యం పాటిస్తూ.. జాగ్రత్తలు తీసుకోవాలని, పీర్లగుట్ట నుండి వచ్చే వరదను మూడు కాల్వల గుండా మళ్లించి వెంగల్‌రావు కాలనీ ముంపుకు గురికాకుండా చూడాలని మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ కలెక్టర్, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు రామాలయం నుండి పంచాయతీ ఆఫీస్ వరకు నిర్మిస్తునన వరద కాల్వలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.



40ఏళ్ల కిందట వెలసిన వెంగళరావు కాలనీ, సాయినగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీల్లో వెంగళరావు కాలనీ లోతట్టుగా ఉండడంతో పీర్లగుట్ట నుండి వచ్చే వరద నీరు పెద్ద ఎత్తున ముంచెత్తడం జరుగుతుందన్నారు. దీనిపై గత కౌన్సిల్లో పెద్ద ఎత్తున పోరాటం చేసి మూడు కల్వర్టులు కట్టి మూడు కాలనీల ద్వారా పెద్ద కావ్వలు కట్టి కింద ఉన్న జంగిలిపురం మూడో కాల్వలో కలపాలని తీర్మానం చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం రోడ్డు వెడల్పు పనుల్లో పెద్ద కాల్వలు నిర్మించడం జరుగుతుందన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి వచ్చే వరద నీరు, పీర్లగుట్ట నుండి వచ్చే సగం వర నీరు ఆర్టీసీ కాలనీ ద్వారా మళ్లించాలని, అలాగే పీర్లగుట్ట నుండి ఆర్టీసీ కాలనీ ద్వారా యథావిధిగా వచ్చే వర నీరు వెంగళరావు కాలనీ ద్వారా ఎల్ఐసి, టీచర్స్ కాలనీ ద్వారా వచ్చే నీరు సాయినగర్ కాల్వ ద్వారా వరద కాల్వ నిర్మిస్తే ఎవ్వరికీ ఇబ్బందులు లేకుండా ముంపు భారిన పడకుండా ఉంటుందని తెలిపారు. సంబంధిత అధికారులు ముంపు కాలనీలను దృష్టిలో పెట్టుకొని గుత్తేదారులకు మార్గ నిర్దేశం చేసి కాల్వలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వనపర్తికి ఆర్అండ్‌బి ఎస్ఇ కార్యాలయం : మంత్రి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : వనపర్తి నియోజకవర్గానికి ఆర్ అండ్‌బి ఎస్.ఇ కార్యాలయంను సిఎం కేసిఆర్ మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలోనే ఇరిగేషన్ సి.ఇ, ఎస్.ఇ కార్యాలయం, పంచాయతీరాజ్ ఎస్.ఇ కార్యాలయం, క్వాలిటీ కంట్రో ల్ సబ్ డివిజన్ కార్యాలయాలు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. పెబ్బేరులో ఆర్ అండ్‌బి సబ్ డివిజన్, క్వాలిటీ కంట్రోల్, రహదారుల శాఖ సబ్ డివిజన్, విద్యుత్ శాఖ తరపున ఎలక్ట్రికల్ స్టోర్ ఇప్పటికే ఏర్పాటు అయ్యిందన్నారు. వనపర్తి అభివృద్ధికి అండగా నిలుస్తున్న సిఎం కేసిఆర్‌కు, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి కృత జ్ఞతలు తెలిపారు.

## లబ్ధిదారులకు ఎల్‌ఓసి అందజేత



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : వనపర్తి నియోజకవర్గంలోని శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామానికి చెందిన రాజుకు చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి నుండి మంజూరైన ఎల్‌ఓసిని మంత్రి నిరంజన్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో బుధవారం అందజేశారు. సిఎం సహాయ నిధి పేదల పాలిట వరంగా మారిందని మంత్రి అన్నారు.

## నిరుపేద కుటుంబానికి తూడి మేఘారెడ్డి ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09 (మనం న్యూస్) : పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన భీమిని జగదీశ్వర్, తిరుపతయ్యలు ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. వైద్యానికి డబ్బులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న జగదీశ్వర్ కుటుంబానికి తూడి మేఘారెడ్డి తన వంతు ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకులచే బుధవారం అందజేశారు. నిరుపేద కుటుంబాల ఇబ్బందులను తెలుసుకొని నేనున్నానంటూ ముందుకు వస్తున్న మేఘారెడ్డికి ఆయా బాధిత కుటుంబాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## నయా షెడ్యూల్.. 9 మ్యాచ్లు రీ షెడ్యూల్!

### భారత్-పాక్ మ్యాచ్ ఎప్పుడంటే.?

న్యూఢిల్లీ: వన్డే ప్రపంచకప్ షెడ్యూల్కు సంబంధించిన హైడ్రామాకు తెరపడింది. మెగా టోర్నీ రీషెడ్యూల్ను ఐసీసీ బుధవారం ప్రకటించింది. మొత్తం 9 మ్యాచ్ల తేదీల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. యావత్ క్రికెట్ ప్రపంచం ఎదురు చూస్తున్న భారత్-పాకిస్థాన్ హైఓల్టేజ్ మ్యాచ్ను అక్టోబర్ 14కు రీషెడ్యూల్ చేశారు.దేవీ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఒక రోజు ముందుకు జరిపారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ అక్టోబర్ 15న జరగాల్సింది. కానీ గుజరాత్లో అదే రోజు దేవీ నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. భద్రతా పరంగా సమస్యలు తలెత్తుతాయని ఆ రాష్ట్ర హోం శాఖ సూచనలతో బీసీసీఐ ఈ మ్యాచ్ను రీ షెడ్యూల్ చేసింది.

# అతనికి మళ్లీ నిరాశే..

### విండీస్తో నాలుగో టీ20 ఆడే భారత జట్టు ఇదే!

హైదరాబాద్: వెస్టిండీస్ గడ్డపై రెండు వరుస పరాజయాల తర్వాత విజయాన్నందుకున్న టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధం కానుంది. సిరీస్లో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో విజయాన్నందుకున్న టీమిండియా..మూడు రోజుల బ్రేక్ అనంతరం శనివారం జరిగే నాలుగో టీ20లో ఆతిథ్య విండీస్తో అమీతుమీ తేల్చుకోనుంది.ఈ మ్యాచ్లోనూ విజయం సాధించి ఐదు టీ20ల సిరీస్ను 2-2తో సమం చేసి ఆఖరి పోరును డిసైడర్గా మార్చాలని హార్దిక్ సేన భావిస్తోంది. మరోవైపు నాలుగో టీ20లో గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని విండీస్ పట్టుదలతో ఉంది. దాంతో నాలుగో టీ20 మ్యాచ్ కూడా రసవత్తరంగా సాగనుంది.మూడో టీ20లో కీలక మార్పు చేసిన టీమిండియా.. అదే కాంబినేషన్ను కొనసాగించనుంది. ఇషాన్ కిషన్పై వేటు వేసిన టీమ్ మేనేజ్మెంట్ యశస్వి జైస్వాల్కు అవకాశం కల్పించింది. కానీ అతను తీవ్రంగా నిరాశపరిచాడు. అయితే అతనికి మరో అవకాశం ఇవ్వనున్నారు. బౌలింగ్ కాంబినేషన్లోనూ పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు.ఆవేశ్ ఖాన్, ఉమ్రాన్ మాలిక్లకు అవకాశం కల్పించాల నుకుంటే ముకేష్ కుమార్ను పక్కనపెట్టే అవకాశం ఉంది. సిరీస్ రేసులో నిలవాలంటే గెలవాల్సిన మ్యాచ్ కావడంతో టీమిండియా ప్రయోగాలు చేసే అవకాశం లేదు. తెలుగు తేజం తిలక్ వర్మ వరుసగా మూడో మ్యాచ్లోనూ సత్తా చాటడం... సూర్యకుమార్ యాదవ్ ఫామ్ అందుకోవడం జట్టుకు కలిసొచ్చే అంశం. ఓపెనింగ్ జోడీ సత్తా చాటితే టీమిండియాకు తిరుగుండదు. యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్ శుభారంభం అందిస్తే భారత్ భారీ స్కోర్ చేయనుంది. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, చాహల్ మంచి ప్రదర్శన కనబర్చారు. అదే జోరు కొనసాగిస్తే టీమిండియాకు తిరుగుండదు.

వికెట్ కీపర్ సంజూ శాంసన్ కూడా సత్తా చాటితే భారత బ్యాటింగ్కు డోకా ఉండదు.

భారత తుది జట్టు(అంచనా): యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, సంజూ శాంసన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష్దీప్ సింగ్, ముఖేశ్ కుమార్.



# బలహీనమైన జట్టుతో ప్రపంచకప్ ఎలా గెలుస్తాం?:

## యువరాజ్ సింగ్



న్యూఢిల్లీ: బలహీనమైన జట్టుతో భారత్ ప్రపంచకప్ ఎలా గెలుస్తుందని టీమిండియా మాజీ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ ప్రశ్నించాడు. ఓ దేశ పౌరుడిగా భారత్ ప్రపంచకప్ గెలుస్తుందని చెప్పి దేశ భక్తిని చాటుకున్నంత మాత్రనా అది వాస్తవం కాదని తెలిపాడు. జట్టు నిండా సమస్యలున్నాయని, మిడిలార్డర్ చాలా బలహీనంగా ఉందని చెప్పాడు. ఆ బలహీనతలను అధిగమించే ప్రయత్నం కూడా జరగడం లేదని యువరాజ్ సింగ్ అసహనం వ్యక్తం చేశాడు. 2011 ప్రపంచకప్ విజయంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్, బౌలింగ్లో సత్తా చాటి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు. 12 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై మరోసారి ప్రపంచకప్ జరుగుతుండటంతో టీమిండియా మళ్లీ టైటిల్ అందుకుంటుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ సైతం ఈసారి టైటిల్ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశాడు. అయితే ప్రపంచకప్ గెలిచే సీన్ భారత్కు లేదని యువరాజ్ సింగ్ తెలిపాడు. తాజాగా ఓ చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో టీమిండియా బలహీనతలను తెలియజేశాడు. 'భారత పౌరుడిగా టీమిండియా ప్రపంచకప్ గెలుస్తుందని చెప్పి దేశభక్తిని చాటుకోవచ్చు. కానీ ప్రపంచకప్ గెలిచేందుకు కావాల్సిన అర్హతలు భారత జట్టుకు లేవు. జట్టులో ఎన్నో లోపాలు కనిపిస్తున్నాయి. కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్ గాయపడటంతో మిడిలార్డర్ బలహీనంగా ఉంది. వారి స్థానాలను భర్తీ చేసే ఆటగాళ్లు కనిపించడం లేదు. ఈ సమస్యను అధిగమించకపోతే టీమిండియాకు కష్టాలు తప్పవు. కీలక మ్యాచ్లో ప్రయోగాలు చేయవద్దని టీమ్మేనేజ్మెంట్ను కోరుతున్నా. ఓపెనర్గా ఆడటం వేరు.. మిడిల్ ఆర్డర్లో బ్యాటింగ్ చేయడం వేరు. మిడిల్ ఆర్డర్లో బ్యాటింగ్ చేసే ఆటగాళ్లకు చాలా స్కిల్స్ ఉండాలి. ముఖ్యంగా ఒత్తిడిని అధిగమిస్తూ బ్యాటింగ్ చేయాలి. సరిగ్గా శ్రద్ధ పెడితే ఈ సమస్య తీరేది. కానీ టీమ్మేనేజ్మెంట్ ఆ సమస్యపై ఫోకస్ పెట్టడం లేదు. మిడిల్ ఆర్డర్లో ఎవరిని ఆడిస్తారో తెలియడం లేదు. సూర్య, సంజూ శాంసన్, తిలక్ వర్మ ఇలా ఎవరి విషయంలోనూ స్పష్టత లేదు. జట్టులో ఇంత పెద్ద సమస్య ఉన్నప్పుడు ప్రపంచకప్ జట్టుకు సిద్ధంగా ఉన్నామని ఎలా చెప్పగలం. ఓపెనర్లు త్వరగా ఔట్ అయితే మిడిలార్డర్లో భాగస్వామ్యం నిర్మించగల ప్లేయర్లు అవసరం. క్రీజులోకి రాగానే భారీ షాట్లు ఆడే ప్లేయర్లు ఒత్తిడిని తట్టుకోలేరు. ఒత్తిడిని అధిగమిస్తూ భాగస్వామ్యాలను నిర్మిస్తూ ఓపిగ్గా క్రీజులో కురుదుకుపోయి ఆడేందుకు ఎంతో టాలెంట్ ఉండాలి. అది చాలా కష్టమైన పని. అనుభవం ఉన్న ప్లేయర్లు మాత్రమే మిడిల్ ఆర్డర్లో ఆడగలరు. సరైన ప్లేయర్లతో పాటు మేనేజ్మెంట్ లేనప్పుడు ప్రపంచకప్ గెలుస్తామని ఎలా చెప్పగలం?'అని యువరాజ్ సింగ్ అన్నాడు.



## హ్యాపీ బర్త్ డే టు హన్సికా మోత్వానీ..

### ట్రెండింగ్లో స్టిల్స్

ఎంట్రీతోనే దేశముదురు సినిమాతో హీరోయిన్గా సిల్వర్ స్క్రీన్పై ఓ మెరుపు మెరిసింది ముంబై చిన్నది హన్సికా మోత్వానీ. చైల్డ్ ఆర్టిస్టా కెరీర్ మొదలు పెట్టిన హన్సికా మోత్వానీ హీరోయిన్గా మొదటి సినిమాకే బెస్ట్ ఫీ మేల్ డెబ్యూగా ఫిలిం ఫేర్ అవార్డు అందుకుంది. దశాబ్దమున్నర కాలానికిపైగా ఇండస్ట్రీలో సక్సెస్ఫుల్గా కెరీర్ను కొనసాగిస్తూ.. సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న హన్సిక పుట్టినరోజు నిన్న. బర్త్ డే సందర్భంగా తమ అభిమాన నటికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు ఫాలోవర్లు, ఫ్యాన్స్. మరోవైపు కోస్టార్లు, ఇండస్ట్రీ ప్రముఖులు ఈ ముద్దుగుమ్మకు విషెస్ అందిస్తున్నారు. ప్రొఫెషనల్ కమిట్మెంట్స్తో బిజీగా ఉండే హన్సిక టైం దొరికితే హాలీడే ట్రిప్ ప్లాన్ వేస్తుంటుంది. బర్త్ డే వెకేషన్లో భాగంగా హన్సికా ప్రస్తుతం టర్కీలో చక్కర్లు కొడుతున్నట్టు ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేసిన స్టిల్స్ చెబుతున్నాయి. రీసెంట్గా యూరప్ ట్రిప్లో ఛిల్ అవుట్ అవుతున్న ఫొటోలతోపాటు పలు సందర్భాల్లో దిగిన ఫొటోలు కొన్ని నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. హన్సిక వివాహం ఆమె ప్రియుడు సోహైల్ కథూరియాతో గతేడాది డిసెంబర్ 4న గ్రాండ్గా జరిగిన విషయం తెలిసిందే. హన్సిక తెలుగులో 105 చిత్రాల్లో నటిస్తోంది. తమిళంలో నటిస్తోన్న నాలుగు సినిమాలు చిత్రీకరణ దశలో ఉన్నాయి.

మనం సినిమా
manamcinema




## ఉస్తాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్కు స్టార్ సెలబ్రిటీలు..

### ఈవెంట్ ఎక్కడంటే..?

రీసెంట్గా 'భాగ్ సాలే' సినిమాతో థియేటర్లలో సందడి చేశాడు మత్తు వదలరా ఫేం శ్రీసింహ. అయితే ఈ చిత్రం అంచనాలు అందుకోలేక పోయింది. శ్రీ సింహ టైటిల్ రోల్ పోషిస్తున్న కొత్త మూవీ ఉస్తాద్. మసూద, బలగం సినిమాలతో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న కావ్య కళ్యాణ్ రామ్ ఈ మూవీలో హీరోయిన్గా నటిస్తోంది. జులైలో షూటింగ్ పూర్తి చేసుకున్నట్టు తెలియజేస్తూ.. అప్డేట్ కూడా ఇచ్చారు మేకర్స్.ఇప్పటికే విడుదల చేసిన ఉస్తాద్ ప్రోమోస్కు మంచి స్పందన వస్తోంది. ఉస్తాద్ ఆగస్టు 12న థియేటర్లలో గ్రాండ్గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్లో భాగంగా ప్రీ రిలీజ్ ఈవెంట్కు రెడీ అయ్యారు మేకర్స్. ఆడియో లాంఛ్ ఈవెంట్కు స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. న్యాచురల్ స్టార్ నాని కూడా చీఫ్ గెస్ట్గా సందడి చేయబోతున్నాడు. ఇదే విషయాన్ని అధికారికంగా ప్రకటించారు మేకర్స్. నేడు (ఆగస్టు 10)హైదరాబాద్లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్లో ఈవెంట్ జరుగనుంది. ఉస్తాద్ చిత్రంలో రజనీ కొర్రపాటి, రాకేశ్ రెడ్డి గడ్డం, హిమంక్ రెడ్డి దువ్వూరు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్లో పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్ గౌతమ్ వాసు దేవ్ మీనన్ కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. అకీరా బీ సంగీతం అందిస్తుండగా.. శ్రీ సింహా ఈ సినిమాతోనే బ్రేక్ అందుకుంటాడేమో చూడాలంటున్నారు సినీ జనాలు. ఎయిర్ఫోర్స్ బ్యాక్ డ్రాప్ స్టోరీ నేపథ్యంలో సినిమా రాబోతున్నట్టు ఇప్పటివరకు రిలీజ్ చేసిన రషెస్ చెబుతున్నాయి.




## రొమాంటిక్ లవ్ ట్రాక్తో ఖుషి ట్రైలర్

టాలీవుడ్ మూవీ లవర్స్ ఎక్జయిటింగ్గా ఎదురుచూస్తున్న చిత్రం ఖుషి. నిన్ను కోరి, మజిలీ ఫేం శివనిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ , సమంత హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ రానే వచ్చింది. దీనమ్మా కశ్మీర్.. సేమ్ రోజా సినిమాలాగుంది.. అంటూ కశ్మీర్కు వచ్చిన విజయ్ దేవరకొండ అంటున్న సంభాషణలతో షురూ అయింది ట్రైలర్. అక్కడ లోకల్ అమ్మాయి బేగం (సామ్) ప్రేమలో పడటం.. ఆ తర్వాత తాను బేగం కాదు బ్రాహ్మిణ్ అంటూ సామ్ చెప్పడం, ఇద్దరి మధ్య ఎలాంటి ట్రాక్ నడిచిందనేది కొంచెం సస్పెన్స్లో పెడుతూ ఫన్, రొమాంటిక్ టచ్తో సాగుతున్న ట్రైలర్ మూవీ లవర్స్ను ఆకట్టుకుంటోంది.ఇప్పటికే ఖుషి ఫస్ట్ సింగిల్ నా రోజా నువ్వే నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఆరాధ్య సాంగ్ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రానికి మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహబ్ అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు ఇప్పటివరకు వచ్చిన పాటలు చెబుతున్నాయి. ఖుషి చిత్రాన్ని తెలుగుతోపాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లో రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా వస్తోన్న ఈ చిత్రంలో సచిన్ ఖడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, కన్నడ యాక్టర్ జయరాం, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సెప్టెంబర్ 1న సినిమా విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ లాంఛ్ చేసిన స్పెషల్ పోస్టర్ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది.

## పవన్ ఫ్యాన్స్కి డబుల్ ట్రీట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ఇప్పుడు పలు భారీ చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాలతో పాటుగా పవన్ నుంచి అయితే పలురీ రిలీజ్ చిత్రాలు కూడా ఫ్యాన్స్ని అలరించేందుకు వస్తున్నాయి. అయితే ఇప్పటికే జల్సా, ఖుషి చిత్రాలు వచ్చి భారీ రికార్డులు సెట్ చేయగా నెక్స్ట్ గుడుంబా శంకర్ రీ రిలీజ్ కూడా ఈ ఏడాది పవన్ బర్త్ డేకి అయితే ఫిక్స్ అయ్యింది. అయితే దీని తర్వాత మరో సాలిడ్ రీ రిలీజ్ అయితే లాక్ అయ్యింది.అదే పవర్ స్టార్ కెరీర్లో సెన్సేషనల్ కంబ్యాక్ చిత్రం అయిన టువంటి గబ్బర్ సింగ్. మరి లేటెస్ట్గా దీనిని నిర్మాత బండ్ల గణేష్ రివీల్ చేసేసారు. సెప్టెంబర్ 2న పవన్ బర్త్ డే కానుకగా అయితే గబ్బర్ సింగ్రీ రిలీజ్తో వస్తున్నట్టుగా తెలిపారు. దీనితో గుడుంబా శంకర్ తర్వాత వెంటనే గబ్బర్ సింగ్ ట్రీట్తో పవన్ ఫ్యాన్స్కి డబుల్ బ్లాస్ట్ దక్కుతుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రాన్ని దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా శృతి హాసన్ హీరోయిన్గా నటించింది.

# ఎన్టీఆర్ లేటెస్ట్ లుక్.!

ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివతో భారీ పాన్ ఇండియా చిత్రం దేవర చేస్తున్న సంగతి తెలిసిందే. మరి దీనిపై గ్లోబల్ లెవెల్ హైప్ రాగా ఈ చిత్రం షూటింగ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో నడుస్తుంది. ఇక ఈ చిత్రంతో పాటుగా తారక్ పలు యాడ్స్ కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగాలుగా తారక్ ప్రిపేర్ చేసిన లేటెస్ట్ లుక్ అయితే ఇప్పుడు కేజ్రీగా మారింది.ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ అలీమ్ హాకీమ్ తారక్ ని సూపర్ స్టైలిష్ గా ప్రిపేర్ చేయగా ఓ మిర్రర్ పిక్ ని అయితే తాను తీసాడు. మరి ఇందులో మంచి స్మార్ట్గా కూల్ లుక్లో కనిపిస్తున్నాడు. అయితే ఇది ఓ యాడ్ కోసం రెడీ చేసిన లుక్ కాగా నిన్న అయితే తాను ఈ మేకోవర్ లోకి మారినట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ పిక్ ఇప్పుడు ఫ్యాన్స్ కి ఓ రేంజ్ లో కిక్ ఇస్తుండగా మంచి వైరల్ గా కూడా మారింది.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.